తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్

శుక్రవారం
18 సెప్టెంబర్ 2026

పేజీలు - 20



# లైసెన్సు లేకుండానే లక్షల వ్యాపారం!

- మామూళ్ల మత్తులో పంచాయతీ అధికారులు
- పట్టించుకోని ఉన్నతాధికారులు
- ప్రభుత్వ ఆదాయానికి అధిక మొత్తంలో గండి
- చర్యలు చేపట్టాలని పలువురి డిమాండ్

*వెంకటాపూర్ (రామప్ప), సెప్టెంబర్ 17(జనం సాక్షి) : గ్రామ పంచాయతీలకు ఆదాయం తేవాల్సిన ట్రేడ్ లైసెన్సుల వ్యవహారాన్ని వెంకటాపూర్ మండలంలో పూర్తిగా గాలికి వదిలేశారు. మండలంలోని 23 గ్రామ పంచాయతీల పరిధిలో సుమారు 300కి పైగా కిరాణ షాపులు,ఎరువులు దుకాణాలు,మెడికల్ షాప్ లు,హోటల్స్, బిల్డింగ్ మెటీరియల్ దుకాణాలు,రైస్ మిల్లుల వ్యాపారాలు కొనసాగుతున్నాయి. కానీ అందులో 100 దుకాణాలకు కూడా ట్రేడ్ లైసెన్సు లు లేవు. ఎలాంటి లైసెన్సు లు లేకుండానే గ్రామాల్లో వ్యాపారులు లక్షల్లో వ్యాపారం చేసుకుంటూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు.*




### నిబంధనలకు తిలోదకాలు

పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ప్రతి వ్యాపార సంస్థ ఏటా ఏప్రిల్ 1 లోగా ట్రేడ్ లైసెన్సు తీసుకోవాలి. అదేవిధంగా పాతవి రెన్యూవల్ చేసుకోవాలి. కానీ వెంకటాపూర్ మండలంలోని ఏ ఒక్క మేజర్ గ్రామ పంచాయతీల్లో కూడా 80% దుకాణాలు లైసెన్సు లేకుండానే నడుస్తున్నాయి.అయినప్పటికీ గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఎలాంటి నోటీసులు ఇవ్వడం లేదు. దీంతో ఆయా షాపుల యాజమానులు లైసెన్స్ ల కోసం ఎలాంటి దరఖాస్తు చేయడం లేదు.

### మామూళ్ల మత్తులో పంచాయతీ అధికారులు

క్షేత్రస్థాయిలో ఆరా తీస్తే అసలు విషయం బయటపడింది. దుకాణం పెట్టేటప్పుడు కార్యదర్శికి రూ.2 వేల నుంచి రూ.5 వేలు ఇస్తే చాలు.ఏడాదంతా లైసెన్సు లేకుండానే వ్యాపారం చేసుకోవచ్చనే పరిస్థితి ప్రస్తుతం గ్రామాల్లో నెలకొంది . దీంతో పంచాయతీకి హరిత నిధి, లైసెన్సు రుసుం రూపంలో రావాల్సిన లక్షల ఆదాయం రాకుండా పోతోంది. నిధుల్లేక గ్రామాల్లో డ్రైనేజీ, వీధి దీపాలు, మంచినీటి సమస్యలు అలాగే ఉంటున్నాయి. అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వర్తిస్తే ప్రభుత్వదాయానికి గండిపడకుండా ఉండడంతోపాటు గ్రామాల అభివృద్ధికి సరిపడా ఆదాయం సమకూర్చే అవకాశం ఉంటుంది.

### సులభతర విధానం ఉన్నప్పటికి నిర్లక్ష్యమే

ప్రభుత్వం ట్రేడ్ లైసెన్సును పూర్తిగా ఆన్ లైన్ చేసింది. పంచాయతీ పోర్టల్ లో ఆధార్, షాపు అగ్రిమెంట్ పత్రాలు పెట్టి, ఆన్ లైన్ లో ఫీజు కడితే 7 రోజుల్లో లైసెన్సు ఇంటికే వస్తుంది. ఇంత సులభతర విధానం ఉన్నా కార్యదర్శులు అవగాహన కల్పించకపోవడంతో వ్యాపారులు నిర్లక్ష్య వైఖరి తో దరఖాస్తులు చేసుకునేందుకు ముందుకు రావడం లేదు.ఏదేమైనా వెంకటాపూర్ మండలంలోని ప్రతి దుకాణానికి ట్రేడ్ లైసెన్సును తప్పనిసరి చేసి, ప్రభుత్వ ఆదాయాన్ని పెంచటంతోపాటు అధికారుల మామూళ్ల వ్యవహారానికి చెక్ పెట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## విలువలతో కూడిన విద్యను అందించాలి

- జిల్లా కలెక్టర్ కె.హరిత

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17(జనంసాక్షి ):** విద్యార్థులకు కేవలం విద్యాబోధన మాత్రమే కాకుండా విలువలతో కూడిన విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎస్.ఎం. గార్డెన్‌లో తెలంగాణ గుర్తింపు పొందిన పాఠ శాలల యాజమాన్య సంఘం (ట్రస్మా) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సచ్చిదానంద చారి, ట్రస్మా రాష్ట్ర ప్రతినిధి శివరాత్రి యాదగిరి లతో కలిసి హాజరై జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలలో ఉత్తమ విద్యా సేవలు అందించిన ఉపాధ్యాయులకు బెస్ట్ టీచర్ అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యను కేవలం వ్యాపారంగా కాకుండా సేవా దృక్పథంతో నిర్వహించాలని తెలిపారు. విద్యార్థులలో క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యత వంటి మంచి లక్షణాలను పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు బోధన కొనసాగించాలని తెలిపారు. దేశ భవిష్యత్తు తరగతి గదులలోనే ఆవిష్కృతమవుతుందని, ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, ప్రతి ఉపాధ్యాయుడు అంకితభావంతో విధులు నిర్వహించాలని తెలిపారు. విద్యార్థులలో ప్రతిభను వెలికితీస్తూ, వారిని సమాజానికి ఉపయోగపడే బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దేందుకు పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా ప్రతినిధులు యాదగిరి శేఖర్ రావు, కిషన్ రావు, భూషణం, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## సమాజ నిర్మాణంలో విశ్వకర్మల పాత్ర ఎంతో విశిష్టమైనది

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 17 (జనంసాక్షి) :** సమాజ నిర్మాణంలో విశ్వకర్మల పాత్ర ఎంతో విశిష్టమైనదని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్లు పి. చంద్రయ్య, వి. రాములు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి లతో కలిసి హాజరై విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతీయ పురాణాలు, ఇతిహాసాలు, సంప్రదాయాలలో విశ్వకర్మను దైవ శిల్పిగా, నిర్మాణకర్తగా గౌరవిస్తారని తెలిపారు. అనేక దివ్య నిర్మాణాలు, ఆయుధాలు, నగరాలు, శిల్పాలను రూపొందించినవారిగా పురాణాలలో విశ్వకర్మ ప్రస్తావన ఉందని, భారతీయ శిల్పకళ, వాస్తుకళ, నిర్మాణ నైపుణ్యాల సంప్రదాయానికి ప్రతీకగా భావిస్తారని తెలిపారు. విశ్వకర్మ సమాజానికి చెందిన వృత్తిదారులు వడ్రంగి, కమ్మరి, స్వర్ణకారులు, కంచరి, శిల్పకళ తదితర సంప్రదాయ వృత్తులను కొనసాగిస్తూ సమాజానికి అవసరమైన వస్తువులు, పనిముట్లు, నిర్మాణాలు, కళాఖండాలను రూపొందిస్తూ సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. నిర్మాణ రంగంతో పాటు వివిధ వృత్తులు, కళలు కాలానుగుణంగా ఎంతో అభివృద్ధి చెందాయని, నేటి తరం మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా కొత్త నైపుణ్యాలను నేర్చుకోవాలని తెలిపారు. సంప్రదాయ కళలు, వృత్తులను పరిరక్షించడంతో పాటు కొత్త కళలు, నైపుణ్యాలను నేర్చుకోవడం ద్వారా యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు, పారిశ్రామిక శిక్షణ సంస్థలు వంటి సాంకేతిక, వృత్తి విద్యా సంస్థల ద్వారా అందిస్తున్న శిక్షణా అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. డి.సి.పి. మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో వివిధ వృత్తుల వారి సేవలు ఎంతో విలువైనవని తెలిపారు. సంప్రదాయ వృత్తులను కొనసాగిస్తూ సమాజానికి సేవలందిస్తున్న విశ్వకర్మ వృత్తిదారుల పాత్ర అభినందనీయమని తెలిపారు.



# ఘనంగా విమోచన దినోత్సవం వేడుకలు

## జాతీయ జెండా ఆవిష్కరించిన బీజేపీ మండల అధ్యక్షులు గుర్రపు నాగరాజు గౌడ్



**టేకుమట్ల సెప్టెంబర్ 17 జనంసాక్షి** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని టేకుమట్ల మండల కేంద్రంలో ఈరోజు విమోచన దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు గుర్రపు నాగరాజు గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ విమోచన పోరాటంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దేశ సమగ్రత, జాతీయ ఐక్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా నాగరాజు గౌడ్ మాట్లాడుతూ.. సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో అత్యంత కీలకమైన రోజు అన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు సాగించిన పోరాటం చారిత్రాత్మకమైనదని తెలిపారు. ఎందరో ఉద్యమకారులు, ప్రజలు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడారని, వారి త్యాగాల ఫలితంగానే హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైందని పేర్కొన్నారు. విమోచన పోరాటంలో పాల్గొన్న అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని నాగరాజు గౌడ్ అన్నారు. తెలంగాణ విమోచన పోరాట చరిత్రను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. చరిత్రను వక్రీకరించకుండా వాస్తవాలను ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో దేశ సమగ్రత, జాతీయ ఐక్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడంతో పాటు, విమోచన పోరాట చరిత్రను పాఠ్యాంశాల్లోనూ, ప్రజల్లోనూ విస్తృతంగా తెలియజేసేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది అని ఆయన తెలియజేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు కుర సురేందర్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి బండారి సమ్మయ్య సుబ్బక్కపల్లి సర్పంచ్ బొడ్డు రాజేందర్ బీజేవైఎం జిల్లా నాయకులు పంజాల కుమార్ గౌడ్ చిట్యాల విజయకుమార్ రాకేష్ నూనె టి అరుణ్ కుమార్ మండల నాయకులు చాట కోళ్ల తిరుపతి బట్టల రాజు దానవేని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**తాండూర్, సెప్టెంబర్ 17(జనం సాక్షి)** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తాండూరు మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కూరగాయల మార్కెట్ వద్ద వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు చిలువేరు శేషగిరి ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల అరాచకాల నుండి హైదరాబాద్ సంస్థానానికి విముక్తి కల్పించడంలో అప్పటి కేంద్ర హోం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారని కొనియాడారు. పటేల్ సాహసోపేత నిర్ణయం వల్లే తెలంగాణకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం లభించాయని ఆయన గుర్తుచేశారు. చారిత్రక సత్యాన్ని మరుగున పరుస్తూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నాయని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి రామగౌని మహిధర్ గౌడ్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు చిలుముల శ్రీకృష్ణదేవరాయలు, సీనియర్ నాయకులు పులగం తిరుపతి, జిల్లా కార్యవర్గ సభ్యులు సిద్ధం మల్లేష్, మండల ప్రధాన కార్యదర్శి పుట్ట కుమార్, మండల నాయకులు ఆవుల చందు, కామెర మహేష్ తదితరులు పాల్గొన్నారు.



### విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

#### బిజెపి నాయకులు ఆరుముళ్ల పోషం

**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 17(జనంసాక్షి):** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వ కార్యాలయాలకు పరిమితం కాకుండా రాష్ట్రమంతట ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బిజెపి రాష్ట్ర నాయకులు ఆరుముళ్ల పోశం డిమాండ్ చేశారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో గురువారం విమోచన దినోత్సవ వేడుకల్లో భాగంగా పార్టీ పట్టణ అధ్యక్షుడు ధన్ సింగ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆరుముళ్ల పోషం మాట్లాడుతూ దేశానికి 1947 సంవత్సరంలో స్వాతంత్రం వచ్చినప్పటికీ హైదరాబాద్ సంస్థానానికి 1947 సెప్టెంబర్ 17న స్వాతంత్రం సిద్ధించిందని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ భారతదేశంలో అంతర్భాగమైనప్పటికీ హైదరాబాద్ సంస్థానంలో ఉన్నటువంటి మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలలోని ఉన్న జిల్లాలలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు సెప్టెంబర్ 17న విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నారన్నారు. తెలంగాణ ప్రజల అస్తిత్వాన్ని కాపాడుతూ సెప్టెంబర్ 17న విమోచన దినోత్సవంగా ప్రకటిస్తూ ప్రతి సంవత్సరం అధికారికంగా వేడుకలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ వేడుకల్లో వైద్య శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ గద్దం సంపత్, ముద్దసాని శ్రీనివాస్, పద్మ, శ్రీలత పాల్గొన్నారు.



**గోవిందరావుపేట సెప్టెంబర్17:( జనం సాక్షి)-** మండల వ్యాప్తంగా ప్రజా పాలన దినోత్సవం కార్యక్రమాన్ని గురువారం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణ చేసి ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో చిలువేరు వరుణ్ కుమార్, తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సృజన్ కుమార్, అన్ని పంచాయతీ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు సర్పంచ్ లు ఆఫీసు సిబ్బంది జెండా ఆవిష్కరణలో పాల్గొని ప్రజాపాలన దినోత్సవాన్ని విజయవంతం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా పాలన దినోత్సవం లో పాల్గొని గత మూడున్నర సంవత్సరాలలో ప్రభుత్వ అభివృద్ధిని దశలవారీగా వివరించి ముందు ముందు మరిన్ని ప్రజా ఆమోదయోగ్యమైన సంక్షేమ పథకాలను అందించనున్నట్లు పేర్కొన్నారు.




## నెన్నెలలో తెలంగాణ విమోచన దినోత్సవం



**నెన్నెల, సెప్టెంబర్ 17 జనం సాక్షి** నెన్నెల, మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు అంగలి శేఖర్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించలేదని విమర్శించారు. తెలంగాణలో టీఆర్ఎస్ పాలన నయవంచన పాలనగా మారిందని ఆరోపించారు. తెలంగాణ భారతదేశంలో విలీనమైన నాటి నుంచి నేటి వరకు రాష్ట్ర రాజధాని భూముల విషయంలో అక్రమాలు జరుగుతున్నాయని ఆయన విమర్శించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం ధరణి పేరుతో భూముల విషయంలో ప్రజలకు ఇబ్బందులు కలిగించిందని, ప్రస్తుతం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం 'భూభారతి' పేరుతో కొత్త విధానం తీసుకొచ్చి భూములను 22-ఏ జాబితాలో చేర్చి, ఎకరానికి రూ.30 వేల నుంచి రూ.40 వేల వరకు ప్రజలపై భారం మోపుతోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో చిత్తపూర్ ఉపసర్పంచ్ తీగుళ్ల వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు నల్ల రాజేందర్, మాజీ మండల అధ్యక్షుడు శైలేందర్ సింగ్ ఠాకూర్, గుండ్లపల్లి రాజేష్, అత్తరుపల్లి సతీష్, పెరుగు వెంకటేష్, కోనారపు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు



**రామకృష్ణాపూర్, సెప్టెంబర్17(జనంసాక్షి):** క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డా.గొడిసెల సంధ్యారాణి-రాజారమేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ విముక్తి కోసం పోరాడిన అమరులను యావత్ తెలంగాణ ప్రజలు స్మరించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో వీధి దీపాలు, డ్రైనేజీలు, రోడ్లు ఇతర సమస్యలను పరిష్కరించడానికి పాలకవర్గం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు నేరుగా మున్సిపాలిటీ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, కౌన్సిలర్లు పల్లె శ్రీదేవి-రాజు, పుల్లూరి తిరుమల-కళ్యాణ్, రాజశేఖర్, మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ పుట్టినరోజు వేడుకలు



**గోవిందరావుపేట సెప్టెంబర్17 (జనం సాక్షి)-** భారత ప్రధాని నరేంద్ర మోదీ 76వ పుట్టినరోజు వేడుకలను బిజెపి ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు..ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు మార్క సతీష్ అధ్యక్షతన తెలంగాణ విమోచన దినం పురస్కరించుకుని జాతీయ జెండా ఆవిష్కరించారు. అలాగే మోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి, గవర్నమెంట్ హాస్పటల్లో ఉన్న రోగులను పరామర్శించి వాళ్ళకి నరేంద్ర మోదీ పుట్టినరోజు సందర్భంగా పండ్లు పంచటం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి, కొత్త సుధాకర్ రెడ్డి, తక్కళ్ళపల్లి దేవేందర్ రావు, జిల్లా కార్యదర్శి చందా జ్యోతి, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు దావుల స్వప్న, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు మెరుగు సత్యనారాయణ,సీనియర్ నాయకులు ధర్మారావు, కర్ర సాంబశివ రెడ్డి పాండు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ఉద్యమించండి

### సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బొల్లం అశోక్, ఎండి యాకూబ్



**తొర్రూరు, సెప్టెంబర్ 17( జనం సాక్షి):**తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటా చరిత్రను వక్రీకరిస్తున్న మతోన్మాద శక్తుల వ్యతిరేకంగా పోరాడాలి అని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బొల్లం అశోక్, ఎండి యాకూబ్ లు అన్నారు. సెప్టెంబర్ 17 తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు ముగింపు సందర్భంగా తొర్రూరు మండలంలో మండల కమిటీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండలంలో అన్ని గ్రామాల్లో అమరవీరుల స్థూపాల దగ్గర పూలమాలలు వేసి నివాళు లర్పించడం జరిగింది. అనంతరం సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, మండల కార్యదర్శి ఎండి యాకూబ్ లు మాట్లాడుతూ, తెలంగాణ ప్రాంతంలో నాడుభూమి కోసం, భుక్తి కోసం, వేట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన మహత్తర పోరాటం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని వారు కొనియాడారు, ఆ పోరాటంలో 4వేల మంది కమ్యూనిస్టులు అమరులయ్యారని 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర ఆ పోరాటానిదని వారు అన్నారు. 4 వేల గ్రామాలలో కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో గ్రామ స్వరాజ్యాలు ఏర్పడ్డాయని ప్రజలు అన్ని హక్కులతో స్వేచ్ఛగా జీవించారని వారు గుర్తు చేశారు. ఇంతటి మహత్తర పోరాటం ప్రపంచ చరిత్రలో పూటల్లో లికించబడిందని, ఇలాంటి పోరాటాన్ని ఇప్పుడున్న పాలకులు కుల మతాల మధ్య జరిగిన పోరాటంగా వక్రీకరిస్తున్నారు. కుల మతాల మధ్య జరిగిన పోరాటం కాదని విముక్తి పోరాటమని వారు అన్నారు. ఆ పోరాటాన్ని ఇప్పుడున్న పాలకులు మతోన్మాద శక్తులు చరిత్రను వక్రీకరిస్తున్నాయని, చరిత్రను వక్రీకరిస్తే చరిత్ర మారదని ప్రజలందరూ నాడు జరిగినటువంటి మహత్తర పోరాటం కమ్యూనిస్టుల త్యాగాల గురించి తెలుసుకోవాలని గ్రామ గ్రామాన సభలు సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తొర్రూర్ లో పూసల వెంకటయ్య స్తూపం దగ్గర పూలమాలవేసి నివాళులర్పించి సభ నిర్వహించడం జరిగింది. హరిపిరాల గ్రామంలో స్వతంత్ర సమరయోధుడు వల్లపు కొమురెల్లి, గోపాలగిరిలో ఉద్యమ నాయకులు యనమాల వెంకటయ్య, కంటాయపాలెం గ్రామంలో బండి స్వామి వేదాచారి, మార్కాపురం నరసయ్య,గుర్తుర్ లో పెరుమాండ్ల జగన్నాథం , అమ్మాపురం గ్రామంలో తమ్మెర వెంకట రామ నరసయ్య, ముద్దం శ్రీనివాస్ రెడ్డి స్తూపాలకు పూలమాలలేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హరిపిరాల మాజీ సర్పంచ్ వల్లపు మల్లయ్య, శ్రీను, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు జన్నపరెడ్డి సోమిరెడ్డి, మార్క సాంబయ్య, జమ్మల శ్రీను, డొనక దర్గయ్య, సాయి మల్లు, కంటాయపాలెం గ్రామ ఉపసర్పంచ్ జితేందర్ రెడ్డి, ధరావత్ యాకన్న, వెంకట్ రెడ్డి ,, మట్టపల్లి కుమార్, తిమ్మిడి రవి,భాష గాని ప్రభాకర్ స్వరూప , కోటగిరి సంతోష్ ,రాము, క్రాంతి కుమార్, అనిల్, శోభన్ , కుమార్, షమీన భాగ్య , శైలజ,మంజుల సౌజన్య రాధా, యాకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

### గ్రామ సర్పంచ్ కొండగొర్ల బాపు

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాడి రాజయ్య



**మహా ముత్తారం సెప్టెంబర్ 17 (జనం సాక్షి)**తెలంగాణ ప్రజాపాలన విలీన దినోత్సవాన్ని పురస్కరించుకుని మహా ముత్తారం గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచుల ఫోరం కాటారం డివిజన్ అధ్యక్షుడు కొండగోర్ల బాపు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన రోజని పేర్కొన్నారు. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం కావడంతో ప్రజాస్వామ్య పాలనకు నాంది పలికిందని, ఆ చారిత్రాత్మక మార్పు వెనుక ఎన్నో త్యాగాలు, పోరాటాలు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ నేల పోరాటాల నేల, త్యాగాల నేల, ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి రాజయ్య మాట్లాడుతూ ప్రజల స్వేచ్ఛ కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన అమరవీరులను ఈ సందర్భంగా స్మరించుకోవాలని, వారి త్యాగాలను ఎప్పటికీ మరవకూడదని జాడి రాజయ్య అన్నారు. అమరవీరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, తెలంగాణ కోసం పోరాడిన వీరులందరికీ ఘన నివాళులు అర్పించారు. అలాగే తెలంగాణ ప్రజలందరికీ తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాడి రాజయ్య, పి ఎ సి ఎస్ మాజీ చైర్మన్,రాజా మల్లు గౌడ్,మహిళా మండల అధ్యక్షురాలు ధరశీసోత్ సుజాత, మాజీ కోఅప్షన్ మెంబెర్, నజీర్ ఖాన్,మహా ముత్తారం ఉపసర్పంచ్ రామ్నేని పూజిత కృష్ణంరాజు, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కొండగోర్ల అశోక్,మహా ముత్తారం టౌన్ యూత్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి సుధాకర్ గౌడ్, గ్రామ యూత్ అధ్యక్షుడు మాడెం ప్రసాద్, యువజన కాంగ్రెస్ నాయకుడు కలవచర్ల రజాకర్,వివిధ గ్రామల గ్రామ శాఖ అధ్యక్షులు, వార్డు మెంబర్ మాంతమ్మ, డివిజన్ యూత్ నాయకులు హట్కర్ రాకేష్,కాంగ్రెస్ నాయకులు, లింగమళ్ళ రాజయ్య,భాస్కర్ నాయక్, తాళ్ల శేఖర్, రాజా గోపాల్, బొచ్చు రాజు, చీడెం రాజేందర్, రంగయ్య, కిషన్, సారయ్య, లింగయ్య, రంగు భారత్,పందుల రాజు, పుట్టపాక వీర స్వామీ,మండల సీనియర్ నాయకులు, తాటి లచ్చయ్య, మార్క బాపు, గడ్డం రాజబాపు, మోత్కూర్ రవి, రామోజీ,గంధం లచ్చయ్య,దాన్సింగ్ నాయక్, ద మరాకుంట తిరుపతి, మొక్క నరసయ్య, ఎర్నేని నరసయ్య, పంగా బుచ్చయ్య, యత్నరాం గ్రామ యూత్ అధ్యక్షుడు వినోద్, యువజన కాంగ్రెస్ నాయకులు, మారుపాక రాజేంద్రప్రసాద్, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, కారోబార్ పసి,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం

### కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిఆర్ఎస్ నాయకులు



**మంగపేట, సెప్టెంబర్ 17(జనంసాక్షి)**మండలంలోని బుచ్చంపేట గ్రామంలో తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం వేడుకను బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులుచిట్టిమల్ల సమ్మయ్య నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఎస్టీ కాలనీలో ఆ పార్టీ నాయకులు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి అభిమానాన్ని చాటుకున్నారు. కేసీఆర్ నాయకత్వాన్ని, తెలంగాణ రాష్ట్రానికి ఆయన అందించిన సేవలను ఈ సందర్భంగా నాయకులు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చంపేట గ్రామ పార్టీ మాజీ అధ్యక్షుడు బూర్గుల వెంకటమల్లు, మండల బీసీ సెల్ మాజీ అధ్యక్షుడు నక్క యాకయ్య గౌడ్, నాయకులు చీమల పుష్ప, ఎట్టి సులోచన, నాలి కౌసల్య, సోయం నాగమణి, సోయం రాజేష్, నాగుల సతీష్, ఎలీషాలా చిట్టీ, జాజుల నర్సయ్య, జాజుల వీరమళ్ళు, కాటూరి విజయ్, పగిడిపెల్లి సూరిబాబు, పాగా సర్వేషం తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు ఉద్యోగార్థులకు స్క్రీనింగ్ టెస్ట్



**నల్లబెల్లి, సెప్టెంబర్ 17 (జనం సాక్షి):**పోలీసు శాఖలో ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఉచిత కోచింగ్ అందించేందుకు స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించనున్నట్లు ఎస్సై సాయి ప్రసన్నకుమార్ గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాలకు చెందిన అభ్యర్థుల కోసం ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ల సహకారంతో ఈ పరీక్షను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 20న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు స్క్రీనింగ్ టెస్ట్ జరుగుతుందన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ముందుగా గూగుల్ ఫామ్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవాలి సూచించారు. స్క్రీనింగ్ టెస్ట్ పరీక్ష కేంద్రాలు వరంగల్ దేశాయిపేట లోని సికేఎం కళాశాల, ఎస్ ఎస్ కళాశాల రామారం హన్మకొండ, సీజేఐటి ఇంజనీరింగ్ కళాశాల యశ్వంతపూర్ క్రాస్ రోడ్ జనగామ, ప్రభుత్వ జూనియర్ కళాశాల పరకాల, బిట్స్ కళాశాల నర్సంపేట లో నిర్వహించనున్నట్లు తెలిపారు.

## విద్యార్థులకు యూనిఫాం, షూస్ అందజేత



**నల్లబెల్లి, సెప్టెంబర్ 17 (జనంసాక్షి):**మండలంలోని నాగరాజుపల్లె గ్రామపంచాయతీ పరిధిలోని పంతులుపల్లె ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం పంపిణీ చేసిన యూనిఫాం, టై, బెల్ట్, షూస్‌ను గ్రామ సర్పంచ్ ఎరుకల లలిత రఘు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మామిండ్ల వీరయ్యపల్లె సర్పంచ్ సరోజన సంపత్‌రెడ్డి, ఉప సర్పంచులు శోభన అశోక్, నాగరాజు, పంచాయతీ కార్యదర్శి విష్ణు, ప్రధానోపాధ్యాయుడు రామ్మూర్తి, ఉపాధ్యాయుడు రాజన్‌బాబు, ఏఏపీసీ చైర్మన్ కదురు లావణ్య, మాజీ చైర్మన్ వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత



**నల్లబెల్లి, సెప్టెంబర్ 17 (జనంసాక్షి):**ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని సర్పంచ్ ఓరుగంటి మాధురి రాజు అన్నారు. మండలంలోని రంగాపురం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన యూనిఫామ్, టై, బెల్ట్, షూస్‌ను గురువారం సర్పంచ్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అల్పాహారం, మధ్యాహ్న భోజనం, యూనిఫామ్, షూస్ వంటి సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల అవసరాల మేరకు గ్రామపంచాయతీ తరఫున సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు పోలీస్ స్టేషన్ లో జాతీయ జెండా ఎగరవేసిన సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబూలాల్



**ఆత్మకూరు, సెప్టెంబర్ 17 (జనం సాక్షి):** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌లో ఆత్మకూరు ఇన్‌స్పెక్టర్ బాబులాల్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు తిరుపతి, లక్ష్మీనారాయణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాపాలన దినోత్సవం కాదు
# తెలంగాణ విమోచన దినోత్సవంగానే నిర్వహించాలి

### బీజేపీ ఆత్మకూర్ మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి



ఆత్మకూరు, సెప్టెంబర్ 17 (జనం సాక్షి): తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రజాపాలన దినోత్సవంగా కాకుండా అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవంగానే నిర్వహించాలని బీజేపీ ఆత్మకూర్ మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 17 సందర్భంగా ఆత్మకూర్ మండల కేంద్రంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేసి, అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ హైదరాబాద్ సంస్థానం నిజాం, రజాకార్ల పాలనలో కొనసాగిందన్నారు. రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు చేసిన పోరాటంలో ఎందరో అమరులయ్యారని తెలిపారు. అప్పటి ఉప ప్రధాని, కేంద్ర హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో 1948 సెప్టెంబర్ 17న ఆపరేషన్ పోలో ద్వారా హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైందన్నారు. తెలంగాణ చరిత్ర, రజాకార్ల అరాచకాలు, విమోచన పోరాటంలో అమరులైన వారి త్యాగాలను పాఠ్యపుస్తకాల్లో పొందుపరచాలని, యువతకు తెలంగాణ విమోచన చరిత్రపై అవగాహన కల్పించే కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని కోరారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని బీజేపీ ఎన్నో సంవత్సరాలుగా పోరాటం చేసిందని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహించడం సరైన విధానం కాదని, గతంలో తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వం కూడా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని విస్మరించిందని శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు గట్టు వేణు, ఇర్సడ్ల సదానందం,ఎడులాపురం శ్రావణ్ కుమార్, సర్పంచ్ మోరే రాజేశ్వరరావు,ప్రధాన కార్యదర్శి పైడి, పోరెడ్డి ప్రదీప్ రెడ్డి,వేములపల్లి శ్రీలత,మామునూరు శ్రీనివాస్, ముద్దేర గోపాల్, రాచర్ల నరేష్,వంగాల బుచ్చిరెడ్డి, జక్కుల మహేందర్,పీసాల సాంబయ్య భయ్యా మార్గం, మాచర్ల స్వామి, బలభద్ర దినేష్, పెండ్యాల సునీల్ రెడ్డి, బత్తిని వీరస్వామి, యాద కుమార్, పోగుల యాదగిరి, రత్నాకర్, కందికొండ ప్రవీణ్, చిరంజీవి, ఆవుల సాంబయ్య, సాయిరాం, దిలీప్, శ్రీనివాస్ రెడ్డి కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మాదారం త్రీ అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహారంపై అవగాహన సదస్సు



తాండూర్, సెప్టెంబర్ 17(జనం సాక్షి ) పోషణ మాసోత్సవంలో భాగంగా మాదారం త్రీ ఇంక్లైన్ గ్రామపంచాయతీ పరిధిలోని మాదారం త్రీ నంబర్-1 అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం పోషకాహారంపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వార్డు సభ్యుడు వాసాల సాయికుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ తిరుమలేశ్వరి చిన్నారులు, గర్భిణీలు, మరియు పాలిచ్చే తల్లులు తీసుకోవాల్సిన సమతుల్య ఆహారం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. దైనందిన జీవితంలో సరైన పోషకాలు ఉన్న ఆహారాన్ని భాగం చేసుకోవడం ద్వారా చిన్నారులలో ఆరోగ్యకరమైన ఎదుగుదల సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అలాగే, గర్భిణీలు పోషకాహారం తీసుకోవడం వల్ల తల్లీ, బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉంటారని, తల్లుల ఆరోగ్యం మెరుగుపడుతుందని సూచించారు. స్థానిక వార్డు సభ్యుడు వాసాల సాయికుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార పథకాలను గర్భిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామంలోని ప్రతి ఒక్కరికీ ఆరోగ్యంపై అవగాహన ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ ఆయా, స్థానిక గర్భిణీలు, తల్లులు, చిన్నారులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పారదర్శకంగా చేయూత పెన్షన్ దరఖాస్తుల పరిశీలన

### దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి అర్హతలను పరిశీలించిన ఎంపీడీవో క్రిష్ణవేణి



జైనూర్, సెప్టెంబర్ 17(జనంసాక్షి) సామాజిక భద్రత పెన్షన్ పథకం కింద కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారి అర్హతలను జైనూర్ ఎంపీడీవో క్రిష్ణవేణి క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించారు. దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు గురువారం మండలంలోని పవర్‌గూడ గ్రామపంచాయతీ పరిధిలో దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి వివరాలను స్వయంగా పరిశీలించారు. స్థానిక సర్పంచ్ తొడసం రాజేందర్‌తో కలిసి దరఖాస్తుదారుల కుటుంబ పరిస్థితులు, అర్హత ప్రమాణాలు, సమర్పించిన వివరాలు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నమోదు చేసుకున్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం పెన్షన్ ప్రయోజనం అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీడీవో తెలిపారు. దరఖాస్తుల పరిశీలనలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా వాస్తవ పరిస్థితులను నిర్ధారించేందుకే ఇంటింటి పరిశీలన చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అనంతరం మరో గ్రామపంచాయతీ పరిధిలోని చేయూత పెన్షన్ దరఖాస్తుల పరిశీలనకు ఎంపీడీవో క్రిష్ణవేణి వెళ్లారు.

# బొజ్జ గణపయ్యకు ప్రత్యేక పూజలు



ఖానాపూర్ సెప్టెంబర్ 17 (జనం సాక్షి) పట్టణంలోని గణేష్ మండపాలలో ప్రతిష్టించిన బొజ్జ గణపయ్య విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. గురువారం గణపతి ఉత్సవాలను పురస్కరించుకొని పట్టణంలో రాయల్ యూత్ గణేష్ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బొజ్జ గణపయ్యకు మహిళా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గణపతి బొప్పా మోరియా అంటూ నినాదాలు చేస్తూ సంబరంగా గడిపారు. విభిన్న రకాల వంటకాలతో ప్రసాదాల వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు పాల్గొన్నారు.

### అన్ని రకాల భూ రీ సర్వే చేస్తాం
# గ్రామ ప్రజలు సహకరించాలి

### మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ శ్రీనివాస్



మహా ముత్తారం సెప్టెంబర్ 17 (జనం సాక్షి) గ్రామాలలో అన్ని రకాల భూరి సర్వే చేయడం జరుగుతుందని గ్రామ ప్రజలకు గ్రామ సభల ద్వారా మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ శ్రీనివాస్ తెలిపారు. గురువారం మండలంలోని మాదారం, వజినేపల్లి, స్తంభం పెల్లి(పిపి) గ్రామాలలో తాసిల్దారు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ మీ గ్రామాలలో శివారు భూములన్నీ రీ సర్వే చేయడం జరుగుతుందని గ్రామ ప్రజలకు తెలిపారు. సర్వేకు వచ్చిన అధికారులకు గ్రామ ప్రజలు సహకరించాలని వారు తెలిపారు. ఇట్టి గ్రామసభలో సర్పంచులు గ్రామ ప్రజలు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## టేకుమట్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



టేకుమట్ల సెప్టెంబర్ 17 జనంసాక్షి టేకుమట్ల మండల కేంద్రంలో ఘనంగా 'తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి కృష్ణా రెడ్డి అధ్యక్షతన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. నిజాం నిరంకుశ పాలన నుంచి తెలంగాణ ప్రాంతం విముక్తి పొంది, భారత యూనియన్‌లో విలీనమైన చారిత్రక ఘట్టాన్ని గుర్తుచేసుకుంటూ సమరయోధులకు, అమరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ---తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సెప్టెంబర్ 17ను అధికారికంగా 'ప్రజా పాలన దినోత్సవం'గా నిర్వహించుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారంటీ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఒక్కరికీ చేరేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఐక్యత, సేవా దృక్పథం: ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, మండలంలోని ప్రజల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నిరంతరం ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, సర్పంచులు వివిధ అనుబంధ సంఘాలు నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తికి త్యాగాలకు ప్రతీకగా నిలిచిన చారిత్రాత్మక రోజు

### కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దుదిపాల బుచ్చిరెడ్డి



**శాయంపేట, సెప్టెంబర్ 17 (జనం సాక్షి)**నాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తి తోనే నేడు ప్రజాపాలన సాధించుకున్నామని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. గురువారం ప్రజాపాలన దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుచ్చిరెడ్డి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ ఉద్యమాల చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఘనత తెలంగాణ సాయుధ పోరాటానిదని అభిప్రాయపడ్డారు. తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తికి త్యాగాలకు ప్రతీకగా సాధించుకున్న విజయం ఈరోజు మనం అనుభవిస్తున్న ప్రజాస్వామ్యం అని తెలిపారు. తెలంగాణలో ప్రజా పాలనను బలోపేతం చేస్తూ అభివృద్ధి సంక్షేమ కోసం ఐక్యంగా ముందుకు సాగుదాం అని అన్నారు. మండల ప్రజలకు ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిందం రవి, కుసుమ శరత్, బాసని ప్రకాష్, హైదర్ ,చింతల రవి పాల్, లడే రాజ్ కుమార్ , మామిడిపల్లి సాంబయ్య ,శంకరాచారి, బూర రమేష్ ,రాజేందర్, వరదరాజు, కట్టయ్య, , రఫీ, సుదర్శన్ ,అనిల్, మార్కండేయ, పత్తి శీను, దిలీప్ బిక్షపతి పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### ఇందిరమ్మ ఇండ్ల విషయంలో అవకతవకలకు తావు లేదు

### మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు



**మంగపేట, సెప్టెంబర్ 17 (జనంసాక్షి)**ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా, పూర్తి పారదర్శకతతో అర్హులైన పేదలకు మాత్రమే ఇండ్లు మంజూరు చేయాలని ప్రజా ప్రభుత్వం గట్టి పట్టుదలతో ఉందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెట్టిపల్లి వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వం, సొంత ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇల్లు కల్పించాలనే దృఢ సంకల్పంతో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం పూర్తి పారదర్శకతతో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపడుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎవరైనా జోక్యం చేసుకోవడం, అక్రమాలకు పాల్పడడం లేదా లబ్ధిదారులను ప్రలోభాలకు గురిచేయడం వంటి చర్యలకు పాల్పడితే పార్టీ పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అధికారులు పూర్తి స్థాయిలో క్షేత్రస్థాయి విచారణ చేపట్టి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హతలను పరిశీలించిన అనంతరం మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తారని ఆయన తెలిపారు. కాబట్టి ప్రజలు ఎలాంటి అపోహలకు గురికావద్దని, ఎవరైనా డబ్బులు డిమాండ్ చేసినా లేదా ఇల్లు ఇప్పిస్తామని నమ్మబలికినా మోసపోవద్దని సూచించారు. నిజమైన అర్హత కలిగిన ప్రతి నిరుపేద కుటుంబానికి న్యాయం జరిగేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని చెట్టుపల్లి వెంకటేశ్వర్లు తెలిపారు.

## బ్యాంకు ఉద్యోగుల పైఎస్‌సిఎస్‌టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

### జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడిని కలిసి వినతి పత్రం అందించిన ప్రజాసంఘాల నాయకులు



**మహా ముత్తారం సెప్టెంబర్ 17 (జనం సాక్షి)**తెలంగాణ గ్రామీణ బ్యాంకులో గత సంవత్సరం మేనేజర్ క్రాప్ లోను విషయంలో తనను మోసం చేశాడని అతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని మహాముత్తారం మండలంకు చెందిన కొప్పుల చంద్రక్క మరియు ప్రజా సంఘాల నాయకులు రామగుండంలో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ కు ఫిర్యాదు చేశారు. తాను ఒక మారుమూల ప్రాంతానికి చెందిన ఆదివాసి నిరక్షరాశులని గత రెండు సంవత్సరాల క్రితం తెలంగాణ గ్రామీణ బ్యాంకులో తాను వ్యవసాయ రుణం కొరకు దరఖాస్తు చేసుకోగా నాకు తెలియకుండా 30/12/2025 నా రుణం మంజూరు చేసి బ్యాంకు మేనేజర్ సంతోష్ అతని అనుచరుడు ముక్కర కేశవులు మోసం చేశారని నా ఖాతా నుండి అదే రోజు ముక్కెరా కేశవులు ఖాతాకు బ్యాంకు మేనేజర్ జమ చేసి పంచుకున్నారని , నా డబ్బులు నాకు ఇవ్వాలని బ్యాంకు చుట్టూ 3 నెలలు తిరిగిన ఫలితం లేదని కమిషనన్ వద్ద ఆవేదన వ్యక్తం చేసింది. తన కు మద్దతుగా ప్రజా సంఘాలు ,నాయకులు శాంతియుతంగా ధర్నా చేస్తే వారిపై కేసు పెట్టించాడని ఆమె తెలిపింది. అదేవిధంగా మహాముత్తారం దళిత విలేకరి గంధం రాజేష్ జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యునికి తన ఆవేదనను వ్యక్తం చేశాడు. గిరిజన మహిళకు న్యాయం జరగాలని వార్త సేకరణ కోసం వెళితే తనపై అక్రమంగా, అన్యాయంగా ఎస్సై మహేందర్ మరియు బ్యాంకు మేనేజర్ సంతోష్ కేసు నమోదు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం నుండి ఇప్పటివరకు ఎస్సై కి, డీఎస్పీకి, ఎస్పీకి పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని బాధను వ్యక్తం చేశారు. తమరు సమగ్ర విచారణ జరిపించి తక్షణమే బ్యాంకు మేనేజర్ సంతోష్, ముక్కెర కేశవులు, ఎస్సై మహేందర్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వేడుకొన్నారు. అందుకు జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ స్పందిస్తూ ఎస్సీ ఎస్టీ బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. వెంటనే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘ నాయకులు లంబాడి హక్కుల పోరాటం సమితి రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా పూల్ సింగ్ నాయక్, జేఏసీ జిల్లా చైర్మన్ పీక కిరణ్, మాజీ జెడ్పిటిసి సభ్యులు రాజిరెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ వెల్మరెడ్డి అనిల్ రెడ్డి, దళిత విలేకరి గంధం రాజు పాల్గొన్నారు.

# నెన్నెలలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం



**నెన్నెల, సెప్టెంబర్ 17 (జనం సాక్షి)** నెన్నెల: ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని నెన్నెల మండల తహసీల్దార్ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను ఎగురవేసి, జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ చేయాలనే సంకల్పంతో ప్రజాపాలన కార్యక్రమాల ప్రాధాన్యతను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

## చిట్యాలలో ఘనంగా ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు



**చిట్యాల, సెప్టెంబర్ 17(జనం సాక్షి ):** భారత దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ 76వ జన్మదినాన్ని పురస్కరించుకొని చిట్యాల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మైదం శ్రీకాంత్ ఆధ్వర్యంలో చిట్యాల చౌరస్తాలో కేక్ కట్ చేసి ప్రధాని నరేంద్ర మోదీ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని రోగులకు అరటి పండ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం చేస్తున్న సేవలను కొనియాడారు నరేంద్ర మోడీ లక్ష్యం భారతదేశాన్ని ప్రపంచ దేశంలోనే 2047 కల్లా నెంబర్ వన్ స్థానంలో ఉంచాలని ఆయన ఆకాక్షతో ఆయనకు ఆ భగవంతుడి దీవెనలు ఎల్లవేళలా అందించాలని ఆయురారోగ్యాలు, సుదీర్ఘమైన ప్రజాసేవా జీవితం కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సుధాగాని శ్రీనివాస్ గారు, సీనియర్ జిల్లా నాయకులు తీగల జగ్గయ్య గారు, గుండా సురేష్ గారు, మండల ఉపాధ్యక్షులు నల్ల శ్రీనివాస్ రెడ్డి, చిన్నమనేని సంపత్,మండల సీనియర్ నాయకులు గజనల రవీందర్, అశోక్ చారి, రాయిని శ్రీనివాస్ ,కదం రాజు, ఉమ్మవేని రాజేష్ ,సీనియర్ నాయకులు రాంరెడ్డి, వల్లాల ప్రవీణ్ , కల్వచర్ల కిషోర్ , చింతల రాజేందర్, కింసారపు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ

### బోత్తలపర్రే గ్రామంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



**జనంసాక్షి తరిగొప్పుల న్యూస్ 17:**:తరిగొప్పుల మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వగలబోయిన యాదగిరి ఆదేశాల మేరకు బోత్తలపర్రే గ్రామంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మూడవత్ రాజ్ కుమార్ జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎస్టీ సెల్ కార్యదర్శి భుక్య గోవిందు మాజీ గ్రామ అధ్యక్షులు ముండావర్ దేవేందర్ మాజీ సర్పంచ్ ముడికే సంపత్ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ ఉపాధ్యక్షులు తిరుపతి ,జరుపుల రాజు , అధికార ప్రతినిధి భుక్య దేవ్ సింగ్, ప్రధాన కార్యదర్శి ముండావర్ కుమార్ స్వామి కార్యదర్శి భుక్య బిక్కు పార్టీ సలహాదారుడు మాలి రాజు మూడో వార్డు మెంబర్ ముడావత్ అనిత– రాజేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముండావర్ వీరన్న భుక్య రాజు భుక్య సురేష్ ,వెంకన్న ,ఫుల్ సింగ్, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ తీగలకు తగులుతున్న చెట్ల కొమ్మలు తొలగింపు



**నెన్నెల, సెప్టెంబర్ 17 (జనం సాక్షి )**నెన్నెల: గణపతి నవరాత్రుల సందర్భంగా నిర్వహించనున్న గణపతి శోభాయాత్ర నేపథ్యంలో ప్రజల భద్రత దృష్ట్యా విద్యుత్ తీగలకు తగులుతున్న చెట్ల కొమ్మలను గ్రామ సర్పంచ్ ఎండీ ఇబ్రహీం తొలగించారు. నూతన లైబ్రరీ ముందు చెట్ల కొమ్మలు కరెంట్ మెయిన్ లైన్ తీగలకు తగిలి ప్రమాదకరంగా ఉన్నాయని గ్రామ ప్రజలు వాట్సాప్ ద్వారా సమాచారం అందించడంతో వెంటనే స్పందించి కొమ్మలను తొలగించారు. శోభాయాత్ర సమయంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామంలో ఇలాంటి సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సురేష్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ పై వివాదాస్పద పుస్తకాన్ని నిషేధించాలి

## పుల్ల మల్లయ్య



**చిట్యాల, సెప్టెంబర్ 17( జనం సాక్షి) :**భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ని అవమానిస్తూ పుస్తకం రాసిన హమారా ప్రసాద్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అలాగే అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీలను పదవుల నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం (ఊా) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నినాదాలు చేశారు. ఈ నిరసనను ఉద్దేశించి అంబేద్కర్ ఫెలోషిప్ జాతీయ అవార్డు గ్రహీత, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య మాట్లాడుతూ.. అంబేద్కర్‌ని 'కల్పిత నాయకుడు' అని సంబోధిస్తూ రాజ్యాంగానికి వ్యతిరేకంగా పుస్తకం రాసిన హమారా ప్రసాద్‌పై దేశద్రోహం కేసు నమోదు చేసి, ఆ పుస్తకాన్ని వెంటనే నిషేధించాలి. తెలంగాణ శాసనసభ స్పీకర్, దళిత నాయకుడు గడ్డం ప్రసాద్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్ రెడ్డిలపై చట్టపరమైన చర్యలు తీసుకుని వారిని ఎమ్మెల్సీ పదవుల నుండి తొలగించాలి.బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అని, ఆయన రాసిన రాజ్యాంగం వల్లే నేడు దేశంలోని కోట్లాది మంది స్వేచ్ఛగా, హక్కులతో జీవిస్తున్నారని స్పష్టం చేశారు. మనువాద శక్తులు దళిత సామాజిక వర్గాలను లేదా అంబేద్కర్ ని అవమానిస్తే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి రాజేందర్, మండల నాయకులు గడ్డం సదానందం, చిలుముల చేరాలు, గోల్కొండ సతీష్, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యవసాయ అధికారికి ఉత్తమ సేవ పురస్కారం




**సారంగాపూర్, సెప్టెంబర్ (జనం సాక్షి)** సారంగాపూర్, మండల వ్యవసాయ అధికారి ఏవో వికార్ అహ్మద్ ఉత్తమ సేవా పురస్కారం అవార్డు లభించింది. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వ వివిధ శాఖల్లో పనిచేస్తున్న అధికారులు గుర్తించి ఉత్తమ సేవ పురస్కారం అవార్డుల ను కలెక్టర్ చేతుల మీద అందజేశారు. సారంగాపూర్ మండలానికి చెందిన ఏవో వికార్ అహ్మద్ చేసిన సేవలకు గాను ప్రభుత్వ విప్ వేముల వీరేశం, కలెక్టర్ భవిష్ మిశ్రా, అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారం ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా వారిని పలువురు శుభాకాంక్షలు తెలిపారు. విధి నిర్వహణలలో భాగంగా మరింత బాధ్యతగా ఉంటామని అన్నారు.

# శంకుస్థాపనకే పరిమితమైన రోడ్ పనులు

- శ్మశానవాటిక రోడ్డు, రాంనగర్ సీసీ రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలి
- బీఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీధర్ గౌడ్



**చిట్యాల, సెప్టెంబర్ 17( జనం సాక్షి) :**మండల కేంద్రంలోని శ్మశానవాటికకు వెళ్లే రోడ్డు పనులతో పాటు రాంనగర్‌లో అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులు కూడా శంకుస్థాపనలకే పరిమితమయ్యాయని బీఆర్ఎస్ పార్టీ చిట్యాల టౌన్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీధర్ గౌడ్ విమర్శించారు. ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, పనులు ప్రారంభించకుండా నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. చిట్యాల శ్మశానవాటికకు వెళ్లే రోడ్డు పనులకు గత సంవత్సరం డిసెంబర్‌లో సీఆర్ఆర్ నిధుల కింద రూ.70 లక్షలతో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపన చేసినప్పటికీ, ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదన్నారు. వర్షాకాలంలో రోడ్డు అధ్వానంగా మారడంతో గ్రామంలో ఎవరైనా మృతి చెందినప్పుడు అంతిమయాత్రను శ్మశానవాటికకు తీసుకెళ్లడం కూడా ఇబ్బందికరంగా మారిందన్నారు. నిత్యం వ్యవసాయ పనుల కోసం ఈ మార్గంలో రాకపోకలు సాగించే రైతులు కూడా తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలిపారు.అదేవిధంగా రాంనగర్‌లో రూ.10 లక్షలతో చేపట్టాల్సిన అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణానికి 2025 మార్చి నెలలో శంకుస్థాపన చేసినప్పటికీ ఇప్పటివరకు పనులు ప్రారంభించకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమని బుర్ర శ్రీధర్ అన్నారు. శంకుస్థాపన చేసి ప్రజలకు హామీలు ఇవ్వడం కాకుండా, నిధులు మంజూరైన పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.ప్రజల ఇబ్బందులను పట్టించుకోకుండా రోడ్డు పనులను పెండింగ్‌లో ఉంచడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి చిట్యాల శ్మశానవాటిక రోడ్డు, రాంనగర్ అంతర్గత సీసీ రోడ్డు పనులను తక్షణమే ప్రారంభించి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా పనులు ప్రారంభించకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి నిరసన కార్యక్రమాలు చేపడతామని బుర్ర శ్రీధర్ గౌడ్ హెచ్చరించారు.

# స్తంభం నిలిచింది కనెక్షన్ మరచారు

## చీకట్లోనే తాండూర్ వేణునగర్



**తాండూర్, సెప్టెంబర్ 17(జనం సాక్షి )** మంచిర్యాల జిల్లా తాండూర్ మండల కేంద్రంలోని వేణునగర్ కాసిపేట రోడ్డులో అధికారుల నిర్లక్ష్యానికి ఈ హైమాస్ట్ లైటే నిదర్శనం. స్థానికులు, వాహనదారుల ఇబ్బందులను తొలగించడానికి కొని నెలల క్రితమే ఇక్కడ ఎంతో ఆర్భాటంగా హైమాస్ట్ లైట్‌ను ఏర్పాటు చేశారు. స్థావరాలు సిద్ధం చేసి, స్తంభం నిలబెట్టి, లైట్లు కూడా అమర్చారు. అయితే, దానికి ఇవ్వాల్సిన విద్యుత్ కనెక్షన్ ఇవ్వడం మాత్రం పూర్తిగా మర్చిపోయారు.లైట్ పోల్ ఏర్పాటు చేసి చాలా కొని నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు కరెంట్ సరఫరా ఇవ్వకపోవడంతో అది కేవలం ఒక ప్రదర్శన వస్తువులా మిగిలిపోయింది. రాత్రి వేళల్లో ఈ రోడ్డుపై ఘోరమైన చీకటి నెలకొంటుండటంతో మహిళలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చీకటిని ఆసరాగా చేసుకుని అసాంఘిక కార్యకలాపాలు జరిగే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రజాధనంతో ఏర్పాటు చేసిన ఈ హైమాస్ట్ లైట్‌కు గ్రామ పంచాయతీ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి, వెంటనే విద్యుత్ కనెక్షన్ ఇచ్చి వెలిగించాలని వేణునగర్ కాసిపేట రోడ్డు నివాసితులు డిమాండ్ చేస్తున్నారు.

# అనాథలైన పిల్లలకు ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి భరోసా

## సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాలలో సీటు

**తాండూర్, సెప్టెంబర్ 17(జనం సాక్షి)** నెన్నల్ మండల కేంద్రంలోని కాపువాడలో ఇటీవల చోటుచేసుకున్న విషాద ఘటనలో అచలాపూర్‌కు చెందిన సబిత మృతి చెందగా, ఆమె భర్త మల్లేష్ రిమాండ్‌లో ఉన్నారు. దీంతో వారి పిల్లలు తల్లిదండ్రుల సంరక్షణకు దూరమై ఒంటరిగా మారారు. ఈ దయనీయ పరిస్థితిని మల్లేష్ మేనమామ మైదం పెంటయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గట్టు మురళి, తోట శ్రీనివాస్, సర్పంచ్ మారిశెట్టి స్రవంతి శ్రీనివాస్ ల దృష్టికి తీసుకెళ్లారు. వారు వెంటనే స్పందించి ఈ విషయాన్ని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి దృష్టికి తీసుకెళ్లారు.పిల్లల పరిస్థితిని తెలుసుకున్న ఎమ్మెల్యే మానవీయ కోణంలో వెంటనే స్పందించి, వారి విద్యాభవిష్యత్తుకు అండగా నిలిచారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆ పిల్లలకు గుర్తింపు పొందిన (సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్) గురుకుల పాఠశాలలో 7వ తరగతి అడ్మిషన్ సీటును ఇప్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి మాట్లాడుతూ.. "కష్టాల్లో ఉన్న కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. తల్లిని కోల్పోయి ఇబ్బందుల్లో ఉన్న ఈ పిల్లల చదువుకు ఎలాంటి ఆటంకం కలగకుండా అవసరమైన అన్ని రకాల సహకారాలు అందిస్తాం. వారి భవిష్యత్తుకు పూర్తి భరోసా కల్పిస్తాం. పిల్లలు లక్ష్మణ్, భవానీలు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలి" అని ఆకాంక్షించారు.కుటుంబ పరిస్థితిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి, పిల్లల విద్యకు తక్షణ సహాయం అందేలా కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గట్టు మురళి, తోట శ్రీనివాస్, సర్పంచ్ మారిశెట్టి స్రవంతి శ్రీనివాస్ లను మండల ప్రజలు, పలువురు నాయకులు అభినందించారు. తమ పిల్లల విద్యాభవిష్యత్తుకు భరోసా కల్పిస్తూ గురుకుల పాఠశాలలో సీటు ఇప్పించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి కి ఆ కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు



# పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా కర్ర గణపతి

## ఏడో ఏట అడుగిడిన కర్ర గణపతి ఉత్సవాలు





**ఖానాపూర్ సెప్టెంబర్ 17 (జనం సాక్షి)** మండలంలోని దిలావార్‌పూర్ గ్రామంలో పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా ఏడో ఏట అడుగుపెట్టిన వినూత్న 'కర్ర గణపతి' నవరాత్రి ఉత్సవాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలతో జరిగే ప్రకృతి కాలుష్యాన్ని అరికట్టేందుకు గ్రామస్తులంతా ఏకమై చేపట్టిన ఈ సమిష్టి ప్రయోగం ఇతర ప్రాంతాలకు ఆదర్శంగా నిలుస్తోంది. ఆరు సంవత్సరాల క్రితం కరోనా మహమ్మారి సమయంలో గ్రామస్తులు ఏకమై కర్రతో అత్యంత సుందరమైన గణపతి విగ్రహాన్ని తయారు చేయించారు. కర్ర గణపతిని ప్రధాన ఉత్సవ మూర్తిగా పరిగణిస్తూ, పూజల కోసం ప్రతి ఏటా తోడుగా ఒక మట్టి గణపతిని ప్రతిష్ఠిస్తారు. వేద పండితుల ఆధ్వర్యంలో నవరాత్రుల పాటు నిత్య పూజలు నిర్వహిస్తారు. నవరాత్రుల అనంతరం ఊరంతా ఊరేగింపు నిర్వహించి, మట్టి గణపతిని మాత్రమే నిమజ్జనం చేస్తారు. ప్రధాన కర్ర గణపతి విగ్రహాన్ని ప్రత్యేక గదిలో భద్రపరుస్తారు. తిరిగి వినాయక చతుర్థికి రెండు రోజుల ముందు బయటకు తీసి గంగాజలాలతో శుద్ధి చేసి మండపంలోకి తెస్తారు. నవరాత్రుల వేళ ఉత్సవ ప్రాంగణంలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించారు. అన్నదానాలు, అల్పాహారాల పంపిణీకి పునర్వినియోగ ప్లేట్లు, గ్లాసులను మాత్రమే ఉపయోగిస్తున్నారు. దిలావార్‌పూర్ గ్రామస్తులు చాటుతున్న ఈ పర్యావరణ స్పృహ, సమిష్టి కృషిని దర్శనానికి వస్తున్న భక్తులు, పరిసర ప్రాంతాల ప్రజలు విశేషంగా కొనియాడుతున్నారు.

# మహిళా సంఘాల ఆర్థికాభివృద్ధికి 22 కోట్ల 50 లక్షల బ్యాంకు లింకేజీ రుణాలు

## లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన మంత్రి దనసరి అనసూయ సీతక్క



**ములుగు ప్రతినిధి, సెప్టెంబర్ 17(జనంసాక్షి).**మహిళా స్వయం సహాయక సంఘాల ఆర్థికాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.గురువారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో భాగంగా ములుగు జిల్లాలోని 265 మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా మంజూరైన 22 కోట్ల 50 లక్షల రుణాలకు సంబంధించిన చెక్కులను జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్‌లతో కలిసి మంత్రి అనసూయ సీతక్క మహిళా సంఘాల లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబనే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మహిళా సంఘాలను ఆర్థికంగా మరింత బలోపేతం చేసేందుకు ఒక్కో స్వయం సహాయక సంఘానికి 20 లక్షల వరకు బ్యాంకు లింకేజీ రుణాలను అందిస్తున్నామని పేర్కొన్నారు. మహిళలు ఈ రుణాలను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి యూనిట్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.మహిళా సంఘాలకు అందించే వడ్డీ లేని రుణ పరిమితిని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచినట్లు మంత్రి వెల్లడించారు. మహిళలు స్థానికంగా అందుబాటులో ఉన్న వనరులు, తమ నైపుణ్యాలకు అనుగుణంగా ఉపాధి కార్యక్రమాలను చేపట్టి ఆదాయాన్ని పెంపొందించుకోవాలన్నారు. మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు అవసరమైన శిక్షణ, ఆర్థిక సహకారం, ప్రోత్సాహాన్ని ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.అనంతరం వేడుకల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఇప్ప పువ్వు లడ్డు స్టాల్ ను మంత్రి అనసూయ సీతక్క పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్ జి, సంపత్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రవిచందర్, అదనపు ఎస్పీ, ఆర్డీఓ కృష్ణవేణి, జిల్లా రెవెన్యూ అధికారి, మున్సిపాల్ వైస్ చైర్మన్, పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ భగవాన్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్, ఏ పీ డి శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు, గ్రామ సంఘ సహాయకులు, గ్రామ సంఘాల అధ్యక్షులు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, వయోవృద్ధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులకు నివాళులు

## ఎంసీపిఐ(యు)కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ పానుగంటి నర్సయ్య



**గూడూరు,సెప్టెంబర్17(జనంసాక్షి):**నాటి సాయుధ తెలంగాణ రైతంగా పోరాటా ఫలాలే నేటి తెలంగాణ సమాజం అనుభవిస్తుందని(ఎంసీపిఐ)యు కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ పానుగంటి నర్సయ్య అన్నారు.తెలంగాణ రైతంగా సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా భూమి,భుక్తి,వేట్టి చాకిరి విముక్తి కోసం వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం 1946 సెప్టెంబర్ నుండి 1951 అక్టోబర్ వరకు కొనసాగింది. ఆనాడు ప్రత్యక్షంగా పేద ప్రజల పక్షాన పోరాడిన పుచ్చలపల్లి సుందరయ్య, భీమిరెడ్డి నరసింహారెడ్డి, మద్ది కాయల ఓంకార్, మల్లు స్వరాజ్యం,చాకలి ఐలమ్మ,దొడ్డి కొమరయ్య, షేక్ బందగి,తాను నాయక్, కొమరంభీమ్ వంటి నాయకులకు గురువారం గూడూరు మండల కేంద్రంలో (ఎంసీపిఐ)యు ఆధ్వర్యంలో నాయకుల చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగానివాళులర్పించారు.ఈసందర్భంగా కేంద్ర కమిటీ సభ్యులు పానుగంటి నర్సయ్య,జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న హాజరై మాట్లాడుతూ సెప్టెంబరు 17 ఆనాటి కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా నిజాం నవాబులు తలవంచి హైదరాబాద్ సంస్థానం భారత్ లో విలీనం చేయడం జరిగిందని,కొనసాగిన పోరాటంలో సుమారు 4000 మంది అమరులైనారని,10 లక్షల ఎకరాల భూములను పేద ప్రజలకు పంచబడ్డాయని దోపిడీకి వ్యతిరేకంగా కమ్యూనిస్టుల నాయకత్వంలో గ్రామీణ ప్రాంత ప్రజలను సమీకరించి ఆనాటి దొరలు,జాగీర్దార్లు, భూస్వాములు సాగిస్తున్నా ఆరాచకాలకు వ్యతిరేకంగా మహత్తరమైన పోరాటం కొనసాగిందని తెలిపారు. అప్పటి పోరాటంలో ఏం సంబంధంలేని నాయకులు నేడు చరిత్రను వక్రీకరిస్తూ మాట్లాడడం బాధాకరమని,ఆనాటి చరిత్ర మొత్తం కమ్యూనిస్టులకే దక్కుతుందని,అందులో ఎలాంటి సందేహం లేదని వివరిస్తూ నిజాం నవాబులకు వ్యతిరేకంగా పోరాడిన నాయకుల సేవలను కొనియాడారు. నేటి పాలకవర్గాలు పేద ప్రజల భూములు మరియు ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటూ పాలకవర్గాలు ప్రతిపక్షం ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకోవడం నేటి అసెంబ్లీ సమావేశాలు వృధా చేశారని ప్రజల సమస్యలపై చర్చించలేదని,వ్యక్తిగత దూషణలకే పరిమితమైయ్యారని, ప్రభుత్వ విధానాలను విమర్శించారు,నేటి ప్రజలు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట నాయకుల త్యాగాలను స్మరించుకుంటూ వారి పోరాట స్ఫూర్తితో పాలకవర్గాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్,మండల కార్యదర్శి బందెల వీరస్వామి,ఈసం రామయ్య,కటకం బుచ్చిరామయ్య,బానోతు లాలు,బందేల కేతమ్మ,టి. రాములు,బి.సత్యం తదితరులు పాల్గొన్నారు.

# దళిత బిడ్డ కత్తి స్వామికే సొసైటీ చైర్మన్ పదవి ఇవ్వాలి

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి

**గూడూరు,సెప్టెంబర్17(జనంసాక్షి):**కాంగ్రెస్ పార్టీనే నమ్ముకొని అహర్నిశలు కష్టపడి పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించిన సీనియర్ నాయకులకే సొసైటీ చైర్మన్ పదవిని కేటాయించాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి అధిష్టానాన్ని వేడుకొన్నారు.గురువారం విలేకరులతో కత్తి స్వామి మాట్లాడుతూ గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీని కాపాడుకుంటూ, కార్యకర్తలకు అండగా ఉంటూ,పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తూ మండల అధ్యక్షునిగా పిసిసి,ఎఐసిసి ఆదేశాల మేరకు పని చేశానని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పిసీసీ మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం జరిగిందని,అధికారం చేపట్టాక గతంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులకు సొసైటీ చైర్మన్లను కేటాయించాలని నటరాజన్ మీనాక్షి,అప్పటి పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని కాపాడిన నాయకులకు సొసైటీ చైర్మన్ లను కేటాయించాలని అధిష్టానం మేరకు నిర్ణయించినారు.కొన్ని సంవత్సరాలు మండల పార్టీ అధ్యక్షునిగా, ప్రస్తుతం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షునిగా 20 సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీ కోసమే పని చేస్తూ,అహర్నిశలు కష్టపడి కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ,ఎన్ని ఇబ్బందులు ఎదురైనా పార్టీ ఆదేశాల మేరకు ప్రతి కార్యక్రమంలో పని చేశానని అన్నారు. అదేవిదంగా గూడూరు సొసైటీ చైర్మన్ పదవిని ఎస్సీ కులానికి చెందిన దళిత బిడ్డని ఆపదవిని నాకే కేటాయించాలని అధిష్టానాన్ని వేడుకొన్నారు. ఇటీవల మహబూబాబాద్ జిల్లా లో 18మండలాల్లో మండల అధ్యక్షులను నియమించారాని,18 మండలాల్లో దళితులకు ఒక్క పదవి రాకపోవడం చాలా బాధాకరమని అయన ఆవేదన వ్యక్తం చేశారు.నామినేటెడ్ పోస్టుల్లో,సొసైటీలలో మాదిగలను గుర్తించి సొసైటీ చైర్మన్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వేడుకొన్నారు. అధికారం వచ్చాక కూడా సీనియర్ నాయకులను పక్కన పెట్టడం బాధాకరమని అన్నారు.మొన్నటి వరకు బి ఆర్ఎస్ ప్రభుత్వంలో ఉండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరి,మండలంలో కాంగ్రెస్ పార్టీని విచ్చిన్నం చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులకు గుర్తించి, వారికే సొసైటీ చైర్మన్ పదవిని ఇవ్వాలని అధిష్టానాన్ని కోరారు.



# ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

## జెండా ఆవిష్కరణ చేసిన ఎస్సై శ్రీకాంత్



**మంగపేట, సెప్టెంబర్ 17 (జనంసాక్షి)**విశ్వకర్మ భగవానుని జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని కమలా పురంలో భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎం ఎస్) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి రామిడి సురేష్ పటేల్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీఎంఎస్ అధ్యక్షుడు బొనగిరి యాదగిరి కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బసోజు నంబయ్యచారి, రేవుజు గంగయ్యచారి, సుంకోజు నరసింహాచారి, రవీంద్రచారి, లోజు శ్రీనివాసాచారి, పోలోజు శ్రీనివాసాచారి, సుంకోజు రమేష్, ఎదులాపురం రమణాచారి, సుంకోజు నరేష్, శివనేని రమేష్, పరమేశ్వరాచారి, దాస్రోజు నాగేశ్వరచారి, పబ్బోజు సత్యనారాయణాచారి, బసోజు శ్రీనివాసాచారి, సిరికొండ శివకేశవాచారి, సంగోజు రాజు, జబ్బ రవి, శివనేని మహేష్, సుంకోజు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

## సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మలు నాయక్



**గూడూరు,సెప్టెంబర్17(జనంసాక్షి):**పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించటమే ప్రభుత్వ ఏకైక లక్ష్యమని గూడూరు మెజార్ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్ అన్నారు. గురువారం గూడూరు మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్బంగా సర్పంచ్ సునీత కొమ్మాలు నాయక్ వేడుకలను ఘనంగా నిర్వహించి,జాతీయ జెండాను ఆవిష్కరించి, వందనం సమర్పించారు..ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చంటి స్వామి,వార్డు సభ్యులు,ఇనుముల యాకాంబరం,వాంకుడోత్ శ్రీనివాస్,పత్తేం వెంకన్న,చీర బోయిన కుమార్,మౌనిక, నక్క సతీష్,గుగులోత్ వినోద,పంచాయతీ కార్యదర్శి తిరుమల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తాండూర్ మండలంలో పోలీసుల విస్తృత తనిఖీలు

## నార్కోటిక్ డ్రగ్స్ మరియు సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ నియంత్రణే లక్ష్యం



**తాండూర్, సెప్టెంబర్ 17(జనం సాక్షి)**మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలో నార్కోటిక్ డ్రగ్స్ మరియు సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ నియంత్రణలో భాగంగా పోలీసులు నిఘా తీవ్రం చేశారు. ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ తనిఖీల్లో ఏఎస్ఐ రాజా మొగిలి పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# గోదావరి ప్రాంతాన్ని పరిశీలించిన అధికారులు



**ఖానాపూర్ సెప్టెంబర్ 17 (జనం సాక్షి)**గణేష్ ఉత్సవాలను పురస్కరించుకొని నిమజ్జన సందర్భంగా గోదావరి ప్రాంతాన్ని మండల అధికారులు పరిశీలించారు. గురువారం ఈ సందర్భంగా గోదావరి తీరంలో వాహన రాకపోకలు విగ్రహాల నిమజ్జన ఏర్పాట్లపై ప్రణాళికలు చేశారు. వాహనాలు ఇన్ అవుట్ రూట్ లను, క్రేన్ ఏర్పాటు తదితర అంశాలపై అధికారులు చర్చించారు.గోదావరి ప్రాంతాన్ని పరిశీలించిన వారిలో తహసీల్దార్ సుజాత, సిఐ సత్యనారాయణ, ఎస్ ఐ రాహుల్ గైక్వాడ్, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ లు ఉన్నారు.

# నేటి నుంచి కౌట్ల గ్రామంలో 'భూ రీసర్వే'



**సారంగాపూర్, సెప్టెంబర్ 17(జనం సాక్షి)** రాష్ట్రవ్యాప్తంగా భూముల సరిహద్దు వివాదాలు ఏటేటా పెరిగిపోతున్నాయి. పలు గ్రామాల్లో ఇలాంటి సమస్యలకు దశాబ్దాలుగా పరిష్కారం దొరకడం లేదు. వివాదాలు కొలిక్కిరాకపోవడంతో పట్టాదారు పాస్ పుస్తకాలకు రైతులు నోచుకోవడం లేదు. దీని వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి వివాదాలకు చరమాంకం పలి కేందుకు, అర్హులైన కర్షకులకు పాస్ పుస్తకాలు అందజేసేందుకు ప్రభుత్వం భూ రీసర్వే చేపడుతోంది. ఇందులో భాగంగా జిల్లాలో ఎంపిక చేసిన 70 గ్రామాల్లో తొలుత రీసర్వే చేయాలని గెజిట్ విడుదల చేసింది. ప్రస్తుతం 14 గ్రామాల్లో రైతు లతో గ్రామసభలు పూర్తిచేయగా.. సర్వే ప్రక్రియ సైతం ఆయాచోట్ల కొనసాగుతోంది. మొదటి విడతగా మరో నాగపూర్ , కౌట్ల గ్రామాల్లో ఉంది

**పక్కాగా.. శాటిలైట్ సాంకేతికతతో..: రీసర్వేపై సర్వే ల్యాండ్ రికార్డు, రెవెన్యూ** అధికారులు రైతులతో సమావేశమై పలు విషయాలు వివరిస్తున్నారు. సర్వే చేస్తే కలిగే లాభాలను తెలియజేస్తున్నారు. ఆ సమయంలో పట్టాదారు రైతులు భూమి వద్ద ఉండాలని సూచిస్తున్నారు. అవగాహన సభల తర్వాత సర్వే ప్రారంభిస్తారు. పాత పద్ధతిలో కాకుండా రీసర్వేను కొత్తగా వచ్చిన రోవర్స్ పరికరాలతో 'శాటిలైట్' విధానంలో చేపడుతున్నారు. దీనిపైనా కర్షకులకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బలుగూరి అజయ్, ఉప సర్పంచ్ ఇప్ప శ్రీకాంత్ రెడ్డి, సర్వే ల్యాండ్ రికార్డు ఎడి, మండల సర్వేయర్ మండల రెవెన్యూ అధికారులు, మాజీ ఎంపీపీ అట్ల మైపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పత్తి రడ్డి రాజేశ్వర్ రెడ్డి,, డి సి ఎంస్ ఐరా నారాయణరెడ్డి, సర్పంచ్,, గ్రామ పెద్దలు , పట్టదారులు. తదితులు పాల్గొనారు.

# చౌరస్తాలో వీధిలైట్ల వెలుగులు

## హర్షం వ్యక్తం చేసిన కాసిపేట, చంద్రపల్లి ప్రజలు



**తాండూర్, సెప్టెంబర్ 17(జనం సాక్షి)** మంచిర్యాల జిల్లా తాండూరు మండలం కాసిపేట గ్రామ ఎంట్రన్స్ చౌరస్తాలో ఎట్టకేలకు వీధిలైట్ల సమస్య తీరింది. గత కొన్నేళ్లుగా ఈ చౌరస్తాలో వీధిలైట్లు లేకపోవడంతో రాత్రి వేళల్లో ప్రయాణికులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గ్రామస్తులు స్థానిక అధికారులు, సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు.దీనిపై సానుకూలంగా స్పందించిన నాటి స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో శ్రీనివాస్ సహకారంతో, పంచాయతీ కార్యదర్శి భీమయ్య, సర్పంచ్ ముదాం వనజ గోవర్ధన్ ఆధ్వర్యంలో బుధవారం చౌరస్తాలో నూతనంగా వీధిలైటును ఏర్పాటు చేశారు. ఈ వీధిలైటును గ్రామ సర్పంచ్ వనజ ప్రారంభించారు.గ్రామస్తుల ఆనందం: ప్రధాన కూడలి అయిన ఈ చౌరస్తాలో లైట్లు ఏర్పాటు చేయడం పట్ల కాసిపేట, చంద్రపల్లి, తాండూరు గ్రామాలకు చెందిన ప్రజలు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో చీకటి సమస్య తొలిగిపోవడంతో అధికారులకు, ప్రజాప్రతినిధులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# గిరిజన ఆదివాసీల అభ్యున్నతికి కెసిఆర్ చేసిన కృషి చిరస్మరణీయం

- కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం
- కృతజ్ఞత సభలో జాన్సన్ నాయక్





**ఖానాపూర్ సెప్టెంబర్ 17 (జనం సాక్షి)** గిరిజన ఆదివాసీల అభ్యున్నతికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన కృషి చిరస్మరణీయమైనదని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి భూక్య జాన్సన్ నాయక్ ఉద్ఘాటించారు. గురువారం తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అనంతరం ఏఎంకే ఫంక్షన్ ప్లాజాలో నిర్వహించిన కృతజ్ఞత సభలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో తీసుకున్న నిర్ణయాలు గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపాయని అన్నారు. ఎస్టీ రిజర్వేషన్లను 6 శాతం నుండి 10 శాతానికి పెంచడంతో విద్య, ఉద్యోగ అవకాశాలు మెరుగయ్యాయని తెలిపారు. పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వడంతో పాటు గిరి వికాసం ద్వారా 56,613 ఎకరాల భూమిని సాగుకు అనుకూలంగా మార్చారని వెల్లడించారు. అలాగే "మా తండాలో మా రాజ్యం" నినాదంతో తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చారని, బంజారాహిల్స్‌లో కొమురం భీమ్ ఆదివాసీ భవన్, సంత్ సేవాలాల్ భవన్‌లను నిర్మించి గిరిజనుల ఆత్మగౌరవాన్ని కాపాడారని తెలిపారు. చేవెళ్ల డిక్లరేషన్‌లో కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు ఎస్టీ రిజర్వేషన్లను 12%కి పెంచాలని, మిగిలిన అర్హులైన గిరిజనులందరికీ పోడు భూముల పట్టాలు వెంటనే అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, గిరిజన ప్రజాప్రతినిధులు, యువత, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 18వ వార్డులో సమస్యలకు పరిష్కారం

## కౌన్సిలర్ పల్లె శ్రీదేవి రాజన్న చొరవ




**రామకృష్ణాపూర్, సెప్టెంబర్17(జనంసాక్షి):**క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ పట్టణం 18వ వార్డు అశోక్‌నగర్‌లో నెలకొన్న సమస్యలకు కౌన్సిలర్ పల్లె శ్రీదేవి రాజన్న చొరవతో పరిష్కారం లభించింది. అశోక్‌నగర్‌లో చాలాకాలంగా మరమ్మతులకు నోచుకోని కాలనీ రోడ్డుపై స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన కౌన్సిలర్ సంబంధిత అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. దీంతో అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతు పనులను చేపట్టారు. వార్డులో హైమాస్ట్ లైట్ పనిచేయకపోవడంతో రాత్రివేళల్లో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని కౌన్సిలర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే పురపాలక సంఘం సిబ్బందితో మాట్లాడి హైమాస్ట్ లైట్‌కు మరమ్మతులు చేయించి వెలుగులు వచ్చేలా చర్యలు తీసుకున్నారు. సందర్భంగా కౌన్సిలర్ పల్లె శ్రీదేవి రాజన్న మాట్లాడుతూ 18వ వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తానన్నారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు పల్లె రాజు, మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ బోనగిరి రవీందర్, ఇబ్రహీం, రామిల్ల శ్రీనివాస్, సురేష్, మహిళలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# కెసిఆర్ పాలనలోనే గిరిజనులకు న్యాయం



**సారంగాపూర్, సెప్టెంబర్ 17(జనం సాక్షి)** టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రిగా కల్వకుంట్ల చంద్రశేఖర రావు గిరిజనుల రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచి, తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి వారి అభివృద్ధికి కృషి చేశారని నాయకులు కొనియాడారు. ఈ నేపథ్యంలో, సారంగాపూర్ మండలం దుర్గా నగర్ తండాలో కేసీఆర్ చిత్రపటానికి పాలభిషేకం నిర్వహించారు. గత ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గిరిజనుల రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచి వారి అభివృద్ధికి తోడ్పడ్డారు. అలాగే, ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలను రైతులకు పంపిణీ చేశారు. తండాల అభివృద్ధికి వాటిని గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత కూడా మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావుకే దక్కుతుందని నాయకులు తెలిపారు. ఈ నేపథ్యంలో, నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సారంగాపూర్ మండలం మహావీర్ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని దుర్గా నగర్ తండాలో పార్టీ ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటానికి పాలభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధిని గుర్తు చేసుకున్నారు. ఈ పాలభిషేకం కార్యక్రమంలో పార్టీ నిర్మల్ నియోజకవర్గ ఇన్చార్జి కొరిపల్లి రామ్ కిషన్ రెడ్డి, మండల కన్వీనర్ దేవి శంకర్, మహేష్ రెడ్డి, కృష్ణారెడ్డి, పార్టీ కన్వీనర్ లక్ష్మణ చందా, జీవన్ రావు, దత్తురాం పవర్ రాజు, లక్ష్మీనారాయణగౌడ్, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీధర్ బోసాని, భోజన్న, గడ్డల చిన్నయ్య, మోతే వారి లక్ష్మణ్, చాట్ల చిన్నయ్య, బుర్రి రాజు, ధనుంజయ్ శ్రీధర్, ప్రహల్లాద, గజేందర్, మాజీ సర్పంచ్ జాన్ ఎక్స్ పోశెట్టి, గణేష్ రంగారావు నాయక్ పాల్గొన్నారు.

# కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



**నెరడిగొండ సెప్టెంబర్17(జనంసాక్షి):** బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పిలుపు మేరకు గురువారం రోజున తెలంగాణ రాష్ట్ర సారథి, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 2023 సెప్టెంబర్ 17న ఎస్టీలకు 6 శాతం ఉన్న రిజర్వేషన్ ను 10 శాతానికి పెంచి మూడేళ్లు పూర్తి కావొస్తున్న సందర్భంగానియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని అన్ని గ్రామాల్లో కేసీఆర్ కి ధన్యవాదాలు తెలుపుతూ కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామ పంచాయతీ సర్పంచ్లు మాట్లాడుతూ 5 వందలకు పైగా జనాభా ఉన్న గిరిజన తాండాలు, గూడేలు,అవసాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి స్థానికులను సర్పంచులుగా చేసిన ఘనత కేసీఆర్ గారిదన్నారు. గిరిజనులకు పాలన చేతిలో అందించి వారి ఆత్మగౌరవానికి గుర్తింపు ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్లు నాయకులు ప్రజాప్రతినిధులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# జీవో 76 అమలు చేసి పేదలకు పట్టాలు ఇవ్వాలి

## ఎంసిపిఐయూ డిమాండ్

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 17, (జనంసాక్షి)**బెల్లంపల్లి పట్టణంలో జీవో 76 అమలు చేసి ప్రజలకు వెంటనే పట్టాలిచ్చి యాజమాన్యపు హక్కు కల్పించాలని ఎంసిపిఐయూ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్ర ప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ డిమాండ్ చేశారు. గురువారం బెల్లంపల్లి పట్టణంలోని ఎంసిపిఐయూ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణ వాసుల సొంతింటి కలపై కాంగ్రెస్ ప్రభు త్వం చన్నీళ్లు కుమ్మరించిందని, దశాబ్దాలుగా సింగరేణి భూముల్లోనివసిస్తున్న పేద, మధ్యతరగతి వర్గాలకు భూమి హక్కులు కల్పిస్తూ విడుదల చేసినజీవో 76 అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం డెడ్ లాక్ నెలకొల్పిందని అన్నారు. గత ప్రభుత్వం హయాంలో ఊరించి, ఉప్పించి సగం మందికి పట్టాలిచ్చి చేతులు దులుపుకోగా, ఇప్పుడు వచ్చిన కొత్త ప్రభుత్వం అసలు ఊసే ఎత్తడం లేదని, దీంతో వేలాది రూపాయలు చలానా కట్టిన బాధితులు మా పట్టాలు మాకు ఇస్తారా, లేక మేము కట్టిన సొమ్ము మాకు వాపస్ ఇస్తారా అంటూ తీవ్రమైన ఆందోళనకు గురవుతున్నారన్నారు. అప్పులు తెచ్చి మరి చలాన కట్టి, ఇప్పుడు ఆఫీసుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నారని అన్నారు. గత ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ ప్రభుత్వం జీవో 76 కింద క్రమబద్ధీకరణ ప్రక్రియను వేగవంతం చేసిందని,125 గజాల పైబడిన స్థలాలకు ప్రభుత్వం నిర్ణయించిన మార్కెట్ ధర ప్రకారం వేలాది మంది బాధితులు వెయ్యి రూపాయల నుంచి లక్ష రూపాయల వరకు చలానాలు చెల్లించారని అన్నారు. రెక్కాడితే గానీ డొక్కాడని సామాన్యులు, తమకున్న కొద్దిపాటి బంగారాన్ని తాకట్టు పెట్టి, ప్రైవేటు వడ్డీ వ్యాపారుల దగ్గర ఎక్కువ వడ్డీకి అప్పులు తెచ్చి మరీ ప్రభుత్వానికి డబ్బులు కట్టారని, డబ్బులు కట్టి దాదాపు మూడేళ్లు గడుస్తున్నా, పేదల చేతిలో కేవలం చలానా రశీదులు తప్ప పట్టా సర్టిఫికేట్లు లేవని అన్నారు. రాజకీయ చదరంగంలో




పేదవాడిని పావుల వాడుకుంటూ వారి కలల్ని కలగానే మిగులుస్తున్నారని అన్నారు. గతంలో అప్పటి మంత్రులు బెల్లంపల్లికి వచ్చి వందలాది మందికి పట్టాలు పంపిణీ చేసి ఫోటోలకు ఫోజులిచ్చారని, అయితే, మిగిలిన వేలాది మందికి పట్టాలు సిద్ధంగా ఉన్నాయని అధికారులు చెబుతున్నా, ఎందుకు ఇవ్వడం లేదో వారికే తెలియాలని అన్నారు. ఎవరి ప్రభుత్వం వస్తే వారి నేతల ఫోటోలతో ఇస్తాం అనే రాజకీయ పంతం కారణంగానే పట్టాల పంపిణీ ఆగిపోయిందన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇంత కాలమైన ఒక్క కొత్త పట్టాను కూడా పంపిణీ చేయకపోవడంపై బాధితుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంటోందని అన్నారు. పట్టా చేతిలో లేకపోవడం వల్ల లబ్దిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి, జిల్లా ఇన్ఛార్జ్ మంత్రి స్పందించి, పెండింగ్లో ఉన్న పట్టాలను వెంటనే పంపిణీ చేయాలని, పట్టాలు ఇవ్వకపోతే ఎంసిపిఐయూ నేతృత్వంలో ప్రజా ఉద్యమం చేస్తామని, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంను దిగ్భంధం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్, నాయకులు తొగరి రాహుల్, సంభోజి రాజేష్, అరుణ్, వంశీ, రామకృష్ణ, శేఖర్, అజయ్, రాధ, లక్ష్మీ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులకు స్వయం పరి పాలన అందించిన ఘనుడు కేసీఆర్

## చెన్నారావుపేట మాజీ జడ్పిటిసి బానోతు పత్తి నాయక్

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 17 ( జనం సాక్షి):** తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి గిరిజనులకు స్వయం పరిపాలనను అందించిన ఘనుడు మాజీ సీఎం కేసీఆర్ అని చెన్నారావుపేట మాజీ జడ్పిటిసి బానోతు పత్తి నాయక్ అన్నారు. గురువారం బిఆర్ఎస్ గిరిజన నాయకుల ఆధ్వర్యంలో చెన్నారావుపేట మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఆవరణలో మాజీ సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గిరిజనులకు రిజర్వేషన్లు 6 శాతం నుండి 10 శాతానికి పెంచిన ఘనత తొలి ముఖ్యమంత్రివర్యులు కెసిఆర్ కే దక్కుతుందన్నారు. అంతేకాక గిరిజనుల అభ్యున్నతి కోసం అనేక హక్కులు, ఆత్మగౌరవం కోసం తీసుకున్న పలు కీలక నిర్ణయాలు చాలా గొప్పవన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు గిరిజనులకు ఇచ్చిన హామీలను, ఆరు గ్యారెంటీలు ఇతర హామీలను అమలు చేయడంలో విఫలం చెందిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్



నాయకులు గుగులోతు స్వామి నాయక్, బానోతులాల్ సింగ్, బాదావత్ వీరన్న, అంగోతు వీరా సింగ్, బోడ ఆనంద్, భూక్య కిషన్ నాయక్, మండల సోషల్ మీడియా ఇన్చార్జి బోడ మురళి నాయక్, బోడ బద్రు, అజ్మీర బిక్షపతి, బాలాజీ, దప్పు వీరన్న, గుగులోతు ప్రభాకర్, బోడ సాగర్, జరుపుల నర్సు, బోడ సంపత్, కొర్ర మోహన్, భూక్య భాస్కర్, ప్రవీణ్, బోడ దంజ్యా, అజ్మీర రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి మరువలేనిది

## బిజెపి మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ

**శాయంపేట ,సెప్టెంబర్ 17 (జనం సాక్షి)** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని శాయంపేట మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాయరాకుల హాజరయ్యారు.ఈ సందర్భంగా రాయరాకుల మాట్లాడుతూ.. 1948 సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో అత్యంత కీలకమైన రోజు అని అన్నారు. నిజాం నిరంకుశ పాలన నుంచి హైదరాబాద్ సంస్థానం విముక్తి పొంది భారత యూనియన్‌లో విలీనమైన ఈ చారిత్రక ఘట్టం వెనుక ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు చేసిన పోరాటం, త్యాగాలు ఉన్నాయని పేర్కొన్నారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ నాయకత్వంలో జరిగిన ఆపరేషన్ పోలో అనంతరం 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైందని తెలిపారు. వారి యొక్క కృషి మరువలేనిదని తెలంగాణ విమోచన ఉద్యమంలో చాకలి ఐలమ్మ, కొమురం భీమ్‌తో పాటు ఎందరో ఉద్యమకారులు, అమరవీరులు ప్రజల హక్కుల కోసం పోరాడారని రాయరాకుల గుర్తు చేశారు. వారి త్యాగాలను భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో భారతీయ జనతా పార్టీ నిరంతరం ముందుండి పోరాడుతోందని ఆయన తెలిపారు. దేశ చరిత్రను, విమోచన ఉద్యమంలో పాల్గొన్న వీరుల త్యాగాలను ప్రజలకు తెలియజేయడం,



యువతలో దేశభక్తి భావాన్ని పెంపొందించడం బీజేపీ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని అన్నారు. 2022లో కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించే కార్యక్రమాన్ని ప్రారంభించింది.చరిత్రను మరచిపోకుండా, అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ సమైక్యత, సమగ్రత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాయరాకుల పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కార్మిక విభాగం జిల్లా కన్వీనర్ ఉప్పు రాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ కానుగుల నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి భూతం తిరుపతి, సీనియర్ నాయకులు బూర ఈశ్వరయ్య, బాసని విద్యాసాగర్,వనం దేవరాజు, పాల్గొన్నారు .

# వ్యవసాయంలో డ్రోన్ల ప్రాముఖ్యతపై రైతులకు అవగాహన



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 17, (జనంసాక్షి)**బెల్లంపల్లి మండలం గురజాల గ్రామ శివారులో గురువారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో డ్రోన్ ద్వారా పురుగుమందులు, ఎరువులు పిచికారి చేయు విధానాన్ని చూపించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి మండల వ్యవసాయ అధికారి సుద్దాల ప్రేమ్ కుమార్ రైతులకు వివరిస్తూ డ్రోన్ వినియోగం ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ పశీటకు ఎరువులు, పురుగుమందులు, కలుపు మందులు, సూక్ష్మ పోషకాలు పిచికారి చేసుకోవచ్చని వివరించారు. రైతులు పొలంలో దిగకుండా గట్టుపైనే ఉంటూ సులభంగా తక్కువ శ్రమతో పిచికారీలు చేసుకోగలరని అవగాహనా కల్పించారు. డ్రోన్ల వినియోగం ద్వారా మందుల వినియోగం కూడా 20 నుంచి 30 శాతాన్ని తగ్గించుకోవచ్చన్నారు. డ్రోన్ వాడడం ద్వారా రైతులు నేరుగా రసాయనాల తాకేప్రమాదాన్ని నివారించుకుని రసాయనిక చర్యకు లోనవ్వకుండా సురక్షితశీగా, పంటకు పురుగుమందులను, కలుపు మందులను పిచికారి చేసుకోవచ్చని తెలిపారు. వర్షా బావ పరిస్థితిలో నేల ద్వారా ఎరువులను మొక్కలకు అందించడం కష్టమవుతుందని, అలాంటి సమయంలో నేరుగా ఆకుల పైన వివిధ రకాలైనటువంటి ఎరువులను, సూక్ష్మ పోషకాలను అందించడం ద్వారా మొక్కలకి త్వరితగతిన కావాల్సినటువంటి పోషకాలు లభించి మొక్క యొక్క పెరుగుదల నాణ్యంగా త్వరగా ఉంటుందన్నారు. పురుగు మందుల కూడా నేరుగా డ్రోన్ ద్వారా పిచికారి చేయడం ద్వారా వాటి యొక్క పనితనం మెరుగుపడి త్వరగా తెగులు, చీడ పీడలను అరికట్టి, దిగుబడి పెరిగే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గురిజాల ఏఈఓ గౌసియా, బెల్లంపల్లి ఏఈఓ సిహెచ్ తిరుపతి, రైతులు పాల్గొన్నారు.

# జీవో 76 వెంటనే అమలు చేయాలని ధర్నా




**బెల్లంపల్లి, సెప్టెంబర్ 17, (జనంసాక్షి)**జీవో 76 వెంటనే అమలు చేయాలని బిఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ 76 జీఓను వెంటనే అమలు చేసి, చలానా కట్టి పెండింగ్‌లో ఉన్న ఇళ్ల పట్టాలను అర్హులైన వారికి జారీ చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ హయాంలో అర్హులైన వారికి పారదర్శకంగా పట్టాలు అందించామని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వంలో నియోజకవర్గంలో పిఏలు, దళారుల వ్యవస్థ కొనసాగుతోందని ఆరోపించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పట్టాలు అందే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ కౌన్సిలర్స్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జలసిరి పనులకు వేగం పెంచాలి

## అధికారుల సూచన



**నెన్నెల, సెప్టెంబర్ 17 (జనం సాక్షి** )నెన్నెల: మండలంలోని గుండ్ల సోమారం గ్రామంలో జలసిరి కార్యక్రమం కింద కొనసాగుతున్న వివిధ పనులను అధికారులు గురువారం పరిశీలించారు. ఎంపీడీఓ పూర్ణచందర్ రావు, ఏపీవో నరేష్, ఈసీ ఇంకుడు గుంతలు, వ్యక్తిగత మరుగుదొడ్లు, కమ్యూనిటీ ఇంకుడు గుంతలు, పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను పరిశీలిం చారు.ఇంకుడు గుంతల పనులు ఇంకా ప్రారంభించని లబ్ధిదారులతో మాట్లాడిన అధికారులు, వెంటనే పనులు ప్రారంభించాలని సూచించారు. పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సింగతి రాణి తిరుపతి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా ఈవి పెరియార్ రామస్వామి జయంతి వేడుకలు



బెల్లంపల్లి, సెప్టెంబర్ 17, (జనంసాక్షి) బెల్లంపల్లి పట్టణంలో గురువారం పూలే, పెరియార్, అంబేద్కర్ ఆలోచన వేదిక ఆధ్వర్యంలో స్వీయ గౌరవ ద్రావిడ ఉద్యమ నేత పెరియార్ ఈవి రామస్వామి 147వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే, పెరియార్, అంబేద్కర్ ఆలోచన వేదిక అధ్యక్షుడు గొడిసెల శ్రీహరి మాట్లాడుతూ సమాజంలో ఎంపిక చేసిన అల్పసంఖ్యాక కులాలకే అధికారం, స్వేచ్ఛ, సుఖం, సంపద అంతా ఒక జన్మహక్కుగా కల్పించబడిందని, అది దైవానుగ్రహంగా చట్టబద్దం చేయబడిందని, బహుసంఖ్యాకంగా ఉన్న ప్రజానీకాన్ని శూద్ర, అస్పృశ్యులన్న ముద్రలు వేసి సంపదకి, సుఖానికి అభ్యుదయానికి, అభివృద్ధికి దూరం చేసి మనువాదం, ప్రజానీకాన్ని పూర్వజన్మ, కర్మఫలం, తలరాత పేరిట కన్నీళ్లలో నిలిపారని అన్నారు. ఈ చరిత్రను తిరగరాయడానికి మహారాష్ట్రలో మహాత్మా జ్యోతీరావు పూలే, అంబేద్కర్, దక్షిణాదిన పెరియార్ రామసామి సామాజిక విప్లవకారులు ఈ అమానుష, అసమాన వ్యవస్థపై పోరాడారని అన్నారు. 73 ఏళ్ళపాటు పెరియార్ తమిళనాడులో ఎండనక వాననక, రేయింబవళ్ళు, సామాజిక రుగ్మతలపై కనివిని ఎరుగని పోరాటం జరిపారని అన్నారు. కులం, అంటరానితనం, మతవిశ్వాసాలు, సాంఘిక, ఆర్థిక అసమానతలపైన ఆయన చేపట్టని ఉద్యమం, వేదిక లేదని గుర్తు చేశారు. మొట్టమొదటిగా తమిళంలో కమ్యూనిస్టు సిద్ధాంతము, కమ్యూనిస్టు ప్రణాళిక, సోవియట్ పంచవర్ష ప్రణాళికలను ప్రచురించారని, సామ్యవాద అవసరాన్ని నొక్కి చెప్పారని అన్నారు. కులమతాలు లేని సమానత్వం కావాలంటే కమ్యూనిజం రావాలని అందుకు వర్గపోరుతో పాటు, వర్ణపోరాటం జరగాలని చెప్పినాడు పెరియార్ పిలుపిచ్చారని తెలిపారు. పెరియార్ తన వ్యాపారంలో వస్తున్న లాభాల్లో కార్మికులకు భాగస్వామ్యం కల్పించారని, వచ్చే రాబడిలో మూడింట ఒక వంతు కార్మికులిచ్చే విధానాన్ని ఇండియాలోనే మొదటిసారిగా తానే అమలు జరిపారని అన్నారు. స్త్రీల అభ్యుదయానికి తమిళనాడులో పెరియార్ తప్పించి మరొకరు అంతగా కృషి చేసింది ఎవరూ లేరని, స్త్రీలను మగవారితో సమానంగా భావించడమే గాక వారితో సమానమైన హక్కులు, అవకాశాలు, స్వేచ్ఛనివ్వాలని ప్రతి ప్రసంగంలో చెపుతూ ఉద్యమం చేసేవారని అన్నారు. సామాజిక పోరాటం, సాంస్కృతిక ఉద్యమం తమిళనాడులో జరిగినంత ఎక్కడ జరుగలేదని అన్నారు. ఈ ఉపఖండంలో బుద్ధుని తరువాత పెరియార్ ఒక్కడే అని అన్నారు. పెరియార్ చేసిన కృషికి అమెరికాలోని మేధావి వర్గం అభిప్రాయం ఈ వాస్తవాన్ని గ్రహించినందుకే ఐక్యరాజ్యసమితి విభాగం యునెస్కో 1970 జూన్ 27 పెరియార్ను ఆసియన్ సోక్రటీస్ గా అభివర్ణించారని అన్నారు. ఈ కార్యక్రమంలో పూలే పెరియార్ అంబేద్కర్ ఆలోచన వేదిక ప్రధాన కార్యదర్శి రంగ ప్రశాంత్ , సిపిఐ, మార్క్స్ అంబేద్కర్ పార్టీ అధ్యక్షుడు సంకె రవి, బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గం రాజయ్య, పూలే పెరియార్ అంబేద్కర్ ఆలోచన వేదిక ఉపాధ్యక్షుడు అక్కు కృష్ణ , ప్రచార కార్యదర్శి గొడిసెల చంద్రమౌళి , గొడిసెల సరిత , జంజర్ల రవిరాజ్ ప్రచార కార్యదర్శి, లంబాడి తండా సర్పంచ్ సాగర్ల లక్ష్మణ్, మాటూరి కృష్ణ, తిరుపతి, బహుజన లెఫ్ట్ ఫ్రంట్ నాయకులు కన్నూరి సమ్మయ్య, కాదశి ప్రకాష్, ముంజం ప్రేమ్ కుమార్, మనోజ్, ఆగడి కార్తీక్, కొండేటి రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం




తాండూర్, సెప్టెంబర్ 17(జనం సాక్షి) మంచిర్యాల జిల్లా తాండూరు మండలం మాదారం గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాదారం సర్పంచ్ కుశనపల్లి లక్ష్మణ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సర్పంచ్ కుశనపల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ... ఆనాటి నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణ ప్రాంతం భారత యూనియన్లో విలీనమైన చారిత్రాత్మక రోజు ఇది అని గుర్తుచేశారు. రాచరిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలిస్తూ, ఎంతోమంది వీరుల త్యాగాల ఫలితంగానే నేడు ప్రజా పాలన ఆవిర్భవించిందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధులను, భారత స్వాతంత్ర సమరయోధులను ఈ సందర్భంగా కొనియాడారు. వారి త్యాగాల వల్లే ఈరోజు మనమంతా ప్రజాస్వామ్య పద్ధతిలో, పూర్తి స్వేచ్ఛతో బతకగలుగుతున్నామని సర్పంచ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సూరం దామోదర్ రెడ్డి, వార్డు సభ్యులు గొర్లపల్లి బాణేష్, గోదెల లక్ష్మి, గుండేటి లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి శ్రీవాణి, కాంగ్రెస్ నాయకులు జోరీగల రమేష్, ఆసంపల్లి శ్రీనివాస్, ఇప్ప శంకర్, సిరికొండ సత్యనారాయణ పాల్గొన్నారు. అలాగే అంగన్వాడీ టీచర్లు కుశనపల్లి మీనా, నడిపెల్లి యాదలక్ష్మి, ఆశా వర్కర్లు తాండూరి మల్లీశ్వరి, నాగూర్ల జయ మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# సిఐ శ్రీనివాస్‌ను సన్మానించిన భాస్కుల సమ్మయ్య




స్టేషన్ ఘన్‌పూర్,సెప్టెంబర్ 17 (జనం సాక్షి): స్టేషన్ ఘన్పూర్ పట్టణకేంద్రంలోని పోలీస్ స్టేషన్లో సీఐ శ్రీనివాస్ ఇటీవల నూతనంగా పదవి బాధ్య తలు చేపట్టడం జరిగింది. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంఛార్జ్ 9 వార్డ్ బూతు లెవల్ ఏజెంట్ భాస్కుల సమ్మయ్య స్టేషన్ఘన్పూర్ మున్సిపాలిటీ 9వ వార్డు కౌన్సిలర్ సొదరపల్లి సంపత్ రాజ్ తో కలిసి సీఐ శ్రీనివాస్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానిం చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సొదరపల్లి సంపత్ రాజ్,బూతు లెవల్ ఏజెంట్ భాస్కుల సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బిలపాక శ్రీనివాస్, మాజీ వార్డ్ మెంబర్ భాస్కుల విక్రమ్, చేపూరి కుమార్,కొత్తపల్లి వెంకటయ్య తదితరులు పాల్గొ న్నారు.

# ఆధునిక సాగుతో అద్భుత ఫలితాలు రైతులకు ఆదర్శంగా అన్నదమ్ములు



నెన్నెల, సెప్టెంబర్ 17 (జనం సాక్షి): ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబిస్తూ కాలంతో సంబంధం లేకుండా కూరగాయ పంటలు సాగు చేస్తూ తోటి రైతులకు సలహాలు, సూచనలు అందిస్తున్నారు నెన్నెల మండలం బొప్పారం గ్రామానికి చెందిన పూరంశెట్టి మధునయ్య కుమారులు లక్ష్మణ్, ఆదర్శ్. గతంలో తమ తండ్రి వర్షాధారంగా వ్యవసాయం చేసేవారని, పంటలు పండించినప్పటికీ ఆశించిన స్థాయిలో దిగుబడులు వచ్చేవి కావని వారు తెలిపారు. ఇంటర్ పూర్తి చేసిన అనంతరం తమకున్న భూమిలో బోర్లు ఏర్పాటు చేసుకుని డ్రిప్ సిస్టమ్, బెడ్స్, మల్చింగ్ వంటి ఆధునిక పద్ధతులను ఉపయోగిస్తూ కూరగాయల సాగు ప్రారంభించినట్లు చెప్పారు. మండే ఎండలు, కుండపోత వర్షాలను సైతం తట్టుకుంటూ టమాటా, మిర్చి, వంకాయతో పాటు వివిధ రకాల కూరగాయ పంటలను సాగు చేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయంలో అనుభవం ఎంతో ముఖ్యమని, సరైన సస్యరక్షణ, ఫెర్టిగేషన్ పద్ధతులు పాటించకపోతే ఆశించిన దిగుబడులు సాధించడం కష్టమని పేర్కొన్నారు. మొదటి ఏడాది పంట సాగులో అనుభవం లేక పెట్టుబడిలో కొంత నష్టపోయామని, ఆ అనుభవం నుంచి ఏ సమయంలో ఏ పంట సాగు చేయాలి, ఎలాంటి పద్ధతులు పాటించాలి అనే విషయాలపై అవగాహన వచ్చిందన్నారు. ప్రస్తుతం ఆ అనుభవంతో పంటలను సాగు చేస్తూ మంచి ఫలితాలు సాధిస్తున్నామని తెలిపారు. కూరగాయల సాగుతో పాటు వ్యవసాయాన్ని విస్తరిస్తూ రెండు ఎకరాల వరి భూమిని కౌలుకు తీసుకుని సాగు చేయడంతో పాటు పది ఎకరాల్లో పత్తి పంటను కూడా సాగు చేస్తున్నట్లు లక్ష్మణ్, ఆదర్శ్ తెలిపారు. ఆధునిక పద్ధతులతో వ్యవసాయం చేస్తూ ఇతర రైతులకు కూడా మార్గదర్శకంగా నిలుస్తున్నారు.

# అమీనాబాద్‌లో విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం



చెన్నారావుపేట, సెప్టెంబర్ 17 ( జనం సాక్షి): మండలంలోని అమీనాబాద్ గ్రామంలో విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గురువారం విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన యజ్ఞ మహోత్సవంలో అధ్యక్షులు కలకోటి వీరభద్రయ్యచారి విశ్వకర్మ ధ్వజాన్ని ఆవిష్కరించి పూజా కార్యక్రమాలతో పాటు అన్నప్రసాద కార్యక్రమాలు చేపట్టారు. గ్రామ సర్పంచ్ ధార రంజిత్, పిఏసిఎస్ మాజీ చైర్మన్ మురహరి రవిలు పాల్గొని అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వీరభద్రయ్య మాట్లాడుతూ విరాట్ విశ్వకర్మ భగవానుడు విశ్వబ్రాహ్మణ ఆరాధ్య దైవమే గాక హిందూ బంధువుల అందరికీ ఆరాధ్యుడు కావున హిందూ బంధువులందరూ ఆ విశ్వకర్మ భగవానుని సేవిస్తూ స్వామి కృపకు పాత్రులు కావాలని అన్నారు. మానవ జీవన ప్రయాణానికి కావలసిన ప్రతి వస్తువును విశ్వకర్మ రూపొందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు కొండోజు అనిల్ కుమార్, కార్యదర్శి వేమాచారి, కోశాధికారి మొగులోజు మోహన చారి, కొండోజు రమేష్, మొగులోజు భిక్షపతి, నాగేంద్ర చారి , రమేష్, చంద్రమౌళి, బెజ్జంకి నరేంద్ర చారి, కలకోటి వీరబ్రహ్మం, కోటి, విశ్వబ్రాహ్మణులు, ఆడపడుచులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# తాండూర్ గ్రామపంచాయతీలో ఘనంగా జెండా ఆవిష్కరణ



తాండూర్, సెప్టెంబర్ 17(జనం సాక్షి) మంచిర్యాల జిల్లా : తాండూర్ మండల పరిధిలోని తాండూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజా పాలనలో భాగంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం గురువారం నాడు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శ్రీ ముడిమడుగుల సురేష్ గారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం సర్పంచ్ ముడిమడుగుల సురేష్ మాట్లాడుతూ... ప్రజా సేవే లక్ష్యంగా, గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పాలన సాగిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తూ, తాండూర్ గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి నిరంతరం కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుమ్మరి సత్యనారాయణ, గ్రామ కార్యదర్శి దొంద దివాకర్, మాజీ ఎంపీపీ సిరంగి శంకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి ఈసా, తాండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్దబోయిన శంకర్ పాల్గొన్నారు. అలాగే వార్డ్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎల్క రాంచందర్ , స్థానిక నాయకులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గిరిజన రిజర్వేషన్ల పెంపు ఘనత కేసీఆర్‌దే

### 6 నుంచి 10 శాతానికి పెంపు చారిత్రాత్మక నిర్ణయం: ఎర్రబెల్లి దయాకర్‌రావు



**దేవరుప్పుల, సెప్టెంబర్ 17 (జనం సాక్షి):** గిరిజనులకు రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా జనగామ జిల్లా దేవరుప్పుల మండలం ధర్మగడ్డ తండాలో గురువారం ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ముఖ్యఅతిథిగా హాజరై గిరిజనులతో కలిసి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ.. గిరిజనుల సామాజిక, విద్యా, ఉద్యోగ రంగాల్లో అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచుతూ కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. గిరిజనులకు విద్య, ఉద్యోగ అవకాశాల్లో మరింత ప్రాతినిధ్యం కల్పించాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.గిరిజనుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, సామాజిక అభివృద్ధి కోసం కేసీఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని దయాకర్‌రావు గుర్తుచేశారు. తండాల్లో మౌలిక వసతులు, విద్య, వైద్యం, ఉపాధి, సంక్షేమ రంగాల్లో పలు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎలా సుందర్ మాజీ అధ్యక్షుడు బస్వా మల్లేశం మాజీ సర్పంచ్ బానోతు గేమా నాయక్ సర్పంచ్ భూఖ్య అరుణ జనార్దన్ కామరెడ్డి గూడెం సర్పంచ్ చింత రవి మండల యూత్ అధ్యక్షుడు నవీన్ నాయక్ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

# స్వచ్ఛతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి దనసరి అనసూయ సీతక్క



**ములుగు ప్రతినిధి,సెప్టెంబర్ 17(జనంసాక్షి).**స్వచ్ఛతలో ప్రతి ఒక్కరు భాగస్వాములై, పరిసరాల పరిశుభ్రతను సామాజిక బాధ్యతగా స్వీకరించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క పిలుపునిచ్చారు.గురువారం ములుగు నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రాంగణంలో నిర్వహించిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్‌లతో కలిసి మంత్రి 'స్వచ్ఛతా హి సేవ--2026' ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ప్రచార పోస్టర్, బ్యానర్‌ను ఆవిష్కరించి , ప్రత్యేక సెల్ఫీ పాయింట్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ గాంధీ జయంతి వరకు జిల్లావ్యాప్తంగా 'స్వచ్ఛతా హి సేవ--2026' కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహాత్మా గాంధీ కలలుగన్న పరిశుభ్రమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రజలందరినీ స్వచ్ఛత కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని సూచించారు. గ్రామాలు, పట్టణాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం కేవలం పారిశుధ్య సిబ్బంది బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు స్వచ్ఛందంగా భాగస్వామి కావాలని అన్నారు.ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు, న్యాయస్థానాల ఆదేశాలకు అనుగుణంగా ప్రతి ఇంటిలో ఉత్పత్తయ్యే చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసి గ్రామ పంచాయతీ పారిశుధ్య సిబ్బందికి అందించాలని సూచించారు. చెత్తను వేరు చేయడం, ఇంటివద్దనే సేంద్రియ ఎరువు తయారు చేసుకోవడం, గ్రామ పంచాయతీల్లోని చెత్త వేర్పాటు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవడంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.మార్పు విద్యార్థుల నుంచే ప్రారంభమవుతుందనే ఉద్దేశంతో సెప్టెంబర్ 17, 18 తేదీల్లో పాఠశాలల్లో పరిశుభ్రత, చెత్త వేర్పాటు విధానాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. సెప్టెంబర్ 19, 20 తేదీల్లో గ్రామాల్లో చెత్త పేరుకుపోయిన ప్రాంతాలు, పారిశుధ్య నిర్వహణకు నోచుకోని ప్రదేశాలను గుర్తించి శుభ్రం చేయాలని సూచించారు.సెప్టెంబర్ 21, 22 తేదీల్లో ప్రభుత్వ కార్యాలయాలు, బస్టాండ్లు, సామూహిక మరుగుదొడ్లు, ప్రార్థనా స్థలాలు, ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతాల్లో ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో అవగాహన, ప్రచార కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని తెలిపారు.ఒకసారి వినియోగించే ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని తగ్గించాలని మంత్రి కోరారు. వాటికి ప్రత్యామ్నాయంగా జనపనార, వస్త్ర సంచులను వినియోగించాలని సూచించారు. సెప్టెంబర్ 23, 24 తేదీల్లో ఇంటివద్ద సేంద్రియ ఎరువు తయారీ, చెత్త వేర్పాటు, వర్మీ కంపోస్టు తయారీపై ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు.వినాయక మండపాల వద్ద ఉత్పత్తయ్యే పూలు, ఆకులు తదితర వ్యర్థాలను వేర్వేరుగా సేకరించి వర్మీ కంపోస్టు తయారీకి వినియోగించాలని సూచించారు. ఉత్సవాల సందర్భంగా చెత్త ఉత్పత్తిని సాధ్యమైనంతగా తగ్గించి, వ్యర్థ రహిత వేడుకలు నిర్వహించేలా నిర్వాహకులను ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు.అక్టోబర్ 2వ తేదీ వరకు రూపొందించిన రోజువారీ కార్యాచరణ ప్రకారం జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీలో స్వచ్ఛత కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాలు, యువత, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలను భాగస్వాములను చేస్తూ 'స్వచ్ఛతా హి సేవ--2026' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రవిచందర్, పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్లు, ఆర్డీవో కృష్ణవేణి, డీఆర్వో, మున్సిపల్ వైస్ చైర్మన్, డి ఆర్ డి ఓ రవీందర్, ఎస్బిఎం డిస్ట్రిక్ కోఆర్డినేటర్స్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఉద్యోగులు, విద్యార్థినీ విద్యార్థులు, వయోవృద్ధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ ఫ్రీ ఇండియా -- సేవ్ యూత్" నినాదంతో 4కే రన్



**హనుమకొండ ప్రతినిధి దామెర సెప్టెంబర్ 17 (జనం సాక్షి):**భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా దామెర మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో "డ్రగ్స్ ఫ్రీ ఇండియా -- సేవ్ యూత్" నినాదంతో 4కే రన్ నిర్వహించారు.దామెర క్రాస్‌లోని డిస్నీలాండ్ హైస్కూల్ నుంచి ఊరుగొండ వరకు నిర్వహించిన ఈ రన్‌ను ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ పెసర విజయ్ చందర్ రెడ్డి జాతీయ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే నరేంద్ర మోదీ జన్మదినం, విశ్వకర్మ జయంతి ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్, ఆత్మకూరు మండల అధ్యక్షులు ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు గురజాల శ్రీరామ్ రెడ్డి, ముత్యాల శ్రీనివాస్ గౌడ్, కోగిల్వాయి సర్పంచ్ చుక్క వనిత మహేందర్, పసరగొండ సర్పంచ్ కొట్టే శ్రీవాణి.రమేష్, తక్కలపాడు ఉప సర్పంచ్ బండారి ప్రభాకర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పున్నం వేణు, పెద్దపల్లి కిసాన్ మోర్చా జిల్లా ఇన్చార్జి వీసం రమణారెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ ముల్క ప్రసాద్, జిల్లా నాయకులు పిట్టల రమేష్, ఇర్సన్న సదానందం, జిల్లా ఆర్టీఏ కన్వీనర్ యదులాపురం శ్రవణ్, ప్రదీప్ రెడ్డి డిస్నీలాండ్ స్కూల్ యాజమాన్య ప్రతినిధులు డి. రాకేష్, డి. దినేష్, తదితరులు పాల్గొన్నారు

# కుష్టు వ్యాధి పట్ల ప్రజల్లో అపోహలు తొలగించాలి

### రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ డా.జాన్ బాబు



**రేగొండ,సెప్టెంబర్ 17( జనం సాక్షి):**రాష్ట్ర కుష్టు వ్యాధి నిర్మూలన బృందం ఆధ్వర్యంలో కుష్టు వ్యాధి నిర్మూలన,పరిశీలన,శిక్షణ కార్యక్రమాన్ని గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు.కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ డా.జాన్ బాబు పాల్గొని కుష్టు వ్యాధి లక్షణాలు, వ్యాధిని తొలిదశలో గుర్తించడం, రోగులకు అందించాల్సిన చికిత్స, వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. అలాగే కుష్టు వ్యాధిగ్రస్తులకు మల్టీ డ్రగ్ థెరపీ ద్వారా చికిత్స అందించడం జరుగుతుందని,చికిత్సను పూర్తిగా తీసుకోవడం ద్వారా వ్యాధిని నియంత్రించవచ్చని అవగాహన కల్పించారు.కుష్టు వ్యాధి పట్ల ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించడం, వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించేలా ప్రజలకు అవగాహన కల్పించడం, వ్యాధి గ్రస్తులను గుర్తించి సకాలంలో చికిత్స అందించడం వంటి అంశాలపై ప్రత్యేకంగా వివరించారు.కార్యక్రమంలో స్టేట్ జి ఎల్ టి సి డా.సుష్మా,డీపీఎంఓ శ్రీనివాస్ రెడ్డి,ఉర్దమ్మ,ఎపిఎంఓ అరుణ,పిహెచ్ సి డా.హిమబిందు తో పాటు మండలంలోని ఆశా వర్కర్స్,సంబంధిత ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంబిబిఎస్ లో సీటు సాధించిన గిరిజన విద్యార్థిని స్వాతి

### అభినందించిన గ్రామ సర్పంచ్, తల్లిదండ్రులు, గ్రామస్తులు



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 17( జనం సాక్షి)** : ఎంబిబిఎస్ లో గిరిజన విద్యార్థిని బానోతు స్వాతి సీటు సాధించింది. మండలంలోని తిమ్మరాయిని పహాడ్ చంద్రు తండాకు చెందిన బానోతు ధంజ్య – కవిత దంపతుల కూతురు స్వాతి జూలై నెలలో నిర్వహించిన నీట్ పరీక్షను రాసింది. ప్రభుత్వం వెలువరించిన నీట్ ఫలితాలలో 465 మార్కులు సాధించి నిజామాబాద్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించింది. స్వాతి నిరుపేద గిరిజన కుటుంబంలో పుట్టి ఎంబిబిఎస్ లో సీటు సాధించడంతో గ్రామ సర్పంచ్ ధారావత్ రమేష్, తల్లిదండ్రులు బానోతు దంజ్య కవిత దంపతులు, గ్రామస్తులు, తండావాసులు తదితరులు ఆమెను అభినందించారు.

# చిట్యాలలో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం



**చిట్యాల,సెప్టెంబర్ 17( జనం సాక్షి):** మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దబ్బేట అనిల్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా, నిజాం నిరంకుశ పాలన మరియు రజాకార్ల అరాచకాల వల్ల తెలంగాణ ప్రాంతానికి స్వాతంత్ర్యం రాలేదని గుర్తుచేశారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ చేపట్టిన 'ఆపరేషన్ పోలో' సైనిక చర్య ద్వారా 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత్‌లో విలీనమైందని తెలిపారు. ఈ చారిత్రాత్మక ఘట్టాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17ను 'ప్రజాపాలన దినోత్సవం'గా నిర్వహిస్తోందని, స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా వైస్ ప్రెసిడెంట్ పింగిలి జ్యోతి, జిల్లా స్పోక్స్ పర్సన్ దొడ్డి కిష్టయ్య, మండల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# లంబాడాల చరిత్రను ఎవరూ చెరపలేరు

### జిల్లా లైవ్ అధ్యక్షుడు మహేందర్ జాదవ్



**నెరడిగొండ సెప్టెంబర్17(జనంసాక్షి):**1952 పహాణీ నిబంధన ఎస్టీలోని 9 తెగలకూ వర్తింపజేయాలని, తెలంగాణ గడ్డపై లంబాడాలు వలసదారులు కారు. తరతరాల చరిత్ర ఉన్న స్థానికులు రిజర్వేషన్లు రాకముందు నుంచే మా తాతముత్తాతల సాగు భూములు,ఇతర రికార్డులున్నాయి. ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన ఆదివాసీలు తెలంగాణ పథకాలు పొందడంపై విచారణ చేపట్టాలి, అందరికీ సమాన నిబంధనలు వర్తించేలా ప్రభుత్వం జీవో ఇవ్వాలని లంబాడా ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు జాదవ్ మహేందర్ డిమాండ్ చేశారు.గురువారం రోజున విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ గడ్డపై తరతరాలుగా చెమటోడ్చి,అడవిని-భూమిని నమ్ముకుని బతుకుతున్న లంబాడాలను కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం 'వలసదారులు' అంటూ దుష్ప్రచారం చేయడాన్ని సహించే ప్రసక్తే లేదని లంబాడా ఐక్యవేదిక ఆదిలాబాద్ జిల్లా నాయకుడు జాదవ్ మహేందర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు.లంబాడాలు వలస వచ్చారని కొందరు పదేపదే అసత్యాలు ప్రచారం చేస్తున్నారు.కానీ చరిత్రలో లిఖించబడిన అక్షరాలు, ప్రభుత్వ రికార్డులే లంబాడాలు ఈ గడ్డ బిడ్డలని స్పష్టం చేస్తున్నాయి.కొందరు చేసే అసత్య ప్రచారాలతో మా తరతరాల చరిత్రను ఎవరూ తుడిచిపెట్టలేరు. చట్టబద్ధమైన రిజర్వేషన్ల నుంచి లంబాడాలను తొలగించాలంటూ విద్వేషాలు రెచ్చగొట్టడం రాజ్యాంగ విరుద్ధం" అని మండిపడ్డారు.1952 ఆధారాలు ఎస్టీ జాబితాలోని అందరినీ అడగాలి కేవలం లంబాడాల స్థానికతను ప్రశ్నిస్తూ 1952 నాటి పహాణీలు, భూయాజమాన్య పత్రాలు చూపించాలని ఆంక్షలు విధించడం పూర్తిగా పక్షపాత వైఖరి అని ఆయన ఆక్షేపించారు. "ఆదివాసీలు వలస రాలేదని ఎలా నిర్ధారిస్తారు? వారిలోనూ ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చిన వారు ఎందుకు ఉండకూడదు? చట్టం ముందు అందరూ సమానులైనప్పుడు.. లంబాడాలకు విధిస్తున్న 1952 పహాణీ నిబంధనను రాష్ట్ర ఎస్టీ జాబితాలో ఉన్న మిగతా 9 తెగలకు కూడా ఎందుకు వర్తింపజేయరు? లంబాడాలకు అమలు చేసే ప్రతి నిబంధన ఎస్టీ జాబితాలోని 9 తెగలకు సమానంగా వర్తించేలా ప్రభుత్వం తక్షణమే స్పష్టమైన ఉత్తర్వులు (జీవో) జారీ చేయాలి" అని డిమాండ్ చేశారు. వలస వచ్చిన ఆదివాసీలు తెలంగాణ పథకాలు కాజేస్తున్నారు దేశవ్యాప్తంగా ఆదివాసీ తెగలు ఉన్నప్పటికీ, ఏ రాష్ట్రానికి సంబంధించిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఉద్యోగ అవకాశాలు ఆ రాష్ట్ర స్థానికులకే దక్కాలన్నది రాజ్యాంగ నియమమని ఆయన గుర్తుచేశారు. కానీ పొరుగున ఉన్న మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఒడిశా వంటి రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో ఆదివాసీలు తెలంగాణలోకి వలస వచ్చి, ఇక్కడి ఎస్టీ కోటాతో పాటు తెలంగాణ ప్రభుత్వం స్థానికుల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అక్రమంగా అనుభవిస్తున్నారని జాదవ్ మహేందర్ ఆరోపించారు. ఏ రాష్ట్రం నుంచి వలస వచ్చారో ఆ రాష్ట్రంలోనే వారు హక్కులు పొందాలని, పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన వారిపై ప్రభుత్వం వెంటనే సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## పెన్షన్ పై సీఎంపీఎఫ్ అధికారుల అవగాహన కార్యక్రమం




**శ్రీరాంపూర్(జనంసాక్షి):** ఏరియా సింగరేణి జీఎం కార్యాలయంలో సీఎంపీఎఫ్ రీజినల్ కమీషనర్ భరత్ కుమార్ ఆధ్వర్యంలో,ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్ సమక్షంలో పర్సనల్ విభాగం అధికారులు,సంక్షేమ అధికారులు,వెల్ఫేర్ విభాగం ఉద్యోగులకు పీఎఫ్,పెన్షన్‌పై ఉద్యోగులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పెన్షన్,పీఎఫ్ క్లెయిమ్లు, అడ్వాన్సులపై షెడ్యుల్ సి గురించి ఉద్యోగి చనిపోతే నామినేషన్ లేని ఎడల సెటిల్మెంట్ల విషయంలో ఏవిధంగా క్లెయిమ్స్ పొందుపరచాలి అన్నదానిపై అవగాహన కల్పించారు. సీఎంపీఎఫ్ ఏర్పాటు, సింగరేణిలో సీఎంపీఎఫ్ సేవ ప్రారంభం దాని వల్ల ఉద్యోగులకు కలిగే ప్రయోజనాలను వివరించారు.విజిలెన్స్ అవేర్నెస్ క్యాంపేయిన్‌లో భాగంగా ఉద్యోగుల అందరితో ఇంటిగ్రిటీ ప్లెడ్జ్ ఫర్ సిటిజన్స్ ప్రతిజ్ఞ నిర్వహించారు. సీఎంపీఎఫ్ రీజినల్ కమీషనర్ క్లెయిమ్స్ విషయంలో సూచించిన సలహాలు పాటిస్తూ శ్రీరాంపూర్ ఏరియాలో పీఎఫ్, పెన్షన్ క్లెయిమ్స్ జీరో పెండెన్సీ దిశగా కృషిచేయాలని సంక్షేమ అధికారులను జీఎం శ్రీనివాస్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం కృష్ణ ప్రసాద్, డీజీఎం పర్సనల్ ఎస్ అనిల్ కుమార్, సీఎంపీఎఫ్ రీజినల్ కమీషనర్ భరత్ కుమార్,సీఎంపీఎఫ్ ఆర్సీ2 గోవర్ధన్ సిఎంపీఎఫ్ అధికారులు, ఉద్యోగులు ,శ్రీరాంపూర్ ఏరియా సంక్షేమ అధికారులు, సీఎంపీఎఫ్ డీలింగ్ స్టాఫ్, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపేట పంచాయతీలో లోపించిన పారిశుద్ధం

- కంపుకొడుతున్న వీధులు ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పంచాయతీ కార్యదర్శినీ నిలదీసిన మహిళలు







**భీమిని సెప్టెంబర్ 17. జనం సాక్షి** మంచిర్యాల జిల్లా భీమిని మండలంలోని పెద్దపేట గ్రామపంచాయతీలో పారిశుద్ధం లోపించడంతో వీధులన్నీ కంపు కొడుతున్నాయి. ఎక్కడ చూసిన రోడ్లకు ఇరువైపులా చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. చెత్తను డంపింగ్ యార్డ్ కు చేరవేయాల్సి ఉండగా పారిశుద్ధ కార్మికులు సక్రమంగా పనిచేయడం లేదని గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఓవైపు ప్రభుత్వం పంచాయతీల్లో ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని పారిశుధ్యం తాగునీరు వీధి దీపాల ఏర్పాటు తదితర సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్తున్నప్పటికీ కార్యదర్శి పట్టించుకోవడంలేదని చేన్నాపూర్ ప్రజలు అంటున్నారు. గురువారం చెన్నాపూర్ మరియు పెద్దపేట ప్రజలు సర్పంచ్ మరియు కార్యదర్శి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ పంచాయతీ కార్యదర్శిని నిలదీశారు. పంచాయతీ కార్యదర్శి పనితీరు మార్చుకొని పంచాయితీ అభివృద్ధికి కృషి చేయాలని ప్రజలంటున్నారు. పంచాయతీలో ఎక్కడ చూసినా సమస్యలు తాండవిస్తున్నాయి. చేన్నాపూర్ గ్రామంలో తాగునీరు లేక పోవడంతో మహిళలు నల్ల వద్ద ఖాళీ బిందెల ఉంచి నిరసన వ్యక్తం చేశారు. దీంతో సర్పంచ్ కార్యదర్శి గ్రామానికి వెళ్లి ఎందుకు నిరసన వ్యక్తం చేస్తున్నారు మీరు నాకు ఓట్లు వేయలేదు కాబట్టి మీకు నేను ఈ గ్రామానికి ఎలాంటి పనులు చేయనని సర్పంచ్ అన్నాడని ప్రజలు సర్పంచ్ మరియు కార్యదర్శి తీరు సక్రమంగా లేకపోవడంతోనే నిలదీయడం జరిగిందని నిలదీస్తే బెదిరింపులకు పాల్పడుతున్నాడని గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో కీలకపాత్ర వహించాల్సిన సర్పంచ్ మరియుకార్యదర్శి ఈ విధంగా మాట్లాడడం ఏ విధంగా సమంజసమని మా గోడు ఎవరికి చెప్పుకోవాలో తెలియడం లేదని ఉన్నతాధికారులైన దృష్టి సారించి ఈ సమస్యకు పరిష్కారం చూపాలని కోరుతున్నామని ప్రజలు అంటున్నారు.

**సర్పంచ్ మరియు కార్యదర్శి తీరుపై ప్రజల నిరసన**

పంచాయితీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్న రజిత ప్రజలతో ప్రవర్తించిన తీరు పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పరిశుభ్రత తాగునీరు అందించాలని విధిపాలన అమర్చాలని అడగడం తో మీరు విలేకరులకు చెప్తే మీ పనులు చేస్తారా వాళ్లకు ఎందుకు చెప్పారంటూ మహిళలపై దురుసుగా మాట్లాడినట్లు మహిళలు తెలిపారు. కార్యదర్శి పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని అంటున్నారు. స్థానిక సర్పంచ్ ఒక మహిళ అయి ఉండి కూడా ఈ విధంగా మాట్లాడడం సర్పంచ్ భర్త కలగచేసుకుని నా ఇష్టం వచ్చినట్టు చేస్తాను మీరు ఏం చేసుకుంటారు చేసుకోండి అంటూ మీ గ్రామాన్ని అభివృద్ధి చేయను అంటూ బాహటంగా చెప్పడం ఎంతవరకు సమంజసం అని ప్రజలు అంటున్నారు. గెలిచిన తర్వాత ఓట్లు వేసినా వేయకపోయినా అభివృద్ధి చేయడంలో సౌకర్యాలు కల్పించడం ముందు ఉండాల్సింది పోయి బాధ్యతారాహిత్యంగా మాట్లాడడం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కార్యదర్శి మరియు సర్పంచు తీరు మార్చుకొని ఇప్పటికైనా పంచాయతీలోని గ్రామాల అభివృద్ధికి సహకరించాలని ప్రజలు అంటున్నారు. కనీస వసతులైన త్రాగునీరు వీధి దీపాలను ఏర్పాటు చేయడం పారిశుద్ధ కార్యక్రమాలను నిరంతరం చేయాలని ఆదేశాలు ఉన్నప్పటికీ పట్టించుకోవడం లేదని వీధి దీపాలు లేక రాత్రి వేళల్లో బయటకు వెళ్లడానికి ప్రజలు జంకుతున్నారని పాములు తేళ్ల భయంతో ఆందోళన చెందుతున్నామని ప్రజలంటున్నారు. చెన్నాపూర్‌లో త్రాగునీరు రాక సమీప వాగులో నుండి నీటిని తెచ్చుకొని అవసరాలు తీర్చుకుంటున్నామని సుమారు 20 కుటుంబాలు ఈ గ్రామంలో నివసిస్తున్నామని ఏ సౌకర్యము మా గ్రామానికి అందదం. చెత్త సేకరణ జరిగిన దాఖలాలు మా గ్రామంలో లేవని ఒక్కసారి కూడా ట్రాక్టరు గ్రామంలో ఇప్పటికి చెత్త సేకరణ చేయలేదని ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని ప్రజలు అంటున్నట్లుగా తెలుస్తోంది

## రాజ్యాంగాన్ని అవమానిస్తే సహించేది లేదు : మహర్ సంఘం



**కెరమెరి, సెప్టెంబర్ 17(జనంసాక్షి)** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ను, భారత రాజ్యాంగాన్ని అవమానిస్తూ సామాజిక మాధ్యమాల్లో అసత్య పోస్టులు పెడుతున్న హమారా ప్రసాద్ పై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని మహర్ సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. కులాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ఆయన వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ గురువారం నాడు కెరమెరి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. అంబేద్కర్‌ను కించపరుస్తూ రాసిన వివాదాస్పద పుస్తకాన్ని వెంటనే నిలిపివేయాలని, మార్కెట్ నుండి తొలగించాలని ఈ సందర్భంగా కోరారు. రాజ్యాంగాన్ని అవమానిస్తే మహర్ సంఘం సహించబోదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహర్ సంఘం నాయకులు, యువకులు, దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అసంక్రమిత వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ సుధాకర్ నాయక్



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 17, (జనంసాక్షి)** అసంక్రమిత వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ సుధాకర్ నాయక్ అన్నారు. గురువారం బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అసంక్రమిత వ్యాధుల విభాగములో కిశోర బాల బాలికల స్నేహ పూర్వక ఆరోగ్య క్లినిక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం ఆఫీసర్ మాట్లాడుతూ అసంక్రమిత వ్యాధుల కిశోర బాల బాలికల స్నేహ పూర్వక ఆరోగ్య క్లినిక్ లో 10 నుండి 19 సంవత్సరాల వయస్సు గల బాల బాలికలు కౌన్సిలింగ్, చికిత్సలు, ఎన్సీడి విభాగంలోకి వస్తాయని తెలిపారు. పిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ అంబాల సిద్ధార్థ బాల బాలికలకు కౌన్సిలింగ్ ఇస్తారని వివరించారు. అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, బాల బాలికల తల్లిదండ్రులు ఈ క్లినిక్ ను ఉపయోగించుకోవాలని, ఆరోగ్యవంతమైన యువ భారతావని సాకారం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రవి, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సిద్ధార్థ్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పుట్ట సత్తయ్య, సబ్ యూనిట్ ఆఫీసర్ పి శ్రీనివాస్, ఆర్బీఎస్కే ఫార్మసీ ఆఫీసర్ సంతోష్, రమేష్, మౌలాలి, మురళి, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాటారంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవము నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు

### కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తెప్పల దేవేందర్ రెడ్డి



**కాటారం సెప్టెంబర్ 17( జనం సాక్షి ):** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం కావడంతో ఒక చారిత్రాత్మక అధ్యాయం ముగిసి, ప్రజాస్వామ్య పాలనకు కొత్త అధ్యాయం ప్రారంభమైంది. ఈ చారిత్రాత్మక మార్పు వెనుక ఎంతోమంది పోరాట యోధుల త్యాగాలు, ప్రజల పోరాటాలు ఉన్నాయి. తెలంగాణ అంటే ఆత్మగౌరవానికి ప్రతీక.నాటి పోరాటంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల స్వేచ్ఛ కోసం పోరాడిన ప్రతి ఒక్క వీరుడిని ఈ సందర్భంగా మనం స్మరించుకోవాలి. వారి త్యాగాల వల్లనే మనం ఈ రోజు స్వేచ్ఛా వాతావరణంలో జీవిస్తున్నాం.స్వేచ్ఛ కోసం పోరాడిన వారి త్యాగాలను మరచిపోకూడదువారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మన బాధ్యత."ఈ పవిత్రమైన రోజున తెలంగాణ కోసం పోరాడిన అమరవీరులందరికీ ఘన నివాళు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఐజజ వైస్ ప్రెసిడెంట్ గద్దె సమ్మిరెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి పంతకాని సమ్మయ్య, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు డాక్టర్ అంగోత్ సుగుణ,ఐజజ ప్రధాన కార్యదర్శి కుంభం సప్నరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పంతకాని తిరుమల, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చిన్నాల బ్రహ్మ రెడ్డి, ాావీజ డైరెక్టర్ పిల్లమరి రమేష్, మంథని నియోజకవర్గ యూత్ అధ్యక్షులు చీమల సందీప్, మండల మహిళా అధ్యక్షురాలు జాడి మహేశ్వరి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు అజ్మీర కిషన్ నాయక్,కాటారం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టూరి మహేష్ గౌడ్, కుంభం రమేష్ రెడ్డి,కాళేశ్వరం టెంపుల్ డైరెక్టర్ బీసుల నరసయ్య, బొడ్డు మల్లయ్య, పాగే సురేష్, పాలరపు వెంకటస్వామి,అజ్మీర రఘురాం నాయక్, కామెడీ వెంకటరెడ్డి, తెప్పెల ప్రభాకర్,పసుల మొగిలి, కంకణాల రఘు, మొగలి రాజ్ కుమార్ యాదవ్,తెప్పల నరేష్, గోనే మహేష్, జాడి రాజేష్,మంత్రి ప్రభాకర్ తదితరులు మరియు కాటారం మండల సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనతో రాష్ట్రం అభివృద్ధి

### మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్




**స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 17 ( జనం సాక్షి ) :**ప్రజాపాలనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తు న్నారని మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్ అన్నారు. స్టేషన్ ఘన్పూర్ పట్టణ కేంద్రం లోని మున్సిపాలిటీ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భం గా మున్సిపల్ కమిషనర్ తాటికొండ వినయ్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల దశాబ్దాల నిరంకుశ పాలన నుంచి విముక్తి కి, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు సెప్టెంబర్ 17వ తేదీ నిదర్శనమని పేర్కొన్నారు. సాయుధ పోరాట యోధుల వీరోచిత త్యాగాలు, అమరవీరుల బలిదానాల పునాదులపైనే నేడు తెలంగాణలో ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతోందని అన్నారు. గత పాలకుల హయాంలో ప్రజల గొంతుకలను అణచి వేసే ప్రయత్నాలు జరిగాయని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజలకుచేరువగా ప్రజాపాల న అందిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నీల రాజమ్మ గట్టయ్య, మున్సిపల్ కమిషనర్ బి రాధా కృష్ణ, కౌన్సిలర్లు బొల్లు లక్ష్మీ, సంపత్ రాజ్, గుర్రం హరినాథ్, పొన్న రాజేష్, మధు, కృష్ణవేణి, అనూష, హైమా, కో ఆప్షన్ సభ్యులు గన్ను నరసింహులు, రహమత్ ఉన్నిస బేగం, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అంబాటి కిషన్ రాజ్, మేనేజర్ సత్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ చుక్క లింగయ్య, సీనియర్ అకౌంటెంట్ నితిన్, జూనియర్ అసిస్టెంట్ బి శ్రీనివాస్, గట్టు మంజుల,ఏ సుమలత, సందీప్, మధు,లత,వార్డ్ ఆఫీసర్ బేతయ్య, అంగన్వాడి టీచర్లు, మహిళా సంఘం లీడర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలను కాపాడండి ఆడపిల్లలను చదివించండి

### మాసోత్సవం శ్రీమంతాల కార్యక్రమం




**మహా ముత్తారం సెప్టెంబర్ 17 (జనం సాక్షి)**యామన్పల్లి గ్రామంలో పోషణ మహిళ సాధికారత,హెల్ప్ లైన్ నెంబర్ లు, బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గురువారంమండలంలోని యామన్ పల్లి గ్రామంలో జిల్లా సంక్షేమ అధికారిణి గారి సూచనలతో, సూపర్‌వైజర్ నాగరాణి గారి ఆధ్వర్యంలో ఐఎజుఔ ద్వారా బాలికలు, మహిళలు మరియు చిన్నారుల పోషణ, ఆరోగ్యం, విద్య, భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిడిపిఓ రాధిక గ్రామ సర్పంచ్ అట్టెం రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగాసూపర్వైజర్ నాగరాణి మాట్లాడుతూ పోషణ మాసం గురించి పోషకాహారాల గురించి వివరించారు. సిడిపిఓ రాధిక మాట్లాడుతూ మహిళలు, బాలికల ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు చిన్ననాటి నుంచే పౌష్టికాహారం అందించడం ఎంతో అవసరమన్నారు. పోషకాహార లోపం, రక్తహీనత వంటి సమస్యలను నివారించేందుకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.జెండర్ స్పెషలిస్ట్ అనూష ఆడపిల్లలను కాపాడండి చదివించండి బేటీ బచావోబేటీ పడవో గురించి, సుకన్య సమృద్ధి యోజన పథకం గురించి మరియు ాజాుచీణ ఆక్ట్ గురించి వివరించారు.మిషన్ కోఆర్డినేటర్ క్రిష్ణ మాట్లాడుతూ అంగన్‌వాడి కేంద్రాలు పోషకాహారం అందించే కేంద్రాలుగా మాత్రమే కాకుండా బాలికల ఆరోగ్యం, హక్కులు, విద్య, భద్రత మరియు సాధికారతకు మార్గదర్శక కేంద్రాలుగా పనిచేయాలని అన్నారు.1098,181 మరియు 14567 హెల్ప్ లైన్ నెంబర్ ల గురించి వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అంగన్‌వాడీ సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. బాలికల ఆరోగ్యం, విద్య, భద్రతతో పాటు బాల్యవివాహాల నివారణకు గ్రామస్థాయిలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు.గ్రామ సర్పంచ్ కట్టేం రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ కార్యక్రమాలు వినియోగించుకోవాలి అని,అంగన్వాడీ లు పోషకాహారం కి బలమైన పునాది అని తెలిపారుఈ కార్యక్రమంలోసురేష్, జెండర్ స్పెషలిస్టు మమత, అంగన్‌వాడీ టీచర్లు, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు ,గ్రామ ప్రజలు, గర్భిణీలు, బాలింతలు మరియు బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధికి చేయూత.. వృద్ధులకు భరోసా

### వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కందుకూరి పూజ




**వరంగల్ మండలం, సెప్టెంబర్ 17 (జనం సాక్షి)**కాశీబుగ్గ లోని స్వశక్తి సధన్‌ను గురువారం న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కందుకూరి పూజ సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ ఆశ్రయం పొందుతున్న వారితో మాట్లాడి, వారి సమస్యలు, అవసరాలు, అందుతున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. వారి సంక్షేమానికి సంబంధించిన అంశాలను అడిగి తెలుసుకుని, అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు.దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన "టైలరింగ్ శిక్షణ" పూర్తి చేసిన వారికి టైలరింగ్ శిక్షణ ధ్రువపత్రాలను అందజేశారు. వృద్ధులకు అందుతున్న ఆహారం, వసతులు, ఆరోగ్య సంరక్షణ, ఇతర సౌకర్యాలను పరిశీలించారు. వృద్ధులతో కొంత సమయం గడిపి, వారి అవసరాలను తెలుసుకున్నారు. వృద్ధుల పట్ల ఆప్యాయత, గౌరవంతో వ్యవహరించాలని, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు.ఆనంద ఆశ్రమం నిర్వహణ, వృద్ధులకు అందిస్తున్న సేవల వివరాలను ఈటెల సమ్మయ్య న్యాయమూర్తికి వివరించారు.ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ కౌన్సెల్ పి. శ్రీనివాసరావు, దుర్గా భాయ్ మహిళా శిశు వికాస కేంద్రం డిస్ట్రిక్ట్ మేనేజర్ పి.జయశ్రీ, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జెండా ఎగరేసిన సర్పంచ్ నల్లబోయిన ఆదిలక్ష్మి



**నూగూర్ వెంకటాపురం సెప్టెంబర్ 17(జనం సాక్షి ):-** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని బర్లగూడెం గ్రామ పంచాయతీలో తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ నల్లబోయిన ఆదిలక్ష్మి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జెండా వందనం చేసి, అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఆదిలక్ష్మి మాట్లాడుతూ, సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛ లభించిన చారిత్రాత్మక దినమని అన్నారు.నిజాం నిరంకుశ పాలనను వ్యతిరేకిస్తూ పోరాడి అమరులైన త్యాగధనులను స్మరించుకోవాల్సిన రోజని అన్నారు. గ్రామ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

# ఏఎంఆర్ ఆధ్వర్యంలో మహా అన్నదానం

### వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి



**మల్హర్, సెప్టెంబర్ 17( జనం సాక్షి)**మండల కేంద్రమైన తాడిచెర్లలో ఓ సి పి వన్ బొగ్గు వెలికితీస్తున్న ఏఎంఆర్ కంపెనీ ప్రాంగణంలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కోల్ బ్లాక్ -1 వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అందరూ భక్తి శ్రద్ధలతో గణపతి నవరాత్రుల ఉత్సవాలు జరుపుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెన్కో సిఇ ప్రకాష్ కుటుంబ సమేతంగా రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్, కంపెనీ మైన్ మేనేజర్ శ్రీనివాస్, సేఫ్టీ ఆఫీసర్ సురేష్ బాబు, హెచ్ఆర్ డీజీఎం రమేష్ బాబు,అధికారులు,అధిక సంఖ్యలో భక్తులు, కార్మికులు పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాలలో ప్రజా పాలన దినోత్సవం



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 17, (జనంసాక్షి)** బెల్లంపల్లి ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాలలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆవునూరి అంజయ్య తొలుత మువ్వన్నెల జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశ రాష్ట్రాల సమాఖ్యలో విలీనం చేయడంలో సర్దార్ వల్లభభాయ్ పటేల్ పోషించిన పాత్ర అత్యంత ప్రశంసనీయమని అన్నారు. దేశ సమగ్రత, ఐక్యతను కాపాడటంలో సర్దార్ పటేల్ చూపిన దృఢ సంకల్పం, నాయకత్వం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రత కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుత పౌరులుగా వ్యవహరించాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల చరిత్ర అధ్యాపకుడు మల్లెల చంద్రయ్య మాట్లాడుతూ సర్దార్ వల్లభభాయ్ పటేల్ కాలంలో నెలకొన్న సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులను విద్యార్థులకు వివరించారు. సర్దార్ పటేల్ ఆశయాలు, ఆదర్శాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకుని, ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో కష్టపడి చదువుకుని ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. దేశ చరిత్ర, ప్రజాస్వామ్య విలువలు, జాతీయ సమైక్యతపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేలా నిర్వహించిన ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది. అనంతరం ఈటీవీ--ఈనాడు సౌజన్యంతో నిర్వహించిన "సమాజంపై ఎల్‌నినో ప్రభావం" అనే వ్యాసరచన పోటీలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రథమ బహుమతి బి స్పందన, ద్వితీయ బహుమతి డి శివాని, తృతీయ బహుమతి ఎం శాన్వి అందుకున్నారు. విజేతలను కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సీనియర్ లెక్చరర్ కృష్ణవేణి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సోమయ్య, అధ్యాపకులు గురుపాదం, కరుణాకర్, లక్ష్మణ్, విమల్ కుమార్, తిరుమలదేవి, రాజేష్, డాక్టర్ ఉపేందర్, ప్రవళిక, ఓఎల్ లక్ష్మణ్, బేబీ, శ్రావణి, మౌనిక, నవీన్, నరేష్, హబీబ్, రాము, సరూప, శారద, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజలకు ముమ్మాటికీ విద్రోహ దినమే




**బెల్లంపల్లి, సెప్టెంబర్ 17, (జనంసాక్షి)** సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజలకు ముమ్మాటికీ విద్రోహ దినమే అని పిడీఎస్యూ అన్నారు. గురువారం బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో పిడీఎస్యూ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పిడీఎస్యూ జిల్లా అధ్యక్షుడు రెడ్డి చరణ్, పివైఎల్ రాష్ట్ర నాయకుడు మనోహర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 అనేది తెలంగాణ ప్రజలకు విలీనమో, విమోచనమో, విముక్తినో కాదని ముమ్మాటికి విద్రోహ దినమే అని అన్నారు. అధికారంలో ఉన్న ప్రభుత్వ పాలకవర్గాలు సెప్టెంబర్ 17ను విమోచనమని, విలీనమని, విముక్తి అని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవమని వక్రీకరించే ప్రయత్నాలను పిడీఎస్యూ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. చారిత్రక వాస్తవాలను వక్రీకరించి, ప్రజా పోరాటాల చరిత్రను తమ రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా మార్చడం సరికాదని అన్నారు. తెలంగాణ ప్రజల చారిత్రక పోరాటాలను, ముఖ్యంగా రైతాంగ పోరాటాన్ని, విద్యార్థులు, యువతకు వాస్తవ చరిత్రను పరిచయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. ప్రజల పోరాటాలను పక్కనపెట్టి సెప్టెంబర్ 17ను ఏకపక్షంగా విముక్తి, విలీనమని, విమోచనమని, ప్రజాపాల దినోత్సవం అని ప్రచారం చేయడం చరిత్రను వక్రీకరించడమే అన్నారు. సెప్టెంబర్ 17న జరిగిన పరిణామాలను సమగ్ర చారిత్రక దృష్టితో పరిశీలించాలని, తెలంగాణ ప్రజల పోరాటాలు, త్యాగాలు, అనంతర పరిణామాలను ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు చరిత్రను విమర్శనాత్మకంగా అధ్యయనం చేసి, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, సమానత్వం కోసం పోరాట స్ఫూర్తిని కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిడీఎస్యూ సహాయ కార్యదర్శి రాహుల్, డివిజన్ నాయకులు చరణ్, ఆంజనేయులు, శ్రీకర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# నెక్కొండ చెరువు దగ్గర అభివృద్ధి పనులు చేపట్టాలని

## ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేసిన నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్



**నెక్కొండ సెప్టెంబర్ 17 (జనం సాక్షి ):** నెక్కొండ మండల కేంద్రంలోని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో కలిసి , నెక్కొండ చెరువు వద్ద మహిళలు బతుకమ్మ ఆడుకొనుటకు అనువుగా ఉండే విధంగా పూర్తిస్థాయిలో బతుకమ్మ ఆట స్థలంలో సి సి, చెరువు మత్తడి దగ్గర గైడ్వాల్ ల నిర్మాణం, మెట్లు,మత్తడి కింద సిసి ప్లాట్ ఫామ్స్ , మరియు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు తో పాటు చెరువు కట్ట మీదికి వెళ్ళుటకు పైపు కల్వర్టు నిర్మాణం (పత్తిపాక రోడ్డు)లను బతుకమ్మ పండుగ లోపు పూర్తి చేయాలని నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, చేసిన విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి, బతుకమ్మ పండుగ లోపు పూర్తి స్థాయిలో నెక్కొండ చెరువు దగ్గర అభివృద్ధి పనులు చేస్తానని హామీ ఇవ్వడంతో పాటు , పనులు త్వరలో ప్రారంభమవుతాయని తెలియజేశారు. ఈ సందర్భంగా నెక్కొండ చెరువు దగ్గర బతుకమ్మ ఆట స్థలం అభివృద్ధికి హామీ ఇచ్చిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి నెక్కొండ సర్పంచ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, సొసైటీ డైరెక్టర్ కొల్లి వెంకటసుబ్బారెడ్డి, కాంగ్రెస్ నాయకులు మూసిన శ్రీనివాస్, పడాల రవి తదితరులు పాల్గొన్నారు.

# కెరమెరిలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం



**కెరమెరి, సెప్టెంబర్ 17(జనంసాక్షి)** కెరమెరి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ అంజాద్ పాషా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అందించడమే ప్రజా పాలన లక్ష్యమన్నారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీ కార్యాలయాలలో కూడా ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఆయా కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి, ప్రజా పాలన ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమాల్లో మండల అధికారులు, సిబ్బంది, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం




**శ్రీరాంపూర్(జనంసాక్షి):** శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి జీఎం కార్యాలయంలో ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొనగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం సహకారంతో సింగరేణి అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, తాడిచర్ల 2, మణుగూరు డిప్ సైడ్2 బ్లాక్ సాధించుకోవటం జరిగింది అన్నారు. ఈ రెండు బ్లాకులతో సంస్థకు కోట్లాది రూపాయల ఆదాయంతో పాటు కొత్తగా వేలది మందికి ఉద్యోగ అవకాశాలు దక్కనున్నాయి అని తెలిపారు. కోయగూడెం, సత్తుపల్లి బ్లాక్ 2 తో పాటు సింగరేణి ప్రాంతంలోని ఇతర బ్లాకులు సైతం ప్రభుత్వ సహకారంతో సింగరేణి దక్కించుకునే అవకాశం ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టూ జీఎం కృష్ణ ప్రసాద్, గుర్తింపు సంఘం బ్రాంచి సెక్రటరీ బాజీ సైదా, సీఎంఓఏఐ ప్రతినిధి పద్మ, ఏజీఎం ఫైనాన్స్ శ్రీధర్, డీజీఎంలు ఎస్. అనిల్ కుమార్, రాజన్న, హరినారాయణ, ఆర్కే గ్రూప్ ఏజెంట్ శ్రీధర్, సివిల్ హెచ్ఓడీ రవికుమార్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ హనుమాన్ గౌడ్ , డీవై పీఎం క్రాంతి, ఇతర అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## మోదీ జన్మదినోత్సవం సందర్భంగా

# మొక్కలు నాటిన బీజేపీ మండల అధ్యక్షుడు



**శాయంపేట ,సెప్టెంబర్ 17 (జనం సాక్షి)** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినోత్సవం సందర్భంగా మండల అధ్యక్షులు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో శాయంపేట మండల తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నరహరిశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా శాయంపేట మండలంలో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టామని తెలిపారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. పర్యావరణ పరిరక్షణతోనే భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించగలమని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సేవాభావాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని నరహరిశెట్టి రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాయరాకుల మొగిలి, కార్మిక విభాగం జిల్లా కన్వీనర్ ఉప్పు రాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ కానుగుల నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి భూతం తిరుపతి, సీనియర్ నాయకులు బూర ఈశ్వరయ్య, బాసని విద్యాసాగర్, వనం దేవరాజు, పాల్గొన్నారు .

# వక్ఫ్ భూముల సర్వేకు అడ్డంకులు

## దర్గా కమిటీ సభ్యుల వెల్లడి



**ఖిలా వరంగల్ మండలం, సెప్టెంబర్ 17(జనం సాక్షి)**వరంగల్‌లోని బిక్కన్ దర్వేష్ రహ్మతుల్లా అలై దర్గా భూములకు సంబంధించి నిర్వహిస్తున్న సర్వేను కొందరు అడ్డుకున్నారని దర్గా కమిటీ సభ్యులు ఆరోపించారు.సర్వే నంబర్లు 273,274,275,276లోని సుమారు 15 ఎకరాల 5 గుంటల భూమి దర్గా వక్ఫ్ భూమిగా ఉన్నట్లు రికార్డుల ఆధారంగా స్పష్టమవుతోందని వారు తెలిపారు.సర్వే నిర్వహించేందుకు వచ్చిన అధికారులు,దర్గా కమిటీ సభ్యులతో కొందరు వాగ్వాదానికి దిగడమే కాకుండా దాడికి ప్రయత్నించారని ఆరోపించారు.వక్ఫ్ భూమిని ఆక్రమణల నుంచి రక్షించాలని గతంలోనే కలెక్టర్,రెవెన్యూ,పోలీస్ అధికారులకు పలుమార్లు వినతిపత్రాలు అందజేశామని కమిటీ సభ్యులు తెలిపారు.అయితే సర్వే ప్రక్రియను కొందరు అడ్డుకుంటున్నారని పేర్కొన్నారు.ఈ క్రమంలో దర్గా కమిటీ సభ్యుడు మహమ్మద్ అలీపై దాడికి ప్రయత్నించగా,అక్కడ మీడియా ప్రతినిధులు ఉండటంతో ఆయన అక్కడి నుంచి తప్పించుకున్నారని తెలిపారు.వక్ఫ్ భూమిపై సమగ్ర సర్వే నిర్వహించి,పూర్తి వివరాలను వక్ఫ్ బోర్డుకు సమర్పించి భూమిని కాపాడేందుకు అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులు కోరారు.సర్వేను అడ్డుకోవడం,అధికారులతో గొడవకు దిగడం,దర్గా కమిటీ సభ్యులపై దాడికి ప్రయత్నించడం సరికాదని పేర్కొంటూ సంబంధిత అధికారులు,పోలీస్ ఇన్‌స్పెక్టర్ జోక్యం చేసుకుని సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో దర్గా కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ రఫీ పాషా,ఉపాధ్యక్షుడు మహమ్మద్ మాస్టూక్,కోశాధికారి మహమ్మద్ జైనుల్ అబిద్దీన్,సంయుక్త కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ పాషా,మహమ్మద్ అలీ,మహమ్మద్ అజాజ్,మిర్జా యూసుఫ్ బేగ్,ఇనాయతుల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# తండాలను గ్రామపంచాయతీలుగా చేసిన ఘనత కేసీఆర్‌దే

## మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ మాలోతు రమేష్ నాయక్




**స్టేషన్ ఘన్‌పూర్,సెప్టెంబర్ 17 ( జనం సాక్షి ) :**తండాలను గ్రామపంచాయతీలుగా చేసిన ఘనత కేసీఆర్ దే అని, తండాలను గ్రామపంచాయతీలుగా చేయడం వల్లనే అభివృద్ధి చెందాయని బీఆర్ఎస్ పార్టీ చిల్పూర్ మండల ఇన్చార్జి, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ మాలోతు రమేష్ నాయక్ అన్నారు.తండాలకు గ్రామపంచాయతీ హోదా కల్పించిన కేసీఆర్‌కు కృతజ్ఞతగా చిల్పూర్ మండలంలోని గార్లగడ్డ తండా, లింగంపల్లి దేవోజీ తండా, తీగల తండా గ్రామాల్లో కేసీఆర్ చిత్రపటానికి మాలోత్ రమేష్ నాయక్ పాలాభిషేకం చేశారు. ఈ సంద ర్భంగా రమేష్ నాయక్ మాట్లాడుతూ కేసీఆర్ పాలనలోనే తండాలు అభివృద్ధిలో ముందున్నా యని అన్నారు. గిరిజన బిడ్డలకు విద్య, ఉద్యోగా ల్లో మరిన్ని అవకాశాలు కల్పించేందుకు గిరిజన రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచిన గిరిజన బంధువు కేసీఆర్ అని అన్నారు. 3,146 తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చడం,పోడు భూముల హక్కులుకల్పించడం,విద్య, ఉపాధి, పారిశ్రామిక ప్రోత్సాహం అందించ డం,గిరిజన బిడ్డలు ఆత్మగౌరవంతో జీవించాలనే ఉద్దేశంతో ఆత్మగౌరవ భవనాల నిర్మాణం చేశారని అన్నారు.గిరిజనుల సమగ్ర అభివృద్ధి, ఆత్మగౌరవ మే లక్ష్యంగా అనేక సంక్షేమ కార్యక్రమాలను చేప ట్టిన నాయకుడు కేసీఆర్ అని అన్నారు. ఈ కార్య క్రమంలో మార్కెట్ మాజీ డైరెక్టర్ బత్తుల రాజన్ బాబు, భూక్యా గోపాల్ నాయక్, లింగంపల్లి సర్పంచ్ భూక్యా సునీత లాలు, కొండాపూర్ సర్పంచ్ గుగులోత్ దేవేందర్ నాయక్, ఉప సర్పం చ్ రాజు రాధిక, రమేష్, రాజేందర్, రచ్చ రవి, ఎల్లయ్య, శంకర్ నాయక్, బాలరాజు, మాటూరి శ్రీను, కొండ కనకయ్య, లకావత్ బాగ్యు, సంపత్, తిరుపతి, ఉప్పు, వెంకన్న, లింగన్న, వెంకటేష్, భూక్య విజయ్ నాయక్,వెంకటేష్,రవి, సుధాకర్, రాజు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17 విమోచన కాదు.. విలీనం కాదు.. ముమ్మాటికీ విద్రోహమే

## సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండల వెంకన్న పిలుపు




**మహబూబాబాద్, సెప్టెంబర్ 17(జనం సాక్షి):** సెప్టెంబర్ 17 విమోచన కాదు విముక్తి కాదు విలీనము కాదు ముమ్మాటికి విద్రోహ దినమే నని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మండల వెంకన్న పిలుపునిచ్చారు మహబూబాబాద్ పట్టణంలోని బట్టు అంజయ్య స్మారక భవనంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 విమోచన కాదు.. విలీనం కాదు.. ముమ్మాటికి విద్రోహమే అనే అంశంపై సదస్సు నిర్వహించారు. సదస్సుకు పార్టీ జిల్లా నాయకులు కామ్రేడ్ సూర్యం అధ్యక్షత వహించారు.సదస్సుకు ముఖ్య అతిథిగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మండల వెంకన్న హాజరై మాట్లాడుతూ సెప్టెంబర్ 17కు సంబంధించిన చారిత్రక పరిణామాలను ప్రజలు వాస్తవిక దృక్పథంతో అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు. నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాలచరిత్రను రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరించకుండా, అప్పటి సామాజిక, రాజకీయ పరిణామాలను సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు.అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ గౌని ఐలయ్య మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల పోరాట చరిత్రను, రైతాంగ ఉద్యమాల పాత్రను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా పోరాటాల చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలను వ్యతిరేకించాలని, చారిత్రక వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నాయకులు సెప్టెంబర్ 17 చారిత్రక నేపథ్యంపై తమ అభిప్రాయాలను వెల్లడిస్తూ, ప్రజా ఉద్యమాల చరిత్రను అధ్యయనం చేసి వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని కోరారు.ఈ సదస్సులో అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జడ సత్యనారాయణ గుజ్జు దేవేందర్ నాయకులు పార్టీ జిల్లా నాయకులు కామ్రేడ్ హలావత్ లింగన్న ఎస్ పుల్లయ్య శ్రీశైలం జి సక్రు ఐఎఫ్టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పర్వత కోటేశ్ శివారపు శ్రీధర్ పి వై ఎల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సోమ పాపయ్య బట్టు చైతన్య పిడిఎస్యు జిల్లా కార్యదర్శి బట్టు చైతన్య పిఓడబ్ల్యు నాయకులు ఊకె పద్మ గుజ్జు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



## ఎస్జిఎఫ్ఐ మండల స్థాయి క్రీడాపోటీలు



**వెంకటాపూర్(రామప్ప) సెప్టెంబర్17(జనం సాక్షి):-**ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లక్ష్మీదేవిపేట లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్జిఎఫ్ఐ) మండల స్థాయి అండర్ ఫోర్టీన్,అండర్ సెవెంటీన్ బాలబాలికలకు కబడ్డీ,వాలీబాల్,కోకో ఆటల పోటీలు నిర్వహించి జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరిగింది.ఈ సెలక్షన్స్ అంగరంగ వైభవంగా జరిగాయి.పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండి సురేష్ అధ్యక్షతన మరియు వ్యాయామ ఉపాధ్యాయురాలు రాయబారపు దీప్తి నిర్వహణలో ఏర్పాటు చేసిన క్రీడల ప్రారంభ సమావేశానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ బొమ్మకంటి వంశావతి రమేష్ హాజరయ్యారు. వెంకటాపూర్,పాలంపేట, లక్ష్మీదేవి పేట,జవహర్ నగర్,నర్సాపూర్ ,బూర్గుపేట , నారాయణపూర్, వెంకటాపూర్ మైనార్టీ కాలేజి, కస్తూరిబాయి జవహర్ నగర్ మరియు యంజెపి వెంకటాపూర్ పాఠశాలల నుండి సుమారుగా మూడువందల మంది విద్యార్థులు హాజరయ్యారు.కార్యక్రమానికి హాజరైన వారందరికి సర్పంచ్ బొమ్మకంటి వంశావతి రమేష్ భోజనాలు,మంచినీటి వసతి ఏర్పాట్లు చేసి పూర్తి స్థాయిలో సహకరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడల్లో లక్ష్మీదేవిపేట గ్రామం నుండి జాతీయ స్థాయికి వెళ్ళిన విద్యార్థులు కూడా ఉన్నారు.కాబట్టి మీలో ఎవరు ప్రతిభ కనబరిచినా జాతీయ స్థాయిలో అడుగు పెట్టినా కూడా మీకు అండగా ఉండి ఏ ఖర్చులైనా నేను భరిస్తాను అంటూ విద్యార్థులకు భరోస కల్పించారు.ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ అడిగిన వెంటనే భోజనం సౌకర్యాలు ఏర్పాటు చేసినందుకు పాఠశాల పక్షాన సర్పంచ్ కి ధన్యవాదాలు తెలియజేశారు.వివిధ పాఠశాలల నుండి వ్యాయామ ఉపాధ్యాయులు బల్గూరి వేణు రవీందర్,శరత్,కార్తీక్,భాస్కర్, కుమార్,తాడిచెర్ల రవి,సుజాత, ప్రత్యూష,రాయబారపు దీప్తి, సీనియర్ జాతీయ స్థాయి క్రీడాకారుడు కట్టెకోళ్ళ వెంకటేష్ మరియు స్థానిక ఉభయ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


## గ్రామ అభివృద్ధిపై కలెక్టర్‌కు సర్పంచ్ జోగేశ్వర్ వినతి



**దేవరుప్పుల, సెప్టెంబర్ 17 (జనం సాక్షి):** జనగామ జిల్లా దేవరుప్పుల మండలం చిన్నమడూరు గ్రామ సర్పంచ్ మైదం జోగేశ్వర్ గురువారం జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చిన్నమడూరు గ్రామంలో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, గ్రామంలో నెలకొన్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు..ఈ సందర్భంగా గ్రామ సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాలపై కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సానుకూలంగా స్పందించినట్లు సర్పంచ్ జోగేశ్వర్ తెలిపారు.

## కోతులను తరిమేందుకు ఎలుగుబంటి వేషధారణ

### కట్టయ్యపల్లెలో కోతులు పరార్



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 17 ( జనం సాక్షి):** కోతులను తరిమేందుకు ఎలుగుబంటి వేషధారణ కలిగిన డ్రెస్ ను వేసుకొని ఓ యువకుడు తిరుగుతున్నాడు. చెన్నారావుపేట గ్రామంలోని కట్టయ్య పల్లెలో కోతుల బెడద తీవ్రతరమైంది. అంతేకాక కొందరిని కోతులు మీద పడి కరుస్తున్నాయి. ఇళ్లలోని వస్తువులు చిందరవందరగా పడవేస్తున్నాయి. కోతుల బెడదను తట్టుకోలేక చెన్నారావుపేట గ్రామానికి చెందిన సిద్ద కుమారస్వామి తన సొంత డబ్బులతో రూ. 1500 వెచ్చించి ఎలుగుబంటి వేషధారణ కలిగిన డ్రెస్ ను కొనుగోలు చేసి తీసుకువచ్చాడు. ఆ డ్రెస్ ను పిట్టల శివ అనే యువకుడు వేసుకొని ఉదయం, సాయంత్రం కట్టయ్య పల్లెలో తిరుగుతున్నాడు. దీంతో కోతులు ఎలుగుబంటి వేషధారణలో ఉన్న అతన్ని చూసి పరుగులు పెడుతున్నాయి.

## పోషకాహారాలతోనే ఆరోగ్యవంతంగా ఉంటాం
### ఐసిడిఎస్ సూపర్ వైజర్ రాధ



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 17 ( జనం సాక్షి ):** పోషకాహారాలతోనే ఆరోగ్యవంతంగా ఉంటామని ఐసిడిఎస్ సూపర్ వైజర్ రాధ అన్నారు. గురువారం మండలంలోని అక్కల్ చెడ గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో పోషకాహార వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. పోషణ మాసం కార్యక్రమాన్ని పురస్కరించుకొని తల్లిపాల ప్రాముఖ్యత, పోషకాహారం తీసుకోవడం వల్ల కలిగే లాభాలపై గర్భిణీలు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అంగన్వాడి కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని చేపట్టారు. తదనంతరం చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు నూనె కవిత, కూనమల్ల స్వరూప, సరిత, ఆయాలు పెండ్యాల జ్యోతి, ఆగమ్మ, జ్యోతి, గ్రామైక్య సంఘం సభ్యులు, మహిళలు, బాలింతలు, గర్భిణీలు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుడి మండపం వద్ద చిన్నారులకు ఆటల పోటీలు



**శాయంపేట ,సెప్టెంబర్ 17 (జనం సాక్షి)** శాయంపేటలోని గాంధీ చౌక్ వద్ద ఆర్ఆర్ యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని మండపం వద్ద బుధవారం రాత్రి చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించారు. చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు బహుమతులను అందజేశామని ఆర్ ఆర్ యూత్ కమిటీ సభ్యులు తెలియజేశారు.

## గణేశుడిని దర్శించుకున్న జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్



**స్టేషన్ ఘన్‌పూర్,సెప్టెంబర్ 17 (జనం సాక్షి) :** స్టేషన్ ఘన్పూర్ పట్టణ కేంద్రంలోని శివునిపల్లి బ్యాంక్ ఆఫ్ బరోడా వద్ద ఉత్సవకమిటీ ఆధ్వర్యం లో ఏర్పాటుచేసిన వినాయక మండపాన్ని జనగా మ జిల్లా వెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్ సందర్శించి వినాయకుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. డిసిపి రాజమహేంద్ర నాయక్ కు ఉత్సవకమిటీ సభ్యులు ఘనస్వాగతం పలికారు. ఈ పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనగామ జిల్లా వెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్ హాజరై వినాయకుడిని దర్శించుకుని రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ లో, గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించడంలో పోలీసు శాఖ చేస్తున్న కృషిని కొనియాడారు. గణేష్ నిమజ్జనంసందర్భంగా ఎలాంటి అవాంఛనీ య సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కమిటీ సభ్యులకు డిసిపి పలు సూచ నలు చేశారు. డిజేల విషయంలో,ట్రాఫిక్ విషయం లో నిబంధనలు పాటించాలని కోరారు. అనంత రం డీసీపీ రాజమహేంద్ర నాయక్ అన్నదాన కార్య క్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఐ ఎస్ శ్రీనివాస్, ఎస్ఐ వినయ్ కుమార్, ఎస్ఐ మనీష,పోలీస్ సిబ్బంది,ఉత్సవకమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ ఫ్రీ ఇండియా - సేవ్ యూత్" నినాదంతో 4కే రన్



**హనుమకొండ ప్రతినిధి దామెర సెప్టెంబర్ 17 (జనం సాక్షి) :** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా దామెర మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో "డ్రగ్స్ ఫ్రీ ఇండియా -- సేవ్ యూత్" నినాదంతో 4కే రన్ నిర్వహించారు.దామెర క్రాస్‌లోని డిస్నీలాండ్ హైస్కూల్ నుంచి ఊరుగొండ వరకు నిర్వహించిన ఈ రన్‌ను ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ పెసర విజయ్ చందర్ రెడ్డి జాతీయ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే నరేంద్ర మోదీ జన్మదినం, విశ్వకర్మ జయంతి ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్, ఆత్మకూరు మండల అధ్యక్షులు ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు గురజాల శ్రీరామ్ రెడ్డి, ముత్యాల శ్రీనివాస్ గౌడ్, కోగిల్వాయి సర్పంచ్ చుక్క వనిత మహేందర్, పసరగొండ సర్పంచ్ కొట్టే శ్రీవాణి.రమేష్, తక్కలపాడు ఉప సర్పంచ్ బండారి ప్రభాకర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పున్నం వేణు, పెద్దపల్లి కిసాన్ మోర్చా జిల్లా ఇన్చార్జి వీసం రమణారెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ ముల్క ప్రసాద్, జిల్లా నాయకులు పిట్టల రమేష్, ఇర్సన్ల సదానందం, జిల్లా ఆర్టిఏ కన్వీనర్ యదులాపురం శ్రవణ్, ప్రదీప్ రెడ్డి డిస్నీలాండ్ స్కూల్ యాజమాన్య ప్రతినిధులు డి. రాకేష్, డి. దినేష్, తదితరులు పాల్గొన్నారు

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏదిరలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం



**నూగూర్ వెంకటాపురం సెప్టెంబర్ 17(జనం సాక్షి ):-** వెంకటాపురం మండలంలో ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏదిర నందు ఘనంగా జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎదర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో వైద్యాధికారి ఆశిష్ వైద్య సిబ్బందితో మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య సేవలు. సంక్షేమ కార్యక్రమాలు, ప్రజా ఆరోగ్య కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలనిఅన్నారు.వైద్య సిబ్బందికి,ఆశా కార్యకర్తలకు సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛ దాయకం అయినరోజు అని అన్నారు. అమర వీరులని స్మరించుకొని చిత్ర పటాలకి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ కోటిరెడ్డి ల్యాబ్ టెక్నీషియన్,హెల్త్ అసిస్టెంట్స్ మోహన్ కృష్ణ,భూపతి రావు,రాంబాబు,ఏ ఎన్ ఏమ్స్ వెంకటరమణ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం



**మహదేవపూర్: సెప్టెంబర్ 17 (జనంసాక్షి)** తెలంగాణ ప్రజా పాలన విలీనం దినోత్సవ సందర్భంగా మహదేవపూర్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కటకం అశోక్, పిఏసియస్ కార్యాలయంలో చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి. మండల పరిషత్ కార్యాలయంలోఎంపీడీవో. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ సత్యనారాయణ స్వామి. రాజ్ కార్యాలయంలో డిప్యూటీ ఇంజనీర్ సాయిలు. సిడిపిఓ కార్యాలయంలో అయిత రాధిక. ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలతో పాటు గ్రామపంచాయతీ కార్యాలయాల్లో జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ కార్యాలయాల్లో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నెక్కొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాష్



**నెక్కొండ, సెప్టెంబర్ 17 (జనం సాక్షి ):** నెక్కొండ మండల కేంద్రంలోని డిప్యూటీ డిఎండహెచ్ఓ డాక్టర్.ప్రకాష్ నెక్కొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో గురువారం రోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన సమావేశంలో "టీ డి వ్యాక్సిన్" 10 సంవత్సరముల నుండి 16 సంవత్సరముల లోపు పిల్లలందరికీ విధిగా స్కూళ్లలో ఈ వ్యాక్సిన్ ఇవ్వాల్సి ఉంటుందని వైద్య సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా 14 సంవత్సరముల ఆడపిల్లలందరికీ 'గర్భాశయముఖ ద్వార క్యాన్సర్' రాకుండా నిరోధించేటువంటి " హెచ్ పివి వ్యాక్సిన్" ను తప్పకుండా ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా శిశువులకు, గర్భిణీ స్త్రీలకు ఇవ్వవలసినటువంటి వ్యాధి నిరోధక టీకాల గురించి నటువంటి విషయం గురించి తెలియజేసినారు. సీజనబుల్ వ్యాధుల గురించి నటువంటి సమాచారము, గ్రామాల్లో ప్రజల ఆరోగ్యం గురించి వైద్య సిబ్బంది, తీసుకోవాల్సిన జాగ్రత్తలు సమావేశంలో చర్చించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ రహేల తన్వీర్ , డాక్టర్ సుమన్ పిహెచ్ఎన్ అన్న మేరీ హెచ్ ఎస్ . వరమ్మ , హెల్త్ అసిస్టెంట్ రవిచందర్ రెడ్డి, స్టాఫ్ నర్స్ నౌసిన్ , ఏఎన్ఎంలు సరిత, రజిత, నాగలక్ష్మి, యాకలక్ష్మీ, సరోజ, స్వప్న, మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## డీజే నిర్వాహకులు నిమజ్జనం సమయంలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి
### సీఐ వెంకటేశ్వర్లు



**మహదేవపూర్:సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** డీజే నిర్వాకులు వినాయక నిమజ్జనం సమయములో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా శాంతియుత వాతావరణం ఉండేలా సహకరించాలని డీజే నిర్వాహకులకు పోలీస్ కార్యాలయంలో సీఐ వెంకటేశ్వర్లు కౌన్సెలింగ్ నిర్వహించారు. గురువారం రోజున డీజే నిర్వాహకులకు మహదేవ సర్కిల్ కార్యాలయంలో సీఐ వెంకటేశ్వర్లు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సి ఐ మాట్లాడుతూ. జై జైలను నిబంధనలకు విరు ద్ధంగా అధిక శబ్దంతో వినియోగించరాదని నిమజ్జనం సమయంలో శాంతియుత వాతావరణం ఉండేలా సహకరించాలని పోలీసులు సూచనలు మరియు ప్రభుత్వం నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. కౌన్సిలింగ్ అనంతరం డీజే ఆపరేటర్లు నిర్వాహకులను మహదేవపూర్ తాసిల్దార్ సత్యనారాయణ స్వామి సమక్షంలో బైండోవర్ చేయడం జరిగింది.

## ప్రీ ప్రైమరీ పోస్టులకు మెరిట్‌కే ప్రాధాన్యత
### డీఈవో లలిత



**చిట్యాల, సెప్టెంబర్ 17( జనం సాక్షి):** మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ ప్రీ ప్రైమరీ పాఠశాలలో ఇన్స్ట్రక్టర్,ఆయా పోస్టులకు నిరుద్యోగ అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్న నేపథ్యంలో ఎంపిక ప్రక్రియపై భూపాలపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి లలిత స్పష్టత ఇచ్చారు.ఇన్స్ట్రక్టర్, ఆయా పోస్టులకు వచ్చిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి, అభ్యర్థుల విద్యార్హతలు, సంబంధిత సర్టిఫికెట్లను పరిగణనలోకి తీసుకుంటామని ఆమె తెలిపారు. మెరిట్ ఆధారంగా ఎక్కువ మార్కులు సాధించిన అభ్యర్థులకు, అందుకు సంబంధించిన అర్హతా ధ్రువపత్రాలు కలిగి ఉన్న వారికి ఎంపికలో మొదటి ప్రాధాన్యత ఉంటుందని డీఈవో లలిత పేర్కొన్నారు.పోస్టుల భర్తీలో ఎలాంటి ఇతర అంశాలకు తావు లేకుండా దరఖాస్తుల్లో పేర్కొన్న అర్హతలు, సర్టిఫికెట్ల పరిశీలన, మెరిట్ ఆధారంగానే ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందని ఆమె స్పష్టం చేశారు. దీంతో ప్రీ ప్రైమరీ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల్లో అర్హత, మెరిట్ కలిగిన వారికే ప్రాధాన్యత లభించనుంది.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మోకుదెబ్బ రమేష్ గౌడ్



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 17 ( జనం సాక్షి):** ఇటీవల మృతి చెందిన గౌడ కుటుంబాలను గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రమేష్ గౌడ్ గురువారం పరామర్శించారు. మండలంలోని పాపయ్య పేట గ్రామానికి చెందిన మోకుదెబ్బ కమిటీ వరంగల్ జిల్లా సలహాదారులు,దనర్సంపేట డివిజన్ గౌడ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మాచర్ల ఐలుమల్లు గౌడ్, సమ్మయ్య గౌడ్, నారాయణ గౌడ్‌ల మాతృ మూర్తి నర్సమ్మ గౌడ్ బుధవారం సాయంత్రం మరణించింది. నర్సమ్మ గౌడ్ మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం నర్సమ్మ కుమారులు ఐలుమల్లు గౌడ్, సమ్మయ్య గౌడ్, నారాయణ గౌడ్ లను పరమర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అదేవిధంగా ఉప్పరపల్లి గ్రామానికి చెందిన సినీ డైరెక్టర్ ఊడ్గుల వేణు గౌడ్ సోదరుడు వరంగల్ జిల్లా గోపా నాయకులు సత్య నారాయణ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో పాపయ్య పేట గ్రామ సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్, మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గొపగాని వెంకట్ గౌడ్, జిల్లా సలహాదారులు ధోనికెల సారంగపాణి గౌడ్, గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు కత్తి స్వామి గౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి మద్దెల సాంబయ్య గౌడ్, రాష్ట్ర కార్యదర్శి మచ్చిక రాజు గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పంజాల వెంకట్ గౌడ్, మాచర్ల కొమ్మాలు గౌడ్, చెన్నారావు పేట మండల అధ్యక్షులు గోడిశాల మల్లయ్య గౌడ్, నాగెల్లి రాజు గౌడ్, ప్రభాకర్ గౌడ్, సమ్మయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయునికి ఘన సత్కారం



**గోవిందరావుపేట సెప్టెంబర్17:( జనం సాక్షి )** :గురుపూజోత్సవం సందర్భంగా ములుగు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన గోవిందరావుపేట మండలం పసర గ్రామ వాస్తవ్యుడు భూక్య సక్రు నాయక్ ఫిజికల్ సైన్స్‌ని ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అవార్డుతోపాటు ఘనంగా సత్కరించిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు డా సీతక్క,ములుగు జిల్లా కలెక్టర్ హేమంత్ బోర్ కాడే సహదేవరావు అధ్యక్షతన జరిగిన ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డు ప్రధానోత్సవం లో భాగంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రివర్యులు ధనసరి సీతక్క. అనంతరం మంత్రి మాట్లాడుతూ విద్య అనేది ప్రతి మనిషికి ఎంతో అవసరమైనదని ఉపాధ్యాయుడు విద్యార్థులకు చదువు నేర్పించడమే కాకుండా ఆ విద్యార్థులకు వారిని సన్మార్గంలో పెట్టి వారికి ఉజ్వల భవిష్యత్తును అందించినప్పుడే నిజమైన గురువుగా పూజించబడతాడు అని అన్నారు.గురుపూజోత్సవం సందర్భంగా తాడ్వాయి మండలం కాటాపూర్ గ్రామంలో జెడ్ పి హెచ్ ఎస్ ఫిజిక్ సైన్స్ ఉపాధ్యాయుడు భూక్య సక్రు నాయక్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా పురస్కారం అందించడం ఎంతో సంతోషకరంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కే కాన్, జిల్లా అడిషనల్ కలెక్టర్ సంపత్ రావు,జిల్లా విద్యాధికారి సిద్ధార్థ రెడ్డి, జిల్లా గ్రంథాలయం చైర్మన్ రవిచందర్,మార్కెట్ చైర్మన్ రేగ కళ్యాణి, సంబంధిత అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

## గిరిజన రిజర్వేషన్ల పెంపు కేసీఆర్ ఘనత



**నల్లబెల్లి, సెప్టెంబరు 17(జనంసాక్షి) :** గిరిజనుల రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచిన ఘనత మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కే దక్కుతుందని మూడు చెక్కలపల్లి సర్పంచ్ సపావట్ కవిత దేవు నాయక్ అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. తండాలను గ్రామపంచాయతీలుగా మార్చి గిరిజనులఎబ స్వయం పాలన, ఆత్మగౌరవాన్ని కల్పించారని పేర్కొన్నారు. గిరిజన విద్యార్థుల కోసం గురుకులాలను విస్తరించడం, సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించడం, తండాల్లో రోడ్లు, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక వసతుల కల్పనకు కేసీఆర్ ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. గిరిజన సంక్షేమానికి కేటాయించిన నిధులను సక్రమంగా వినియోగించి తండాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు మూడు మాంజిలాల్, ఉపాధ్యక్షుడు బోడ సురేష్, ఉపసర్పంచ్ ఇస్లావత్ స్వరూప, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేసీఆర్‌తోనే గిరిజనులకు న్యాయం

### ములుగు ఇన్‌చార్జ్ బడే నాగజ్యోతి



**కొత్తగూడ సెప్టెంబర్ 17 జనంసాక్షి:** గిరిజనులకు రిజర్వేషన్లను పెంచిన ఘనత మాజీ ముఖ్యమంత్రి,బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కే దక్కుతుందని, కేసీఆర్ పాలనలోనే గిరిజనులకు పరిపూర్ణ న్యాయం జరిగిందని బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జ్ బడే నాగజ్యోతి స్పష్టం చేశారు.మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన బీఆర్ఎస్ నాయకుల సమావేశంలో ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ బాబుతో కలిసి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ... తెలంగాణలో గిరిజనుల సామాజిక, విద్యా, ఆర్థిక పురోగతికి బీఆర్ఎస్ ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. గిరిజన యువతకు విద్య, ఉద్యోగ రంగాల్లో సముచిత స్థానం కల్పించాలనే సంకల్పంతో ఎస్టీ రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచి, 2022 సెప్టెంబర్ 30 నుంచి చట్టబద్ధంగా అమలు చేసిన చరిత్ర కేసీఆర్‌దేనని గుర్తుచేశారు.గుడాలు,తండాలను స్వయంపాలన కింద ప్రత్యేక గ్రామపంచాయతీలుగా మార్చడం, గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతులు, విద్యా సంస్థలను విస్తరించడం, సాగుకు మద్దతు ఇవ్వడం వంటి విప్లవాత్మక చర్యలు బీఆర్ఎస్ హయాంలోనే సాధ్యమయ్యాయని పేర్కొన్నారు.కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేయడం జరిగింది.సమావేశం అనంతరం కొత్తగూడ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి బడే నాగజ్యోతి కేసీఆర్ చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తమ మద్దతు తెలిపారు.గిరిజనుల హక్కులు, హామీల అమలుపై వర్తమాన ప్రభుత్వాన్ని నిరంతరం ప్రశ్నిస్తామని, గిరిజన సమాజం తరపున బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని నాగజ్యోతి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తక్కలపల్లి రవీందర్రావు,తక్కలపల్లి దేవేందర్రావు, కాసర్ల సాంబయ్య, కున్సోత్ వెంకన్న, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాలవికాస ఆధ్వర్యంలో త్రాగునీరు ఏర్పాటు



**గోవిందరావుపేట: సెప్టెంబర్17( జనం సాక్షి ).** లక్ష్మీపురం గ్రామపంచాయతీలో తాగునీటి శుద్ధీకరణ ప్లాంట్ ఏర్పాటుపై గ్రామసభ నిర్వహించడం జరిగింది.బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో లక్ష్మీపురం గ్రామపంచాయతీలో మంచినీటి శుద్ధీకరణ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి గాను గురువారం నాడు గ్రామపంచాయతీ సర్పంచ్ లకావత్ జుమీలాల్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాలవికాస వాటర్ ప్లాంట్ ప్రోగ్రాం మేనేజర్ మధుసూదన్ రెడ్డి, ఆదర్శ గ్రామాల ప్రోగ్రాం మేనేజర్ మంజులా రెడ్డి, బాలవికాస కోఆర్డినేటర్ బాల మోహన్ రెడ్డి,ఫీల్డ్ కోఆర్డినేటర్ విమల్,రాజ్ కుమార్,వినయ్, శంకర్ హాజరయ్యారు.అనంతరం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు తాగుతున్న నీటిలో ఫ్లోరైడ్ శాతం అధికంగా ఉండటం, ఇతర హానికర మినరల్స్ కలవడం వల్ల కలుగుతున్న నష్టాలను వివరించారు. నీరు ఏ విధంగా కలుషితమవుతుంది, కలుషిత నీటి వల్ల కలిగే ఫ్లోరోసిస్, కిడ్నీ సంబంధిత వ్యాధులు, జీర్ణ సంబంధిత సమస్యలు వంట అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.సురక్షిత తాగునీటి నిర్వహణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.మంజులా రెడ్డి మాట్లాడుతూ బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న మంచినీటి శుద్ధి కర్మాగారం యొక్క ఆవశ్యకతను వివరించారు. స్వచ్ఛమైన తాగునీరు అనేది ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అని, ఈ ప్లాంట్ ద్వారా గ్రామ ప్రజలందరికీ తక్కువ ధరలో సురక్షిత మంచినీరు అందుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి, ఆరోగ్యానికి కలిగే నష్టాన్ని వివరిస్తూ ప్లాస్టిక్ నిషేధాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని పిలుపునిచ్చారు.సర్పంచ్ లకావత్ జుమీలాల్ మాట్లాడుతూ లక్ష్మీపురం గ్రామాన్ని ఈ పథకానికి ఎంపిక చేసి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతున్న బాలవికాస సంస్థకు గ్రామపంచాయతీ తరపున, గ్రామ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలందరం సద్వినియోగం చేసుకుని ప్లాంట్ ను కాపాడుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, బాలవికాస గ్రామ అభివృద్ధి కమిటీలు, పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన ఇన్‌స్పెక్టర్‌ను ఘనంగా సన్మానించిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**ధర్మసాగర్ సెప్టెంబర్ 17 (జనం సాక్షి)** ధర్మసాగర్ మండల అధికార ప్రతినిధి ప్రమోద్ పాల్ పొలుమారి వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ధర్మసాగర్ మండల పోలీస్ స్టేషన్‌కు నూతన ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన అనుముల శ్రీనివాస్‌ను ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ అనుబంధ సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఆధ్వర్యంలో నాయకులు నూతన ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌కు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు ఈ సందర్భంగా బొడ్డు దయాకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ జాతీయ పోలీట్ బ్యూరో సభ్యులు మాట్లాడుతూ అనుముల శ్రీనివాస్ గతంలో ఇదే పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా పనిచేశారని తెలిపారు ఆ సమయంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు లా అండ్ ఆర్డర్ విషయంలో సమర్థవంతంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందారని పేర్కొన్నారు ప్రస్తుతం ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఆయన గతంలో కంటే మరింత సమర్థవంతంగా పనిచేసి ప్రజలకు మెరుగైన శాంతిభద్రతలు అందించాలని ప్రజల మన్ననలు ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు ఈ సన్మాన కార్యక్రమంలో బొడ్డు శాంతి శాంతిసాగర్ మాదిగ సింగారపు పవన్ మాదిగ పొడిశెట్టి ప్రతాప్ మాదిగ నక్క సుమన్ మాదిగ పొడిశెట్టి సురేంద్ర మాదిగ రామంచ ఏసు మాదిగ మేక సృజన్ మాదిగ సోంపల్లి అన్వేష్ మాదిగ ఎండీ శంషాద్దీన్ మట్టెడ బాలు గొల్లపల్లి అనిల్ మాదిగ పుట్ట ప్రశాంత్ మాదిగ పుట్ట దేవరాజు పొడిశెట్టి సురేందర్ తదితరులు పాల్గొన్నారు అలాగే ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ నాయకులు సింగారపు దిలీప్ మాదిగ సోంపల్లి ప్రవీణ్ మాదిగ సోంపల్లి రాజేంద్ర మాదిగ ఇమ్మడి ప్రమోద్ మాదిగ బొక్క ప్రేమ్ బొడ్డు రాజు బొడ్డు బన్నీ నక్క ప్రవీణ్ పోలుమారి విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి పాఠశాల క్రీడల సెలక్షన్స్

### ఎంఈఓ గొంది దివాకర్



సెప్టెంబర్17 (జనం సాక్షి) గోవిందరావుపేట: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు మండల స్థాయి ఎస్ జి ఎఫ్ ఐ స్కూల్ గేమ్స్ సెలక్షన్స్ రేపు నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి గొంది దివాకర్ తెలిపారు. శుక్రవారం (18.09.2026) గోవిందరావుపేట జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో ఈ పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. ఇందులో భాగంగా కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ విభాగాల్లో సెలక్షన్స్ ఉంటాయన్నారు. 14 సంవత్సరాల లోపు జూనియర్స్, 17 సంవత్సరాల లోపు సీనియర్స్ విభాగాల్లో ఆసక్తి కలిగిన విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొనవచ్చని సూచించారు. సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పీఈటీలు తమ విద్యార్థులను సకాలంలో సెలక్షన్స్‌కు పంపించాలని కోరారు.

## ప్రజా పాలన దినోత్స వేళ అధికారుల నిర్లక్ష్యం

### జెండా ఎగరేయని రెండు శాఖలు



కొత్తగూడ సెప్టెంబర్ 17 జనంసాక్షి: తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ జిల్లాలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారుల అలసత్వం వివాదాస్పదమైంది. కొత్తగూడ మండలంలోని ఇరిగేషన్ (డిఈఈ) కార్యాలయం, అధికారుల నిర్లక్ష్యం వల్ల జాతీయ జెండా ఆవిష్కరణ జరగలేదు .ముఖ్యమైన పండుగ రోజైనా అధికారులు విధులకు గైర్హాజరు కావడంపై స్థానికులు, ప్రజాప్రతినిధులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన వారిపై ఉన్నతాధికారులు తక్షణమే శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు


- హవారా ప్రసాద్ పై వెంటనే దేశద్రోహం కేసు నమోదు చేయాలి
- పుస్తక విడుదలపై తీవ్ర నిరసన తెలిపిన పగిడిపల్లి వెంకటేశ్వర్లు



మంగపేట, సెప్టెంబర్ 17 (జనంసాక్షి) భారత రాజ్యాంగ నిర్మాత, విశ్వజ్ఞాని బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పై మరోసారి అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తూ, ఆయనను కించపరిచేలా పుస్తకం రచిస్తున్న 'హవారా ప్రసాద్' అనే వ్యక్తిపై వెంటనే దేశద్రోహం కేసు నమోదు చేసి, ఆ పుస్తక విడుదలపై నిషేధం విధించాలని మంగపేట అంబేద్కర్ సంఘం వ్యవస్థాపకులు పగిడిపల్లి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలోనూ ఇలాగే అంబేద్కర్ వంటి మహానుభావుడిపై అనుచిత వ్యాఖ్యలు చేయడమే కాకుండా, విద్వేషాలను రెచ్చగొట్టేలా మాట్లాడి జైలు శిక్ష అనుభవించాడని గుర్తుచేశారు. అయినప్పటికీ అతనిలో మార్పు రాకపోగా, తాజాగా అంబేద్కర్ కల్పిత నాయకుడు అంటూ 736 పేజీలతో ఓ పుస్తకాన్ని ముద్రించి, ఈనెల 18న విడుదల చేయడానికి సన్నద్ధమవుతుండటం దేశవ్యాప్తంగా ఉన్న అంబేద్కర్ అభిమానులను తీవ్రంగా అవమానించడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దేశ భవిష్యత్తు కోసం తన జీవితాన్ని, కుటుంబాన్ని త్యాగం చేసి, అట్టడుగు వర్గాలకు ఆత్మగౌరవాన్ని అందించిన మహనీయుడిని కించపరచడం దేశ గౌరవాన్ని భంగం చేయడమేనని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు తక్షణమే స్పందించి, విద్వేషాలను రెచ్చగొట్టే ఈ పుస్తక విడుదలను అడ్డుకోవాలని, లేనిపక్షంలో దేశవ్యాప్తంగా తీవ్ర ఆందోళనలు, నిరసనలు చెలరేగే అవకాశం ఉందని హెచ్చరించారు. శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం సదరు వ్యక్తిని తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు.

## మే వద్దు మా భూమి కావాలి నర్సంపేట ఆర్డీవోకు వేడుకున్న వృద్ధులు





నెక్కొండ సెప్టెంబర్ 17( జనం సాక్షి ): నెక్కొండ మండల కేంద్రంలోని సూరిపల్లి గ్రామానికి చెందిన గుని గంటి కట్టయ్య అతని భార్య గునిగంటి సరోజన, వారికున్న బాధలు ఆలనా పాలన వాళ్లకి ఉన్న ఇద్దరు కుమారులు చూస్తూ లేరని ఇద్దరు కుమారులు పేరు మీద చెరో 5 ఎకరాలు భూమిని పంచి ఇచ్చిన ఇద్దరు కుమారులు చూస్తలేరని చిన్న కొడుకు రాజ్ కుమార్ 2021లో కరోనాలో మరణించారని, పెద్ద కుమారుడు రవీందర్ అతని భార్య వృద్ధులకు దూరంగా ఉంటున్నారని తెలియజేశారు, వారికి మంచి చెడు అల్లాపాలన చూసేవాళ్ళు లేరని వారి కుమారులకు పంచి ఇచ్చిన ఐదు ఎకరాల భూమిని తిరిగి ఇప్పించాలని నర్సంపేట ఆర్డీవోకు కోరుతూ లేఖ రాశారు, రాజ్ కుమార్ మరణించగా తిని పేరు మీద ఉన్న భూమిని భార్య అంజలి తన పేరు మీద మార్చుకున్నారు, వారి వృద్ధాప్యంలో చూసుకోవడానికి ఎకరం 20 గుంటల భూమిని తీశారు, వారి అవసరాల కోసం అమ్మకానికి పెడితే చిన్న కోడలు అంజలి భూమి కొనే వారి పేరు మీద కేసు పెడతా అని ఫోన్లు చేసి బెదిరిస్తుందని ఆవేదన చెందుతున్నారు, రెవిన్యూ డివిజన్ అధికారికి తమ కుమారుల పేరు మీద ఎక్కించిన భూమిని తిరిగి తమ పేరు మీద భూమిని బదలాయించాలని కోరుచున్నామని తెలియజేశారు.

## మాజీ ఎంపీపీ నర్సయ్యకు ఘన నివాళి



దేవరుప్పుల, సెప్టెంబర్ 17 (జనం సాక్షి): దేవరుప్పుల మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీపీ ఇనుముల నర్సయ్య మృతి పట్ల కాంగ్రెస్ శ్రేణులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశాయి. నర్సయ్య పార్థివదేహానికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దావెరా అనిల్ కుమార్ పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి, ప్రజలకు నర్సయ్య అందించిన సేవలు మరువలేనివని అనిల్ కుమార్ అన్నారు. నర్సయ్య మృతి పార్టీకి తీరని లోటని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ధర్మారెడ్డి, సురేష్ బాబు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఇనుముల నాగరాజు, గ్రామ అధ్యక్షులు ఇనుముల బిక్షపతి, గోపు సుధాకర్ రెడ్డి, గుగులోతు రాజేందర్, సీనియర్ నాయకులు రాజయ్య, అంజయ్య, రమణాచారి, వార్డు సభ్యులు ఎడెల్లి శ్రీను, ఇనుముల ప్రకాష్, సురేష్, అఖిల్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## పెద్ద పెండ్యాల గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ



ధర్మసాగర్ సెప్టెంబర్ 17 (జనం సాక్షి) ఈ రోజు పెద్ద పెండ్యాల గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ప్రజాపాలన దినోత్సవం 2026 సందర్భంగా పెద్ద పెండ్యాల గ్రామ సర్పంచ్ తోట నాగరాజు జాతీయ పతాకం ఆవిష్కరించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ఉప సర్పంచ్ కనకం ప్రవీణ్ గౌరవ వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి కుల సంఘ పెద్దలు గ్రామ ప్రముఖులు గ్రామ ప్రజాప్రతి నిధులు అంగన్వాడి టీచర్లు ఆశా వర్కర్లు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## జీవో 97ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలి

- జనసేన పార్టీ రాష్ట్ర నాయకుడు గాదె పృథ్వీ
- పాలిటెక్నిక్ విద్యార్థుల భారీ ర్యాలీ, మానవహారం



స్టేషన్ ఘన్ పూర్,సెప్టెంబర్ 17 (జనంసాక్షి ) : పాలిటెక్నిక్ విద్యార్థులకు నష్టం కలిగించే జీవో 97 ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని జనసేన పార్టీ రాష్ట్ర నాయకుడు గాదె పృథ్వీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్ విద్యార్థుల పట్ల ప్రభుత్వ వైఖరిపై నిరసన వ్యక్తం చేస్తూ స్టేషన్ ఘన్పూర్ పట్టణ కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల నుండి శివాజీ విగ్రహం వరకు పాలిటెక్నిక్ విద్యార్థిని, విద్యార్థులు భారీ ర్యాలీ, మానవహారం నిర్వహించారు. పాలిటెక్నిక్ విద్యార్థుల పట్ల ప్రభుత్వ వైఖరిపై నిరసనగా జనసేన పార్టీ రాష్ట్ర నాయకుడు, నియోజకవర్గ ఇన్చార్జ్ గాద పృథ్వీ ఆధ్వర్యం జనసేన నాయకులు పాలిటెక్నిక్ విద్యార్థులకు మద్దతు తెలిపారు. 97 జీవో రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఛత్రపతి శివాజీ చౌక్ కూడలి వద్ద జనసేనపార్టీ నాయకులు గాదె పృథ్వీ ఆధ్వ ర్యంలో విద్యార్థులతో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు అమంచ సునీల్, మొహమ్మద్ రజాక్, కొలిపాక వంశీ కృష్ణ, అక్కెనపల్లి సాయి, విద్యార్థి విభాగం నాయకులు మెడిద ప్రశాంత్ రెడ్డి,గ్యార బన్నీ, సూర అరవింద్, వజ్జిర యశ్వంత్,సాత్విక్,విక్రమ్ కుమార్,నితిన్ తదితరులతో పాటు పాలిటెక్నిక్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు



పర్వతగిరి సెప్టెంబర్ 17 (జనం సాక్షి) పర్వతగిరి మండలం రావూరు గ్రామానికి చెందిన కంటెస్టెంట్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి భూక్య రవి మరియు యూత్ నాయకులు బధవత్ గణేష్, బానోత్ నితిన్, సూర్య తదితరులు 1000 రోజులు గడిచిన ప్రజలకు ఇచ్చిన ఎగనామం పెట్టి అన్ని వర్గాల రాష్ట్ర ప్రజల గోస పంచుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం మీద విరక్తి వచ్చి తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చడం, పోడు భూముల హక్కులు కల్పించడం,విద్య, ఉపాధి, పారిశ్రామిక ప్రోత్సాహం అందించడం, గిరిజనుల సమగ్ర అభివృద్ధి, ఆత్మగౌరవమే లక్ష్యంగా అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిన నాయకుడు కేసీఆర్ మీద అభిమానంతో బీ.ఆర్.ఎస్ పార్టీలో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ ఈ కార్యక్రమంలో రావూరు గ్రామ సర్పంచ్ బద్రమ్మ, గ్రామశాఖ అధ్యక్షులు యాకన్న తదితర మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



చెన్నారావుపేట, సెప్టెంబర్ 17 ( జనం సాక్షి): ప్రజా పాలన దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. చెన్నారావుపేట మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో తహసీల్దార్ మహమ్మద్ ఆబిద్ అలీ, మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీడీవో వెంకటసాయి శివానంద్, చెన్నారావుపేట సొసైటీ కార్యాలయం ఆవరణలో సొసైటీ చైర్మన్ భూక్య గోపాల్ నాయక్, అమీనాబాద్ సొసైటీ కార్యాలయం ఆవరణలో సొసైటీ చైర్మన్ మొగిలి వెంకట్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యాలయాల ఆవరణల్లో గ్రామాల సర్పంచులు జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సొసైటీ డైరెక్టర్లు, మండల పరిషత్, రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా చెరుకుల ధర్మయ్య



ములుగు ప్రతినిధి, సెప్టెంబర్ 17(జనంసాక్షి). జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో ఎంపీపీఎస్ ఎక్కెల పాఠశాల ఎల్ఎఫ్ఎల్ హెచ్ ఎం చెరుకుల ధర్మయ్య జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికై అవార్డు అందుకున్నారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచడంతో పాటు, పాఠశాల అభివృద్ధికి, విద్యా ప్రమాణాల పెంపునకు ఆయన చేసిన విశేష కృషిని గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. చెరుకుల ధర్మయ్య గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2011 సంవత్సరంలోనే తొలిసారిగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక కావడం విశేషం. తాజాగా తెలంగాణ రాష్ట్రంలో ములుగు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడంతో ఆయనకు విద్యా రంగంలో చేసిన సేవలకు మరోసారి గుర్తింపు లభించింది. ములుగు జిల్లా కేంద్రంలో విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు ఉన్నతాధికారుల సమక్షంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, జిల్లా విద్యాశాఖ అధికారి సిద్దార్థరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు. వారి చేతుల మీదుగా చెరుకుల ధర్మయ్యకు శాలువా కప్పి, పుష్పమాలలు వేసి, ప్రశంసాపత్రం అందజేసి ఘనంగా సత్కరించారు.

## హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో ప్రజాపాలన దినోత్సవం

### జాతీయ జెండాను ఆవిష్కరించిన జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి




హనుమకొండ ప్రతినిధి సెప్టెంబర్ 17 (జనం సాక్షి) :సెప్టెంబర్ 17, తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవ వేడుకలను గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయగీతం తో పాటు తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. ప్రజా పాలన దినోత్సవం వేడుకలకు హాజరైన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం, రాష్ట్ర, జిల్లా ప్రగతి సంబంధిత వివరాలను తెలియజేస్తూ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సందేశమిచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్. నాగరాజు, కుడా ఛైర్ పర్సన్ గుండు సుధారాణి, వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, అదనపు కలెక్టర్ రవి, కార్పొరేషన్ కమిషనర్ వెంకన్న, డీఆర్వో శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## సీఐ 'భరత్ సుమన్'ను కలిసిన జర్నలిస్టులు




పాలకుర్తి, సెప్టెంబర్ 17 (జనంసాక్షి) పాలకుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన భరత్ సుమన్ ను గురువారం పాలకుర్తి మండల జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సిఐ భరత్ సుమన్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా సమాచారాన్ని అందించడంలో జర్నలిస్టుల సహకారం అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు చిట్యాల యాకయ్య, సలేంద్ర సోమన్న, తాళ్లపల్లి మల్లయ్య. వార్డు సభ్యుడు వీరమనేని హనుమంతరావు ఉన్నారు.

## చాకిరేవులు గుత్తి కోయల ఆవాసంలో వైద్య శిబిరం

### వైద్యాధికారి డాక్టర్ చీర్ల శ్రీకాంత్





వెంకటాపూర్(రామప్ప) సెప్టెంబర్17(జనం సాక్షి):- వెంకటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చాకిరేవులు గుత్తి కోయల ఆవాసంలో వైద్య శిబిరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వెంకటాపూర్ వైద్యాధికారి డాక్టర్ చీర్ల శ్రీకాంత్ ఆదేశాలతో వెంకటాపూర్ పీహెచ్‌సీ పరిధిలోని చాకిరేవులు గుత్తి కోయల ఆవాసంలో బుధవారం తిమ్మాపూర్ పల్లె దవాఖానా వైద్యాధికారి డాక్టర్ చందన నేతృత్వంలో వైద్య శిబిరం నిర్వహించారు. తిమ్మాపూర్ నుండి 12 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ గూడేనికి వైద్య సిబ్బంది పది కిలోమీటర్లు ట్రాక్టర్‌పై, మిగిలిన దూరం నడకన చేరుకుని గ్రామస్తులకు వైద్య సేవలు అందించారు. ఈ శిబిరంలో మొత్తం 52 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించగా, వీరిలో 22 మంది పురుషులు,30 మంది మహిళలు ఉన్నారు. శిబిరంలో నలుగురు గర్భవతులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. రక్తపోటు,రక్తహీనత, బరువు తదితర అంశాలను పరిశీలించి, ప్రతి ఒక్కరి ప్రసవ తేదీని నమోదు చేశారు. నిర్దేశిత తేదీకి ముందుగానే ఆసుపత్రిలో చేరి, వైద్యుల పర్యవేక్షణలోనే ప్రసవం చేయించుకోవాలని, ఇంటి వద్ద ప్రసవాలకు ప్రయత్నించవద్దని గర్భవతులకు వైద్య సిబ్బంది వివరించారు. గర్భధారణ సమయంలో పౌష్టికాహారం తీసుకోవడం,ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలు క్రమం తప్పకుండా వేసుకోవడం, ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ఆవశ్యకతను తెలియజేయడం జరిగిందని డాక్టర్ చీర్ల శ్రీకాంత్ తెలియజేశారు. ముగ్గురు బాలింతలకు వైద్య పరీక్షలు నిర్వహించి, ప్రసవానంతర ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించారు. బాలింత తల్లులు అందుబాటులో ఉండే పౌష్టికాహారాన్ని, ఆకుకూరలు,పప్పు దినుసులు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. జన్మించిన బిడ్డకు తొలి ఆరు నెలల పాటు తల్లిపాలు తప్ప మరే ఇతర ఆహారం ఇవ్వరాదని,ఈ విధానం వల్ల బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని వివరించారు. అలాగే బాలింతలు తగినంత విశ్రాంతి తీసుకుంటూ, పరిశుభ్రత పాటించాలని సూచించారు. జ్వర లక్షణాలతో వచ్చిన నలుగురికి ఆర్‌డిటి మలేరియా,డెంగ్యూ పరీక్షలు నిర్వహించగా ఎవరికీ మలేరియా, డెంగ్యూ వ్యాధులు నిర్ధారణ కాలేదని, జలుబు దగ్గుతో ముగ్గురు బాధ పడుతుండగా వారికి చికిత్స అందించి మిగిలిన వారికి వారి వ్యాధులను అనుసరించి మందులు పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు. వైద్య శిబిరంలో భాగంగా ఏడాదిలోపు ముగ్గురు పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు,ఐదేళ్ల లోపు నలుగురు పిల్లలకు డీటీ, పదేళ్ల వయసు గల ముగ్గురికి డీటీ టీకాలను వేయడం జరిగిందని తెలియజేశారు. వర్షాకాలంలో దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ వంటి కీటక జనిత వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్య సిబ్బంది గ్రామస్తులకు వివరించారు. ఇళ్ల చుట్టూ నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని,రాత్రి వేళల్లో దోమతెరలు వినియోగించడం, దోమలు కుట్టకుండా శరీరం పూర్తిగా కప్పి ఉంచే వస్త్రాలు ధరించడం ద్వారా ఈ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్త పడవచ్చని తెలిపారు. జ్వరం,ఒళ్లు నొప్పులు వంటి లక్షణాలు కనిపించిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా సమీప ఆరోగ్య కేంద్రానికి వచ్చి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. అంతేకాక, కాచి చల్లార్చిన నీటినే తాగాలని, ఆరోజు వండుకున్న ఆహారాన్ని ఆరోజే తీసుకోవాలని ఈ జాగ్రత్తల ద్వారా అతిసారం,టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చని, వారికి అందుబాటులో ఓఆర్ఎస్ ద్రావణాన్ని ఉంచామని వైద్యాధికారి తెలియజేస్తూ ఆరోగ్య సమస్యలు తలెత్తిన వెంటనే స్వీయ చికిత్సలకు పాల్పడకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి చికిత్స పొందాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో ఆరోగ్య కార్యకర్తలు శోభ,సుశీల, మోతీలాల్,ఆశా కార్యకర్తలు మాధవి, కవిత తదితరులు పాల్గొని వైద్య సేవలు అందించారు.

## పర్వతగిరి బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు



పర్వతగిరి సెప్టెంబర్ 17: (జనం సాక్షి) తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను పర్వతగిరి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని బిజేపీ మండల అధ్యక్షులు హర్యావత్ వినోద్‌లి జాతీయ జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం భారత ప్రధానమంత్రి గౌరవనీయులు నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని కేక్ కట్ చేసి, పేదలకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువమోర్చా నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కుడికాల శ్రీధర్**

మాట్లాడుతూ, తెలంగాణ విమోచన దినోత్సవం ప్రతి తెలంగాణ బిడ్డకు ఎంతో ప్రాముఖ్యత కలిగిన రోజని అన్నారు. నిజాం నిరంకుశ పాలన నుంచి తెలంగాణ ప్రాంతం విముక్తి పొందేందుకు అనేక మంది ఉద్యమకారులు, సామాన్య ప్రజలు చేసిన పోరాటాలు, త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. స్వేచ్ఛ కోసం పోరాడిన మహనీయుల త్యాగాల స్ఫూర్తితో నేటి యువత సమాజ అభివృద్ధికి, దేశ ప్రగతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ విమోచన చరిత్రను భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.

**బీజేపీ మండల అధ్యక్షులు హర్యావత్ వినోద్**

మాట్లాడుతూ, తెలంగాణ ప్రజలు స్వేచ్ఛ, ఆత్మగౌరవం కోసం సాగించిన పోరాటాన్ని ప్రతి సంవత్సరం స్మరించుకోవడం ఎంతో అవసరమన్నారు. విమోచన దినోత్సవం కేవలం ఒక చారిత్రక ఘట్టాన్ని గుర్తు చేసుకునే రోజు మాత్రమే కాకుండా, స్వేచ్ఛ కోసం ప్రాణత్యాగం చేసిన పోరాట యోధుల త్యాగాలను స్మరించుకునే సందర్భమని తెలిపారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, దేశ ఐక్యత, సమగ్రత కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాటోత్ శ్రీనివాస్ నాయక్‌లి మాట్లాడుతూ, తెలంగాణ విమోచన చరిత్రలో సామాన్య ప్రజల పాత్ర ఎంతో కీలకమైనదని అన్నారు. నాటి పోరాట యోధుల త్యాగాలు, ధైర్యసాహసాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. తెలంగాణ చరిత్రను వాస్తవాలను తెలుసుకునే విధంగా యువతకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. దేశ సమైక్యత, సమగ్రతను కాపాడుతూ అభివృద్ధి దిశగా ముందుకు సాగడం ద్వారా నాటి మహనీయుల త్యాగాలకు నిజమైన గౌరవం ఇవ్వాలని అన్నారు. బీజేపీ యువమోర్చా మండల అధ్యక్షులు గొల్లపల్లి సంతోష్ కుమార్‌లి మాట్లాడుతూ, యువత చరిత్రను తెలుసుకుని, దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం బాధ్యతాయుతంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని సంతోష్ కుమార్‌లి మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దేశ సేవను ప్రధాన లక్ష్యంగా చేసుకుని ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. యువత దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, దేశభక్తి, సేవా భావంతో సమాజానికి తమ వంతు సేవ అందించాలని పిలుపునిచ్చారు. సేవా స్ఫూర్తితో ప్రజా కార్యక్రమాల్లో యువత చురుకుగా పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బత్తిని దేవేందర్, జాటోత్ రవి, సీనియర్ నాయకులు పిచ్చి రెడ్డి, తౌర్రి లక్ష్మణ్, పాయిలి యాకన్న, వడ్లకొండ నవీన్, బొబ్బల ప్రతాపరెడ్డి, సుధాకర్, చీమల చంద్రయ్య, ఎడెల్లి సుధాకర్, చీమల చంద్రయ్య, ముంజల రాజకుమార్, పెండ్యాల కృష్ణ వంశీ, బొల్లం రాజారాం, తోటరాజు, దేవేందర్, రాములు, దేసు రాము, ఈర్య నాయక్, తదితరులు పాల్గొని తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

## శ్రీ భక్త ఆంజనేయ స్వామి దేవాలయ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**కాటారం సెప్టెంబర్ 17( జనం సాక్షి):** కాటారం గ్రామంలోని శ్రీ భక్త ఆంజనేయ స్వామి దేవాలయ నూతన కమిటీ ఎన్నిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, దేవాలయ అభివృద్ధిని ఆకాంక్షించే సభ్యుల సమక్షంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కాటారం శ్రీ భక్త ఆంజనేయ దేవాలయ దేవాలయ కమిటీ అధ్యక్షులుగా బొమ్మ మల్లారెడ్డి,ముఖ్య సలహాదారులుగా బచ్చు అశోక్, మద్ది లక్ష్మి నారాయణ మూర్తి, పంతకాని సడవాలి, పంతకాని సమ్మయ్య,గౌరవ అధ్యక్షులుగా మద్ది నవీన్ కుమార్, చీర్ల శ్రవణ్, ఉపాధ్యక్షులుగా జల్లారపు మల్లయ్య, దోమల సమ్మయ్య, బిరెల్లి అంజయ్య,జోడు శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శిగా కొడపర్తి రవి, కోశాధికాలుగా పులి అశోక్, పెండ్యాల శ్రీరాములు,సంయుక్త కార్యదర్శులుగా మద్ది సూరి బాబు,ఓలపు రాజబాపు, నాయని శ్రీనివాస్,గౌని సుధాకర్, దోమల శ్రీనివాస్ ప్రచార కార్యదర్శులుగా గడ్డం చంద్రయ్య యాదవ్ ,జియ్యారు మల్లయ్య, అధికార ప్రతినిధిగా ఆత్మకూరి కుమార్ యాదవ్, కార్యవర్గ సభ్యులుగా తోటపల్లి వీరరెడ్డి, జనగామ శంకరయ్య, అట్టెం పోచమ్మ, బొక్కల పోచిరెడ్డి,చీర్ల రమేష్, పయ్యావుల చిన్న పర్వతాలు,కొండా రాజమల్లు, బొల్లు సతీష్,గౌని జగదీష్, గడ్డం కొమురయ్య యాదవ్,ముసపురి ఐలయ్య,మరపాక సారయ్య,సుంకరి సత్యనారాయణ, చీర్ల రాజబాపు,చీర్ల తిరుపతి, గాదె రమేష్,బట్టి రతన్ సింగ్, పసుల సారయ్య, ఓదెల సాంబయ్య,వంగల జనార్దన్,బండం బాపిరెడ్డి, పెండ్యాల శ్రీనివాస్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్బంగా ఆలయ కమిటీ అధ్యక్షులు బొమ్మ మల్లారెడ్డి మరియు నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ భక్తుల సహకారంతో దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తామని, ఆలయ ఆధ్యాత్మిక కార్యక్రమాలను మరింత ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. భక్తి, ఐక్యత, సేవాభావంతో దేవాలయ అభివృద్ధికి అందరం కలిసి పనిచేద్దాం" అని వారు పేర్కొన్నారు.

## జాతీయ సమైక్యతకు ప్రతీకగా సెప్టెంబర్ 17 ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

- రాచరిక పరిపాలన నుండి ప్రజాస్వామ్య దశలోకి పరివర్తన చెందిన రోజును "తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం
- హర్కర వేణుగోపాలరావు ప్రభుత్వ సలహాదారు

**మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 17 జనం సాక్షి** రాచరిక పరిపాలన నుండి ప్రజాస్వామ్య దశలోకి పరివర్తన చెందిన రోజును "తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం జరుపుకుంటున్నామని హర్కర వేణుగోపాలరావు ప్రభుత్వ సలహాదారు పేర్కొన్నారు . గురువారం నాడు మంచిర్యాల జిల్లా కేంద్రంలోకలెక్టర్ కార్యాలయ ఆవరణలో ప్రజా పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన వేణుగోపాలరావు తన సందేశాన్ని ఇచ్చారు . 1948వ సంవత్సరం సెప్టెంబర్ 17వ తేదీన తెలంగాణ రాష్ట్రం సువిశాల భారతదేశంలో అంతర్భాగంగా మారింది. రాచరిక పరిపాలన నుండి ప్రజాస్వామ్య దశలోకి పరివర్తన చెందిన రోజును "తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం"గా రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటున్నామని తెలిపారు .రాచరిక వ్యవస్థ నుంచి ప్రజాస్వామిక స్వేచ్ఛ వైపు పరివర్తన చెందడానికి యావత్ తెలంగాణ సమాజం చేసిన కృషి మనందరికీ విధితమే. నాడు అవలంభించిన వ్యూహాలు, జరిపిన పోరాటాలు, నెరపిన త్యాగాలలో తెలంగాణ ప్రజలందరూ భాగస్వాములే. ఆనాటి ఉజ్వల ఉద్యమ సందర్భం తెలంగాణ కీర్తి కిరీటంలో కలికితురాయిగా నిలిచిందని పేర్కొన్నారు. అద్భుత ఘట్టాలు జ్ఞాపకాల్లో నిత్యం ప్రకాశిస్తూనే



ఉన్నాయి. ఈ సందర్భంగా చిరస్మరణీయులైన ఆనాటి వీరయోధులందరినీ పేరు పేరునా తలుచుకోవడం మన విధి, కర్తవ్యం.అని అన్నారు స్వతంత్ర భారతావనిలో అస్తిత్వం కోసం ఉద్యమించి స్వరాష్ట్రంగా అవతరించిన తెలంగాణ నేడు అభివృద్ధి పథంలో ముందంజలో ఉందని చెప్పడానికి చాలా సంతోషంగా ఉందని అన్నారు . మహాలక్ష్మి పథకంలో ఉచిత రవాణా ద్వారా ఇప్పటి వరకు జిల్లాలో 3 కోట్ల 77 లక్షల 6 వేల మంది మహిళలకు 158 కోట్ల రూపాయల లబ్ది చేకూరిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు

# బీజేపీ ఆధ్వర్యంలో విమోచన దినోత్సవం

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 17, (జనంసాక్షి)** బెల్లంపల్లి పట్టణంలో గురువారం బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. బెల్లంపల్లి పాత బస్టాండ్‌లోని జెండాను పట్టణ అధ్యక్షురాలు దారా కళ్యాణి, రైల్వే స్టేషన్ ఏరియాలోని జెండాను మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి 1947 ఆగస్టు 15 స్వాతంత్రం వచ్చినప్పటికీ తెలంగాణ ప్రజలకు మాత్రం 13 నెలల రెండు రోజులు రజాకార్ల పాలనలో నరకయాతన అనుభవించి ఎంతోమంది ప్రాణాలు



బలిదానం తర్వాత సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆపరేషన్ పోలో సైనిక చర్య నిర్వహించి హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసిన తర్వాత తెలంగాణ ప్రజలకు స్వతంత్రం వచ్చిందని అన్నారు. ఇంత గొప్ప చరిత్రను రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు తెలిసే విధంగా అధికారికంగా నిర్వహించాలని బీజేపీ పార్టీ ఎన్ని సార్లు విన్నపించినా గత బిఆర్ఎస్ ప్రభుత్వం, ఇప్పటి కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం పెడ చెవిన పెడుతున్నాయని అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా తెలంగాణకు స్వతంత్రం వచ్చిన దినంగా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కోడి రమేష్, జిల్లా కార్యదర్శి రాచర్ల సంతోష్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎర్రోజు శ్రీనివాస్, సీనియర్ నాయకులు మద్దెర్ల శ్రీనివాస్, జిల్లా ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు ఎరుకల నర్సింగ్, సీనియర్ నాయకులు వడ్నాల స్వామి, పట్టణ ఉపాధ్యక్షుడు బాసబోయిన యుగేందర్, బాగ్ మోహన్, పుల్లూరి రాము, కార్యదర్శులు గందం అనిల్ కుమార్, కనకం శ్రీనివాస్, పట్టణ యువ మోర్చా అధ్యక్షుడు తోటపల్లి ఓం సాయి, బీసీ మోర్చా అధ్యక్షులు సుక్క మల్లేష్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు ఇప్ప స్వామి, ఎస్టి మోర్చా అధ్యక్షుడు బానోత్ సుధాకర్, మైనార్టీ మోర్చా అధ్యక్షులు షేక్ గౌస్ బాబా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



**స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 17 ( జనం సాక్షి ) :** స్టేషన్ ఘన్పూర్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంతో పాటు,మండలంలోని అన్నిగ్రామాల్లో ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్టేషన్ ఘన్పూర్ పట్టణ కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో కిరణ్ ప్రకాష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ కార్యా లయంలో ఏసీపీ భీమ్ శర్మ, తాహసిల్దార్ కార్యాల యంలో తాహసిల్దార్ స్వప్న, పోలీస్ స్టేషన్లో సీఐ ఎస్ శ్రీనివాస్, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వినయ్ కుమార్, ఎస్ఐ మనీషా, ఆర్ఐ లు శ్రీకాంత్, సతీష్, తదితరులు పాల్గొన్నారు. ప్రజా పాలనలో భాగంగా మండలంలోని ఇప్పగూడెం గ్రామంలోని యుపిఎస్ పాఠశాలలో గురువారం ప్రధానోపాధ్యాయురాలు రేణుకా దేవి జెండా ఆవిష్కరణ చేయడం జరిగినది. తెలంగాణ కోసం పోరాడిన అమరవీరులను గుర్తు చేయడం జరిగిం ది. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రేణుకా దేవి, ఉపాధ్యాయులు చైతన్య,శరత్,రజియా, మాలతి తదితరులు పాల్గొన్నారు. వ్యవసాయ మార్కెట్ కార్యాలయంఆవరణలో చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, మార్కెట్ కార్యదర్శి జన్ను భాస్కర్ ఆధ్వర్యంలో ప్రజాపాలన దినోత్సవ వేడు కలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి జన్ను భాస్కర్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లు, మార్కెట్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు. మండ లంలోని అన్ని గ్రామాల్లోని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఉపసర్పంచ్ లు, వార్డు సభ్యులు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## కోడిశలమిట్ట పంచాయతీలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు



**గంగారం సెప్టెంబర్ 17 (జనం సాక్షి)** తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా మడగూడ గ్రామపంచాయతీ ఆవరణంలో గురువారం జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బచ్చల లక్ష్మణరావు జెండాను ఎగురవేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ విమోచన పోరాటంలో అమరులైన వీరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, గ్రామ అధ్యక్షులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బిజెపి ఆధ్వర్యంలో విమోచన దినోత్సవ వేడుకలు ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 17 ( జనం సాక్షి):** బిజెపి ఆధ్వర్యంలో విమోచన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయం ఆవరణలో బిజెపి మండల అధ్యక్షులు దామెరుప్పుల శేఖర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విమోచన ఉద్యమంలో త్యాగాలు చేసిన వీరులకు ఘనంగా నివాళులర్పించారు. అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఆయన అందిస్తున్న సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా, నియోజకవర్గ, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



